మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY




రాజన్న సిరిసిల్ల | బుధవారం | 26.08.2026 | సంపుటి : 01 | సంచిక : 237 | పేజీలు : 12 | వెల : 2/-
RAJANNA SIRICILLA | WEDNESDAY | 26.08.2026 | Volume : 01 | Issue :237 | Pages : 12 | Cost : 2/-



## త్వరత్వరగా మూసీ భూసేకరణ

- న్యాయపరమైన చిక్కులు లేకుండా నిర్వహణ
- అధికారుకు సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,ఆగష్టు25 :** మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించు కోవాలన్నారు. మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎప్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల

మిగతా2లో...

## శాసన వ్యవస్థలో కమిటీలకు
# ఎంతో ప్రాధాన్యత

● సూచనలు, సలహాల్లో కమిటీలదే కీలక భూమిక ● పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలి ● శాసనమండలి కమిటీల సమావేశంలో గుత్తా, గడ్డం, ప్రసాద్‌ల సూచన




**హైదరాబాద్,ఆగష్టు25 :** శాసన వ్యవస్థలో కమిటీలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. ప్రజల సమస్యలను లోతుగా అధ్యయనం చేసి, వాటి పరిష్కారానికి ప్రభుత్వానికి అవసరమైన సూచనలు, సిఫారసులు చేయడంలో కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో షెడ్యూల్ తెగల వారికి సబ్సిడీ పథకాలు అమలు కాక లబ్దిదారులు నేటికీ సబ్సిడీ పేపర్లను పట్టుకొని తిరుగుతున్నారు. అలాంటి

మిగతా2లో...



## ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం

- స్పష్టమైన కార్యాచరణతో పనులు వేగవంతం చేయాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**హైదరాబాద్,ఆగష్టు25 :** దేవాదుల ప్రాజెక్టును ఏడాదిలోగా వందశాతం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం నాడు జలసౌధలో దేవాదుల ప్రాజెక్టు పై జరిగిన

మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల మధ్య రహదారి అభివృద్ధి

రూ.840.41 కోట్లతో విస్తరణకు కేంద్రం ఆమోదం

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి




## వనమహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి

- నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలి
- ప్రతి ఒక్కరికి పని కల్పించి ఆదుకోవాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క




## సీజనల్ వ్యాధులపై
# దృష్టి పెట్టండి

● వర్షాల నేపధ్యంలో అప్రమత్తంగా ఉండాలి ● ఎల్‌నినో ప్రభావంతో పంటల మార్పిడి జరగాలి ● నీట్ పరీక్ష పక్కాగా జరిగేలా చర్యలు ● కలెక్టర్లకు సిఎస్ సంజయ్ జాజు దిశానిర్దేశం




## విద్యార్థుల జీవితాలతో
# ఆటలొద్దు

- ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి
- సిఎం రేవంత్‌కు బాధ్యతారాహిత్యం కూడదు
- బిజెపి సభలో ఎంపి ఈటల రాజేందర్ విమర్శలు
- స్వల్పంగా దెబ్బతిన్న రామచంద్ర రావు ఆరోగ్యం



**హైదరాబాద్,ఆగష్టు25 :** 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అంటే అర్థం ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గురించి ఆలోచించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదేనని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. 'ఫీజు బకాయి - భాజపా లడాయి' పేరుతో

మిగతా2లో...

## సిఎం రేవంత్ యూఎస్ పర్యటనపై
# వివరణ ఇవ్వాలి

ఎందుకు అమెరికా పర్యటనో వివరంగా చెప్పాలి

మేయర్ మమ్దానీని ఎందుకు కలవాలనుకున్నారో చెప్పాలి

నిబంధనల మేరకే కేంద్ర విదేశాంగశాఖ నిర్ణయాలు

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టీకరణ




**న్యూఢిల్లీ,ఆగష్టు25 :**అమెరికా పర్యటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయ కారణాలతోనే తన యూఎస్ పర్యటనను కేంద్రం అడ్డుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కిషన్ రెడ్డి తోసిపుచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలో ఆయన స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్ధరహితం అని కొట్టిపారేశారు.

మిగతా2లో...



## 22ఎ భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ

పొంగులేటిని వెంటనే బర్తర్ఫ్ చేయాలి

అసెంబ్లీలో ఈ అంశంపై సర్కార్‌ను నిలదీస్తాం

బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్

**హైదరాబాద్,ఆగష్టు25 :** మొత్తం 22ఎ నిషేధిత భూముల అక్రమాలపై తక్షణమే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అసలు ఈ భూములను ఎవరు నిషేధిత జాబితాలో పెట్టమన్నారో నిజాలు బయటపడాలని బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ వ్యవహారంపై శ్వేతపత్రం విడుదల చేయాలని, నిషేధిత జాబితాను వెబ్‌సైట్‌లో

మిగతా2లో...

## వారిపై చర్యలు ఉంటాయి: మల్లు రవి



**హైదరాబాద్ ఆగష్టు25 :** మంత్రి కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పూర్తి అంశాలతో నివేదికను పొందు పరిచి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌కు అందజేశామని క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి స్పష్టం చేశారు. దీనిని పార్టీ రాష్ట్ర వ్యవహారాల

మిగతా2లో...

# శాసన వ్యవస్థలో కమిటీలకు ఎంతో ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత కమిటీ ఛైర్మన్ మరియు సభ్యులపైన ఉన్నదన్నారు. గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కమిటీలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కార మార్గాలను సూచించాలి. కమిటీల సభ్యులు ప్రజల నుంచి వచ్చే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... లెజిస్లేటివ్ కమిటీలు ప్రభుత్వం మరియు ప్రజల మధ్య ఒక ముఖ్యమైన వారధిగా పని చేయాలన్నారు. తద్వారా పథకాల అమలులో ప్రభుత్వం మెరుగైన ఫలితాలు సాదించేందుకు మరియు ప్రజలకు పథకాలు మరింతగా చేరువయ్యేందుకు ఉపయోగపడుతుంది. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 10.45 శాతం మంది ఉన్న షెడ్యూల్ తెగల జీవన పరిస్థితులను అధ్యయనం చేయడం, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరును సమీక్షించడం, లోటుపాట్లను గుర్తించడం, వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన సూచనలను ప్రభుత్వానికి అందించడం ఈ షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ ప్రధాన కర్తవ్యం అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం మరియు సమ్మిళిత అభివృద్ధి అనే ఆదర్శాల పట్ల మనందరి సమిష్టి నిబద్ధతకు వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటి ప్రతీక. కమిటీలు ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, అర్థవంతమైన సిఫార్సుల ద్వారా వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి దోహదపడాలి.

మహిళల భద్రత మరియు ఆర్థిక సాధికారతకు సంబంధించిన పథకాలు, శిశు సంక్షేమ సంస్థలు మరియు అంగన్వాడీల పనితీరు, దివ్యాంగులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అలాగే వయోవృద్ధులకు అందుబాటులో ఉన్న జీవన పరిస్థితులు మరియు ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై కమిటీ ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. శాసన వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శాసనమండలి సంయుక్త కమిటీలు అత్యంత ప్రభావితమైనవి. బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ సంయుక్త కమిటీ సూచనలు, సలహాలు ఉపయోగపడుతాయి. క్షేత్ర స్థాయిలోని సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలతో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కరించవచ్చు. జనాభాలో సగభాగంగా ఉన్న మహిళల సాధికారత కోసం ఈ కమిటీ ఇచ్చే సలహాలు, సూచనలు ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమైనవి. అదేవిధంగా శిశువులు, దివ్యాంగులు, వృద్ధుల రక్షణ, సంరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై కూడా కమిటీ రిపోర్టులు ఎంతో విలువైనవన్నారు. శాసన పరిషత్ సమావేశ మందిరంలో ఈరోజు జరిగిన శాసనమండలి (లెజిస్లేచర్) షెడ్యుల్ తెగల సంక్షేమ కమిటీ, వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ మరియు మహిళా, శిశు, వృద్ధుల సంక్షేమ కమిటీల ప్రారంభ సమావేశానికి శాసన పరిషత్ ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ హాజాచరయ్యారు. వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ పాయం వెంకటేశ్వర్లు, సభ్యులు డాక్టర్ మురళీ నాయక్, రాందాస్ మాలోతు, కోవా లక్ష్మి, అనీల్ జాదవ్, తెల్లం వెంకట్రావు, శ్రీపాల్ రెడ్డి పింగళి బిసి వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, సభ్యులు ఆర్. భూపతి రెడ్డి, చింతా ప్రభాకర్, శ్రీ గణెళిష్, రామారావు పవార్, యల్ రమణ, తీన్మార్ మల్లన్న.లు హాజరయ్యారు. మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ చిట్టెం పర్ణికా రెడ్డి, సభ్యులు మట్టా రాగమయి, కోవా లక్ష్మి, వాణీ దేవి. శాసన పరిషత్ కార్యదర్శి డా. వి నరసింహా చార్యులు, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతిలు కూడా హాజరయ్యారు. ముందుగా నూతన కమిటీ ఛైర్మన్లకు, సభ్యులకు పుష్ప గుచ్చాలతో అభినందనలు తెలిపిన ఛైర్మన్, స్పీకర్ గార్లు మరియు సెక్రటరీలు సమావేశాన్ని ప్రారంభించారు.

# 22ఎ భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఎందుకు బ్లాక్ చేశారో సమాధానం చెప్పాలని అన్నారు. ప్రజల భూములతో చెలగాటమాడుతున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ముఖ్యమంత్రి తక్షణమే బర్తరఫ్ చేయాలని కోరారు. బాధితుల పక్షాన నిలబడి సెప్టెంబర్ 7న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తామని, సభను స్తంభింపజేసి అయినా బాధితులకు న్యాయం జరిగేలా పోరాడతామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తమ్ముడికి మాత్రం వందల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను కట్టబెడతారని, సామాన్య ప్రజల ఆస్తులను మాత్రం 22ఎలో పెట్టి ఇబ్బందుల పాలు చేస్తారని హరీశ్ రావు విమర్శించారు. చివరికి అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్, సీఎం ఇల్లు కూడా 22ఎ నిషేధిత జాబితాలోనే ఉన్నాయంటే ఈ ప్రభుత్వ పనితీరు ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు.

రాష్ట్రంలో ఎక్కడ ప్రభుత్వ భూములున్నా హెచ్ఎండీఏ, టీజీఐఐసీ, హౌసింగ్ బోర్డు భూములతో పాటు పిల్లలు ఆడుకునే వెయ్యి గజాల పార్కును కూడా రేవంత్ రెడ్డి అమ్మకానికి పెట్టారని, ఇలా అమ్ముకుంటూ పోతే రేపు బడికి, గుడికి, చివరకు స్మశాన వాటికకు కూడా భూమి మిగలదని ధ్వజమెత్తారు. కమీషన్ల కక్కుర్తి కోసమే సామాన్య ప్రజల ఆస్తులను ప్రభుత్వం నిషేధిత జాబితాలోకి నెట్టిందని బీఆర్ఎస్ డిప్యూటీ ఎలోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ ఎం.జే. గార్డెన్స్‌లో 22ఎ భూముల సమస్యలతో సతమతమవుతున్న బాధిత కుటుంబాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, గోరేటి వెంకన్న తదితరులతో కలిసి బాధితుల ఆవేదనను స్వయంగా అడిగి తెలుసుకున్న హరీశ్ రావు, బీఆర్ఎస్ పార్టీ పక్షాన వారికి పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పదునైన విమర్శలు గుప్పించారు. 22ం కుట్ర వెనుక భారీ కమీషన్ల బాగోతం దాగి ఉందన్న ఆయన, ఈ అక్రమాల్లో ఏ-1గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏ-2గా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. 50-50 కమీషన్ల కోసమే లక్షలాది మంది ప్రజలను నిద్రలేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. 98 శాతం భూములను 22ం జాబితా నుంచి తొలగించామని మంత్రి పొంగులేటి పచ్చి అబద్దాలు ఆడుతున్నారని, అదే నిజమైతే వందలాది మంది బాధితులు తమ గోడు వెళ్లబోసుకోవడానికి ఇక్కడికి ఎందుకు వస్తారని ప్రశ్నించారు.

# సీజనల్ వ్యాధులపై దృష్టి పెట్టండి

**హైదరాబాద్,ఆగస్టు25:** సీజనల్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలనిఅధికారులకు సీఎస్ సంజయ్ జాజు సూచించారు. వర్షాలు, వరదలు నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే స్పందించేలా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ పరిస్థితులు, ప్రజలకు అవసరమైన సేవలు, నీట్ పీజీ ప్రవేశ పరీక్ష ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టర్లతో ఆయన సమీక్షించారు. ఆయా అంశాలపై చేపడుతున్న చర్యలను కలెక్టర్లను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఇక నీట్ పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహణకు సంబంధించి జిల్లాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సీఎస్ ప్రత్యేకంగా సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద మౌలిక వసతులు, భద్రత, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా తదితరత అంశాలపై అధికారులతో సమన్వయం చేసుకుని పని చేయాలని సూచించారు. ఈ ప్రవేశపరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో పంట మార్పిడి విధానాలపై రైతులను మరింత చైతన్యపరిచి వ్యవసాయసాగుకు అనుసరించాల్సిన నూతన విధానాలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల వారీగా సీజనల్ పరిస్థితులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకుంటున్న ముందస్తు చర్యలపై సీఎస్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. పంటల వైవిధ్యీకరణ (క్రాప్ డైవర్సిఫికేషన్) అవసరాన్ని చెబుతూ, తక్కువ నీటి అవసరం ఉండే, ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన పంటలను సాగు చేసేలా రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.

# విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు

(మొదటి పేజీ తరువాయి)

భాజపా చేపట్టిన కార్యక్రమంలో ఈటల పాల్గొని మాట్లాడారు. సీఎం ఒకసారి రాష్ట్రంలోని విద్యార్థుల పరిస్థితి గురించి ఆలోచించాలన్నారు. 20లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడే బాధ్యతను భాజపా తీసుకుందని పేర్కొన్నారు. 'నా విద్యార్థులు, నా యువత క్వాలిటీగా ఉండాలి.. ఆరోగ్యవంతులుగా ఉండాలి' అని కలలు కంటున్న నాయకుడు నరేంద్ర మోదీ అని వివరించారు.

పేద తల్లిదండ్రుల పిల్లలు కూడా గొప్పగా చదువుకొని డాక్టర్లు, ఇంజనీర్లు, అడ్వకేట్లు, ఉన్నతాధికారులు కావాలని కలలు కంటున్నారని, అదే నిజమైన తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రామచందర్ రావు చేస్తున్న ఈ 48 గంటల దీక్షకు బీజేపీ అండగా ఉందన్నారు.

ఫీజుల బకాయిలు చెల్లించే వరకు.. తెలంగాణ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం కొనసాగుతుందని తెలిపారు. నిరాహార దీక్ష చేస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అస్వస్థతకు గురయ్యారు. రామచందర్ రావును పరీక్షించిన వైద్యులు.. బీపీ 90/60గా ఉన్నట్లు తెలిపారు.'ఫీజు బకాయి-భాజపా లడాయి' పేరుతో భాజపా నేతలు రెండో రోజు నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. రామచందర్ రావు దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకట రమణారెడ్డి, పాయల్ శంకర్, రామారావు పటేల్ పలువురు భాజపా నేతలు మద్దతు తెలిపారు.

# సిఎం రేవంత్ యూఎస్ పర్యటనపై వివరణ ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

అనుమతులు లేకుండా ఎందుకు విదేశీ పర్యటనకు వెళ్లారంటూ తెలంగాణ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. స్థాయికి తగినట్లుగా ఈ పర్యటన లేదని తెలిపారు.ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనపై తాము కొత్తగా నిబంధనలు పెట్టలేదని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం నుంచి ఉన్న నిబంధనలే తాము అమలు చేశామని స్పష్టం చేశారు.

ఇది సాధారణ పక్రియ.. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. భారత్‌పై విషం చిమ్మే వ్యక్తి న్యూయార్క్ మేయర్ మామ్దానీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారంటూ వార్తలు వచ్చాయని వివరించారు. ప్రధాని మోదీని టెర్రరిస్ట్ అని న్యూయార్క్ మేయర్ వ్యాఖ్యనించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

మామ్దానీను ఎందుకు కలుస్తున్నారో.. సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.గతంలో తన విదేశీ పర్యటనను కూడా కేంద్ర విదేశాంగ శాఖ నిరాకరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. మన దేశ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని విదేశాంగ శాఖ ఈ నిర్ణయం తీసుకుందని అభిప్రాయపడ్డారు.

గుజరాత్ సీఎంకు యూఎస్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. తమకు అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్ వాదించడం వితండవాదమని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ సీఎంగా ఉన్నప్పుడు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన విదేశీ పర్యటనను నిరాకరించిందని చెప్పారు. అయితే సీఎం రేవంత్ రెడ్డికి హార్వర్డ్ బిజినెస్ కోర్సు చదివేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలను కూడా గతంలో రద్దు చేసిందని చెప్పారు.

కుల గణన అంశంలో తెలంగాణ ప్రభుత్వం ఫెయిల్యూర్ అయిందని తెలిపారు. హైదరాబాద్‌లో 20 శాతం ఇళ్లలో కులగణన జరగలేదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి కుల గణనపై అవగాహన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య రహదారి అభివృద్ధి

**న్యూఢిల్లీ,ఆగష్టు25 :** తెలుగు రాష్ట్రాలను కలిపే జాతీయ రహదారి 365బీబీ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుట్టాయగూడెం-ఎల్ఎన్‌డీ పేట, పట్టిసీమ- కొవ్వూరు సెక్షన్ల మధ్య 45.09 కిలోమీటర్లతో రహదారి ఉన్నతీకరణ కోసం రూ.840.41 కోట్లతో కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర రోడ్లు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. 45 కిలోమీటర్ల 2 లేన్ల జాతీయ రహదారికి ఇరువైపులా రోడ్లు నిర్మించనున్నట్లు గడ్కర్ తెలిపారు. ఈ రహదారి ఉన్నతీకరణతో పోలవరం ప్రాజెక్ట్, పరిసర గ్రామాలకు కనెక్టివిటీ పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతం పొగాకు, చెరకు, ఫామాయిల్ తోటలతో నిండి ఉంటుందని.. ఈ హైవే అభివృద్ధితో మౌలిక సదుపాయాలు మెరుగు అవుతాయన్నారు. పంటల రవాణా వేగంగా, సురక్షితంగా జరుగుతుందని చెప్పారు. పంట పొలాల నుంచి మార్కెట్‌కు అనుసంధానం పెరుగుతుందని, స్థానికంగా జీవనోపాధి మెరుగవుతుందని గడ్కరీ పేర్కొన్నారు. అప్‌గ్రేడ్ చేసిన జాతీయ రహదారితో తెలుగు రాష్ట్రాల మధ్య కనెక్టివిటీ పెరగడంతో పాటు, ఇరురాష్ట్రాల ప్రయాణికులకు, పర్యాటకులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నేపథ్యంలో భక్తులు సులభంగా ఘాట్ల వద్దకు చేరుకోవడానికి, పోలవరం ప్రాజెక్ట్ సందర్శించేందుకు వీలవుతుందన్నారు.

# వారిపై చర్యలు ఉంటాయి: మల్లు రవి

(మొదటి పేజీ తరువాయి)

ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు పంపారని తెలిపారు. మంగళవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ..గత విషయాలను కూడా పరిగణలోకి తీసుకున్నామని వివరించారు. ఈ నివేదికను ఏఐసీసీ చీఫ్, పార్టీ జనరల్ సెక్రటరీకి కూడా పంపిస్తారని అన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశాల మేరకు వారిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.నాయకులు, క్యాడర్‌కు ఒక మెసేజ్ ఇవ్వాలని అనుకుంటున్నామని మల్లు రవి తెలిపారు. పార్టీపై నెగెటివ్ అభిప్రాయాన్ని కలిగించకుండా ఉండాలంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు.

# త్వరత్వరగా మూసీ భూసేకరణ

(మొదటి పేజీ తరువాయి)

సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని తెలిపారు. ప్రాజెక్టులకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని ఆదేశించారు. కొత్వాల్ గూడా బర్డ్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. త్వరగా పనులు జరిగేలా చూడాలన్నారు. పనుల్లో ఆలస్యం తగదని, నిర్ణీత సమయంలోగా ప్రాజెక్టుల పూర్తికి ముందుకు సాగాలని అన్నారు. హెచ్‌ఆర్‌డి బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్షా సమావేశానికి సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈ.వి. నరసింహ రెడ్డి, ఎంఆర్డీసీఎల్ జేఎండీ గౌతమి, హాజరయ్యారు.

# ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రాజెక్టు పనులను ప్రారంభం నుంచి ముగింపు వరకు సమగ్రంగా సమీక్షించి, ఎక్కడ పనులు నిలిచిపోయాయి, అందుకు కారణాలేంటి.. వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలేంటి అనే అంశాలను పాయింట్‌వారీగా గుర్తించాలని అధికారులను ఆదేశించారు. సమస్యను గుర్తించకుండా పనులు పూర్తవుతాయి అంటూ కాలయాపన చేయడం సరికాదని, ప్రతి సమస్యకు స్పష్టమైన పరిష్కారం, బాధ్యత, గడువు నిర్ణయించాలని అధికారులకు సూచించారు. భూసేకరణ, అనుమతులు, నిర్మాణ పనులు, నిధులు, కాంట్రాక్టు ఏజెన్సీలకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం, అధికారులు, ఇంజినీర్లు, ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రాజెక్టుపై పూర్తి అవగాహన ఉన్న అధికారులతో స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు సమగ్ర సమీక్ష నిర్వహించి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమస్య ఎక్కడ ఉందో ముందుగా గుర్తించాలి.. కారణాన్ని విశ్లేషించాలి.. పరిష్కారాన్ని ఖరారు చేసి అమలు చేయాలి. ఫలితం వచ్చే వరకు నిరంతరం పర్యవేక్షించాలి. దేవాదుల పూర్తి విషయంలో ఎలాంటి కాలయాపనకు తావులేదుఅని మంత్రి స్పష్టం చేశారు.

# వనమహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి



**హైదరాబాద్,ఆగష్టు25 :** రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటిన విధంగానే.. నాటిన మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రతి మొక్కను సంరక్షిస్తూ వందశాతం మనుగడ సాధించాలని చెప్పారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని సూచించారు. వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో గ్రామీణ అభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ దివ్య, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జిల్లా సీఈవోలు, డీఆర్డీవోలు, డీపీవో, అడిషనల్ డీఆర్డీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశంచేశారు. ఉపాధి హామీ పనులు, పంట కుంటల నిర్మాణం, మహిళా సంఘ భవనాల నిర్మాణం, నూతన చేయూత పెన్షన్ల మంజూరుపై సమీక్షించారు. ఇప్పటివరకు 86శాతం మొక్కలు నాటామని తెలిపారు. 6.18 కోట్ల మొక్కలు నాటి లక్ష్యాన్ని నిర్దేశిరచుకుని 5.32 కోట్ల మొక్కలను నాటినట్లు వెల్లడించారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేయాలని దిశానిర్దేశర చేశారు. మొక్కలకు రక్షణ కంచెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్లలో ఫెన్సింగ్ పటిష్ఠంగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని తెలిపారు. పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి పని అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కూలీలకు వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే ఉపాధి కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో తగినంత పనుల షెల్ఫ్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఔటఓ÷ూ హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని మార్గనిర్దేశర చేశారు. కూలీల సమీకరణ బాధ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టంగా అప్పగించాలని నిర్దేశిరచారు. మంజూరైన అన్ని ఫార్మ్ పాండ్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఉపాధితో పాటు నీటి సంరక్షణకు శాశ్వత ఆస్తులుగా అభివృద్ధి చేయాలని మంత్రి సీతక్క సూచించారు. తక్కువ పనితీరు ఉన్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశిరచి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఉపాధి పనులతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఆదివాసి గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్ డ్యాముల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్దేశిరచారు. ఫార్మ్ పాండ్లు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగంగా ప్రారంభించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, నీటి సంరక్షణ, జీవనోపాధి ఆస్తుల సృష్టి ఏకకాలంలో జరగాలని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

## ఆంధ్ర యూనివర్సిటీలో సీటు సాధించిన కాకరవాయి విద్యార్థికి ఆర్యవైశ్య యువజన సంఘం రూ.10 వేల ఆర్థిక సహాయం



**కాకరవాయి ఆగష్టు 25 మన ప్రజావాణి** వత్సవాయి మండలం, కాకరవాయి గ్రామానికి చెందిన విద్యార్థి కలక శ్రీచైతన్య ఆంధ్ర యూనివర్సిటీలో సి ఎస్ సి కోర్సులో 26 వేల ర్యాంక్ సాధించి సీటు పొందారు. అయితే ఉన్నత విద్యను కొనసాగించేందుకు అవసరమైన ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గ్రామ సొసైటీ చైర్మన్ ఏపూరి నాగశ్రీను శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకువచ్చారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్థానిక జగ్గయ్యపేట ఆర్యవైశ్య యువజన సంఘం ప్రతినిధులకు సమాచారం అందించి విద్యార్థికి సహాయం చేయాలని కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తికి తక్షణమే స్పందించిన ఆర్యవైశ్య యువజన సంఘం ప్రతినిధులు నూకల బాలకృష్ణ, గెల్లా రాము, కొప్పు సుధాకర్, స్వామి శ్రీను, ఎమ్మెల్యే కార్యాలయానికి విచ్చేసి, ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదుగా రూ.10,000 నగదును విద్యార్థి శ్రీ చైతన్యకు అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థి శ్రీ చైతన్య ఉన్నత విద్యను విజయవంతంగా పూర్తి చేసి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. విద్యార్థికి ఆర్థికంగా అండగా నిలిచి, చదువుకు సహకరించిన ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి ఉన్నత విద్యకు దూరం కాకూడదని, విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పేర్కొన్నారు.

## పాలకుర్తిలో SIR ఫేజ్--2పై సమీక్ష సమావేశం

- ముఖ్య అతిధులు గా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం అగస్ట్ 25**వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని పాలకుర్తి శాసనసభ నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో SIR ఫేజ్--2పై ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ముఖ్యమైన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పాల్గొని, SIR ఫేజ్--2లో భాగంగా చేపట్టాల్సిన బూత్ స్థాయి కార్యక్రమాలు, ఓటర్ల జాబితా పరిశీలన, అనామలీల గుర్తింపు, అర్హులైన ఓటర్ల పేర్లను నిర్ధారించడం తదితర అంశాలపై బూత్ ఏజెంట్లు మరియు కాంగ్రెస్ నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా బూత్ స్థాయిలో ప్రతి ఓటరును క్షుణ్ణంగా పరిశీలించి, ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని, అర్హులైన ప్రతి ఓటరుకు ప్రజాస్వామ్య హక్కు కాపాడే విధంగా కాంగ్రెస్ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సూచించారు.ఈ సమావేశంలో జనగామ ఙజజ దమయంతి , వరంగల్ ఙజజ అయూబ్ , మహబూబాబాద్ ఙజజ ఉమా , అబ్జర్వర్ నాజిర్ , ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నాచారం డివిజన్ ఎచ్ ఎం టి నగర్ లో రెండు ఓపెన్ జిమ్ లు

- ప్రారంభించిన ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 25 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లో రెండు ఓపెన్ జిమ్‌ల ప్రారంభం హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లో ప్రజల ఆరోగ్యం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే దిశగా మరో ముందడుగు పడింది అన్నపూర్ణ కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను, అలాగే సరస్వతి నగర్ కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హెచ్ఎంటీ నగర్ నాచారం డివిజన్లలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిధులు మంజూరు చేయిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల ఇండ్లలోకి చొరబడి విధ్వంసం సృష్టిస్తున్న పందులు



**ప్రజావాణి శాయంపేట** మండలంలోని పత్తిపాక గ్రామ ప్రజలు పందుల వల్ల ఎదుర్కొంటున్న సమస్యను పాలకవర్గం దృష్టికి తీసుకు వచ్చారు. గ్రామంలో వీధి వీధినా తిరుగుతున్న పందులను నివారించుటకు గ్రామ పంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ పెద్దమనుషులు పందుల పెంపకం దారులు అయినటువంటి అంబాల సురేందర్ అంబాల వేణు లకు పందులను గ్రామం నుండి తొలగించాలని వాటి వలన ప్రజలు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటూ అనారోగ్య బారిన పడుతున్నారని తెలియజేయగా,వారు వచ్చే నెల 5వ తేదీ వరకు పందులను గ్రామంలో లేకుండా చూసుకుంటాం అని సమయం కోరడం జరిగింది. ఈ క్రమంలో పాలకవర్గం నిర్ణీత సమయంలో వారు పందులను తొలగించని ఎడల చట్టపరమైన చర్యలు ఎదుర్కొంటూ అన్ని ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా ప్రకటించబడును మరియు 50 వేల జరిమాన విధించబడును అని పాలకవర్గం వారిని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ గజ్జి ఐలయ్య ఉప సర్పంచ్ తుడుం రాజు వార్డు సభ్యులు నాలుకె వీర ప్రతాప్, గజ్జి రమేష్ నాయకులు ప్రవీణ్, నక్క చిరంజీవి, తుడుం పెద్ద మల్లయ్య, తుడుం కుమారస్వామి, బుర్రి మహేందర్, గజ్జి సదయ్య, కత్తి మొగిలి, కత్తి ఓదెల్, రజనీకర్, మోగ్గం సుమన్, ప్రసాద్, రాజు, స్వామి, గజ్జి రాజయ్య, కొమరయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా డంప్ చేసిన 600 యూరియా బస్తాలు స్వాధీనం

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 25:** అక్రమంగా నిల్వ ఉంచిన 600 యూరియా బస్తాలను టాస్క్‌ఫోర్స్, పెద్దపల్లి రూరల్ పోలీసులు సంయుక్తంగా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న యూరియా విలువ సుమారు రూ.3.60 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాసులు నేతృత్వంలో ప్రత్యేక బృందాలు అక్రమ యూరియా నిల్వలపై నిఘా చేపట్టాయి. ఈ క్రమంలో పెద్దపల్లి జోన్ పరిధిలోని కాసులపల్లి గ్రామంలోని హకా ఫార్మర్స్ సర్వీస్ సెంటర్‌లో యూరియా బస్తులను అక్రమంగా డంప్ చేసి నిల్వ ఉంచినట్లు టాస్క్‌ఫోర్స్‌కు విశ్వసనీయ సమాచారం అందింది.దీంతో



టాస్క్‌ఫోర్స్ ఎస్ఐలు దీకొండ రమేష్,లక్ష్మణ్‌రావు, పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మధుకర్ ఆధ్వర్యంలో, పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి సమక్షంలో కాసులపల్లి గ్రామంలో తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీల్లో కాసులపల్లి గ్రామానికి చెందిన అడెపు సంపత్ (43),తండ్రి సత్యనారాయణను అదుపులోకి తీసుకున్నారు అతని వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 600 యూరియా బస్తాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒక్కో బస్తా 50 కిలోల బరువు ఉండగా, ఒక్కో బస్తా విలువ రూ.600 చొప్పున మొత్తం యూరియా విలువ రూ.3,60,000గా పోలీసులు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న యూరియా బస్తాలతో పాటు అదుపులోకి తీసుకున్న వ్యక్తిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓకు అప్పగించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తూ, అక్రమ యూరియా నిల్వకు సంబంధించి మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు.

## పస్రా పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ వార్షిక తనిఖీ

- ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలి.
- శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-**ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ఐపీస్ పస్రా పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ నిర్వహణ, సిబ్బంది విధులు, పెండింగ్ కేసుల వివరాలను ఎస్పీ గారు సమీక్షించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వేగంగా స్పందించి, పారదర్శకంగా విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.అలాగే స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, గంజాయి మరియు ఇతర అక్రమ కార్యకలాపాలపై నిఘా మరింత పెంచాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, మరింత



సమర్థవంతంగా సేవలందించాలని జిల్లా ఎస్పీ గారు సిబ్బందికి సూచించారు. విధుల్లో అంకితభావం, క్రమశిక్షణతో పనిచేసి పోలీస్ శాఖపై ప్రజల్లో మరింత నమ్మకం పెంచేలా వ్యవహరించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ లో సీజ్ చేసిన వాహనాల వాటి యొక్క రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోగల రౌడీషీటర్లు సస్పెక్ట్ షీటర్ల కదలికలను గమనించాలని, వారు అసాంఘిక కార్యక్రమాలు చేపడితే వారితో



కఠినంగా వ్యవహరించాలని ఆదేశాలను జారీ చేశారు.అనంతరం స్టేషన్ సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కార దిశగా ఆదేశాలను జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి నలువాల రవీందర్ పస్రా సీఐ దయాకర్ పస్రా ఎస్ఐ తాజుద్దీన్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి - BLR

**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 25**మిర్యాలగూడ డివిజన్ అటవీ శాఖ మరియు మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు...

ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ -శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - BLR

-RDO రమణా రెడ్డి ,

-మున్సిపల్ ఛైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ ,

-వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ , పాల్గొని మొక్కలు నాటారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు..పచ్చదనం పెంపొందించడంతో పాటు




పట్టణంలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు మున్సిపాలిటీ, అటవీ శాఖలు చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి,వాటి పెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవా




లని అధికారులకు సూచించారు..ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఆడోత్ అశోక్ , అటవీ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

## ఉప్పుసాకలో ఘనంగా వాన మహోత్సవం

- పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి:
- సర్పంచ్ వరస మంగమ్మ,.
- ఉప సర్పంచ్ పొదేం సుధాకర్,.

**బూర్గంపాడు మండలం, మన ప్రజావాణి న్యూస్ ఆగస్టు 26:**ఉప్పుసాక గ్రామ పంచాయతీ సర్పంచ్ వరస మంగమ్మ ఆధ్వర్యంలో వాన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో గ్రామ పంచాయతీ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వరస మంగమ్మ ఎం పీ యు పి ఎస్ పాఠశాలలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నునవత్ చందు తో కలిసి స్వయంగా మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ పరిసరాలు, రహదారుల వెంట, ప్రభుత్వ స్థలాలు తదితర ప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటేందుకు



చర్యలు చేపట్టాలని సూచించారు. కేవలం మొక్కలు నాటడంతో కార్యక్రమం ముగియకుండా, వాటికి క్రమం తప్పకుండా నీరు అందించి సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గ్రామంలో పచ్చదనం పెరిగితే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు భూగర్భ జలాల పరిరక్షణకు కూడా దోహదపడుతుందని అన్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాల్లో కనీసం ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.వానాకాలాన్ని సద్వినియోగం చేసుకుని పెద్ద సంఖ్యలో మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్క బతికేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోదాం సుధాకర్, వార్డు సభ్యులు కొరస వెంకటేశ్వర్లు, అజ్మీర్ బాబురావు, బొల్లి రామకృష్ణ, మడక అరుణ, సోడే జయంతి, ధరావత్ జానకి, బూర్గంపాడు మండలం , మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరస లక్ష్మయ్య, నాయకులు కందుల రాంబాబు, కొరస వెంకటేశ్వర్లు,సోడే చంటి,యడమా రామారావు, పంచాయతీ సెక్రటరీ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- పచ్చదనం పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడాలి.
- మొక్కల పెంపకంతో పచ్చని భవిష్యత్తుకు బాటలు.
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు పాటుపడాలని, మొక్కల పెంపకంతో పచ్చని భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.వన మహోత్సవం సందర్భంగా మంగళవారం గట్టమ్మ సమీపంలోని పంచాయతీరాజ్ పైలాన్ ఆవరణలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనాతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కలు, అడవులు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని



నియంత్రించడంతోపాటు వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు పచ్చదనాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. వన మహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, ప్రకృతిని పరిరక్షించే సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని సూచించారు.భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, అవి వృక్షాలుగా ఎదిగే వరకు



సంరక్షించాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను కాపాడినప్పుడే వన మహోత్సవ లక్ష్యం నెరవేరుతుందని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు ఎఫ్‌డీఓ సత్తయ్య, జాకారం సర్పంచ్, అటవీ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గురువు గుండె గాయం ఎప్పుడు మానుతుంది?

- విద్యార్థుల భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే ఉపాధ్యాయుడి జీవితంలో మాత్రం పెండింగ్ సమస్యలే ఎందుకు?
- పీఆర్సీ.. 6 డీఏలు.. బకా యిలు.. పెన్షన్.. వైద్యం --- ఇకనైనా పరిష్కారం చూపాలి.
- కోసం కాదు.. మా కుటుంబాల భద్రత కోసం.. విద్యార్థుల భవిష్యత్తు కోసం.
- ఆగస్టు 27న జేఏసీ మహాధర్నా --- టీపీటీఎఫ్ కేసముద్రం మండల అధ్యక్షుడు గుండు సురేందర్ పిలుపు.



**కేసముద్రం ఆగష్టు 25,ప్రజావాణి.**ఉదయం పాఠశాలకు వెళ్లినప్పటి నుంచి సాయంత్రం వరకు విద్యార్థుల భవిష్యత్తు గురించే ఆలోచించే గురువు... తన భవిష్యత్తు గురించి మాత్రం ఎవరిని అడగాలి? తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయుడి జీవితంలో పీఆర్సీ కోసం ఎదురుచూపులు.. డీఏల కోసం నిరీక్షణ.. పెండింగ్ బిల్లుల కోసం ఆందోళన.. పదవీ విరమణ భద్రతపై ఆందోళన.. వైద్యం విషయంలో అనిశ్చితి కొనసాగడం బాధాకరమని టీపీటీఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు గుండు సురేందర్ అన్నారు.ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా తమ కుటుంబాల ఆర్థిక భద్రత, ఉద్యోగుల హక్కులు, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం కోసం గొంతెత్తుతున్నారని ఆయన పేర్కొన్నారు.

గురువు భవిష్యత్తు ప్రశ్నార్థకమైతే.. విద్యార్థుల భవిష్యత్తు ఎలా?

వేలాది మంది విద్యార్థులకు జ్ఞానాన్ని అందిస్తూ వారి జీవితాలకు దిశానిర్దేశం చేసే ఉపాధ్యాయుడికి ఆర్థిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని సురేందర్ అన్నారు.గురువు ప్రశాంతంగా ఉంటేనే తరగతి గదిలో పూర్తి ఏకాగ్రతతో బోధించగలడు. ఉపాధ్యాయుడి న్యాయమైన సమస్యలను పరిష్కరించడం అంటే విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టుబడి పెట్టడమే అని ఆయన పేర్కొన్నారు.

ఏళ్ల నిరీక్షణకు ఎప్పుడు తెర?

చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలు, డీఆర్‌లను విడుదల చేసి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.వేతన సవరణ కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాల ఆర్థిక పరిస్థితిని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

బకాయిల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలు.

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.తన జీతంతో కుటుంబాన్ని నడిపిస్తూ, పిల్లల చదువులు,ఇంటి ఖర్చులు, అనారోగ్య సమస్యలు చూసుకుంటున్న ఉపాధ్యాయుడికి రావాల్సిన బకాయిల కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి అని సురేందర్ అన్నారు.

వృద్ధాప్యంలో భరోసా ఎవరు?

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఉద్యోగ జీవితమంతా ప్రభుత్వానికి సేవ చేసిన తర్వాత పదవీ విరమణ సమయంలో ఆర్థిక భద్రతపై భరోసా ఉండాలని అన్నారు.

అనారోగ్యం వస్తే కుటుంబం రోడ్డున పడకూడదు.

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందేలా ఈహెచ్‌ఎస్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగి ఆరోగ్యం కోసం జీవిత పొదుపులను ఖర్చు చేసే పరిస్థితి రాకూడదు. కష్టకాలంలో ప్రభుత్వం ఉద్యోగి కుటుంబానికి అండగా నిలవాలి అని కోరారు.

ఆగస్టు 27న గురువుల గళం!

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఆగస్టు 27న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట నిర్వహించనున్న జేఏసీ మహాధర్నాను విజయవంతం చేయాలని సురేందర్ పిలుపునిచ్చారు.మా పోరాటం ఎవరికీ వ్యతిరేకం కాదు.. న్యాయం కోసం. మా గళం ఎవరికీ ఇబ్బంది కలిగించేందుకు కాదు.. సమస్యలకు పరిష్కారం కోరేందుకు. గురువుకు గౌరవం, భద్రత కల్పిస్తే విద్యార్థుల భవిష్యత్తు మరింత బలపడుతుంది అని ఆయన స్పష్టం చేశారు.కేసముద్రం ప్రాథమిక పాఠశాలలో జేఏసీ మహాధర్నా కరపత్రాన్ని సురేందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల శాఖ కార్యదర్శులు వీసం నర్సయ్య, అప్పల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై మార్గదర్శి స్కూల్ విద్యార్థుల అవగాహన ర్యాలీ



**కొనరావుపేట:- ఆగస్టు 25 ప్రజావాణి** రోడ్డు భద్రత నియమాలపై కొలనూర్ మార్గదర్శి స్కూల్ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. LEAD కరికులంలో భాగంగా (SLM) నిజామాబాద్ గ్రామంలో విద్యార్థులు రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు మండల చిరంజీవి మాట్లాడుతూ.. రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి ప్రతి రహదారి వినియోగదారుడు ట్రాఫిక్ నిబంధనలు, వేగ పరిమితులు, సిగ్నల్స్, రహదారి సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొనరావుపేట ఎస్సై రామ్మోహన్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించడం, సీట్ బెల్ట్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ప్రమాదకరమని, ఇవి నిబంధనల ఉల్లంఘనలుగా పరిగణించబడతాయని తెలిపారు. ముఖ్యంగా మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి తర్వాత ప్రమాదాలకు గురై తల్లిదండ్రులు బాధపడవద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీహరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కన్నాల గ్రామంలో విద్యార్థులకు అల్పాహార పంపిణీ





**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంతని మండలం కన్నాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జెడ్ పి హెచ్ ఎస్ మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎంపీపీ ఎస్ విద్యార్థులకు ఉచిత అల్పాహారం పంపిణీ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది ఈ కార్యక్రమాన్ని కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా వచ్చి అధికారికంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉదయాన్నే ఆరోగ్యకరమైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వారి శారీరగా మానసిక ఎదుగుదల బాగుంటుందని చదువుపై మరింత శ్రద్ధ పెట్టగలుగుతారని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ కన్నాల ప్రధానోపాధ్యాయులు హెచ్ఎం శ్రీహరి ప్రసాద్ స్థానిక వార్డ్ మెంబర్ కీర్తన పాల్గొని విద్యార్థులకు ఆల్పాహారాన్ని స్వయంగా వడ్డించారు పాఠశాల విద్యార్థులకు మెరుగైన వసతులు పోషకాహారం అందించేందుకు కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు హెచ్ఎం హరిప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు

# లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ పనులు శరవేగంగా చేపట్టాలి

- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో లక్ష్మీదేవిపల్లి పై సూచనలు
- భూసేకరణకు శరవేగంగా పనులు చేపట్టాలని ఆదేశాలు
- మంత్రులు ప్రజా ప్రతినిధులతో సీఎం సమీక్ష





లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ఏర్పాటుకు శరవేగంగా పనులు చేపట్టాలని, ఇందులో భాగంగా భూ సేకరణ కార్యక్రమాన్ని మొట్టమొదట ప్రతిష్టాత్మకంగా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. సచివాలయంలో అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులతో తాజా రాజకీయాలు, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమలపై సీఎం సమీక్షించారు.ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ తో లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం పై ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, విప్ లు ఆది శ్రీనివాస్, రామచంద్ర నాయక్, బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం,ప్రేమ్ సాగర్ రావు,నవీన్ యాదవ్,మట్టా రాగ మాయి, మందుల సామేల్,వేద్మ బొజ్జు,కోరం కనకయ్య,లక్ష్మి కాంత రావు,రామ్ దాస్ నాయక్,కడియం శ్రీహరి, డాక్టర్ సంజయ్,బత్తుల లక్ష్మారెడ్డి,మనోహర్ రెడ్డి,తెల్లం వెంకట్ రావు, నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, మురళి నాయక్, యశస్విని రెడ్డి, ఎంపీ లు కడియం కావ్య, రఘు వీర్ రెడ్డి,అనిల్ కుమార్ యాదవ్, వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పాల్గొన్నారు. సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. భూసేకరణపై నిర్లక్ష్యం వహిస్తే ఎప్పటికీ ప్రాజెక్టులు పూర్తి కావని,ఇందుకు సంబంధిత ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కోరారు. భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ ఫారెస్టు క్లియరెన్సులకి సంబంధించి నిధులను వెంటనే మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది ప్రతీ ఒక్కరూ నియోజకవర్గ అభివృద్ధిపై ఫోకస్ పెట్టాలని, నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని సీఎం కోరారు.

శరవేగంగా ముందుకు కదలండి..

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో సీఎం రేవంత్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25(ప్రజా వాణి)

సచివాలయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సమీక్ష కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ఏర్పాటుపై కీలక సూచనలు చేశారు. మొదట భూ సేకరణ పనులు శరవేగంగా ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించినట్లు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా చివరి లిఫ్టు అయిన లక్ష్మీదేవి పల్లికి ముందు భూసేకరణ కార్యక్రమం చేపడితేనే ఆ వెనువెంటనే రిజర్వాయర్ నిర్మాణానికి శంకుస్థాపన చేయాల్సి ఉంటుందని అందుకే ముందుగా భూసేకరణ కార్యక్రమాన్ని చేపట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీలక ఆదేశాలు ప్రజాప్రతినిధులకు అధికారులకు జారీ చేశారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. శరవేగంగా పనులు చేపట్టేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని అదే విధంగా ప్రభుత్వం వద్ద నిధుల కొరత కూడా లేదని ప్రాజెక్టు డబ్బులు కూడా మంజూరయ్యాయని ఎమ్మెల్యే శంకర్ ఈ సందర్భంగా మీడియాకు గుర్తు చేశారు.

# రుద్రవరంలో వన మహోత్సవం.. మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

- పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి: సర్పంచ్ ఊరడి సునీత రాజిరెడ్డి



**ప్రజావాణి వేములవాడ టౌన్ 25 ఆగస్ట్ 2026**రుద్రవరం గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పలు ప్రాంతాల్లో మొక్కలు నాటి, వాటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఊరడి సునీత రాజిరెడ్డి, ఉప సర్పంచ్ బేజుగాం మహేష్, పంచాయతీ కార్యదర్శి మనీషా, వార్డు సభ్యులు తునికి స్వరూప నరేష్, ఎరుకలి రజిత కిషన్, పార్వతి భూమేష్ గౌడ్, ఎరుగోక్కుల రేవతి బాలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కత్తి కనుకయ్య, మాజీ సర్పంచ్ ఊరడి రాంరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ గొనె భాస్కర్, అంగన్వాడీ టీచర్ వంకల విజయ, ఏఎన్ఎం సౌజన్యతో పాటు కట్ట తిరుపతి, తునికి నరేష్, లింగంపల్లి సింగారయ్య, ఏంబారు దేవరాజు, కట్ట గణేష్, అనుముల మల్లేశం, ఎరుగోక్కుల రమేష్, ఊరడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తడి నేలల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- జలవనరుల హద్దులను క్షేత్రస్థాయిలో పక్కాగా గుర్తించాలి.
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-**జిల్లాలోని చిత్తడి నేలల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, జలవనరుల హద్దులను క్షేత్రస్థాయిలో పక్కాగా గుర్తించాలని జిల్లా కలెక్టర్, జిల్లా చిత్తడి నేలల కమిటీ చైర్మన్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం నూతన సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి చిత్తడి నేలల కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని చిత్తడి నేలల గుర్తింపు, సర్వే, హద్దుల నిర్ధారణ, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తడి నేలలు, జలవనరుల పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని జలవనరులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి విస్తీర్ణం, హద్దులకు సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. సర్వే, హద్దుల నిర్ధారణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, సమగ్ర నివేదికను రాష్ట్ర చిత్తడి నేలల ప్రాధికార సంస్థకు పంపించాలని ఆదేశించారు.జలవనరుల పరిశీలనలో నీటిపారుదల, అటవీ, రెవెన్యూ శాఖలు ప్రధాన బాధ్యత వహించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, పురపాలక, కాలుష్య నియంత్రణ మండలి, మత్స్య, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం లోపించకుండా క్షేత్రస్థాయి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.ప్రతి జలవనరును స్వయంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితుల ఆధారంగా వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే సంబంధిత శాఖల సమన్వయంతో వెంటనే పరిష్కరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ వికాస్ మీనా, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ సంపత్, డి పి ఓ వెంకయ్య, డి ఏ ఓ సురేష్ కుమార్, జిల్లా ఉద్యానవ శాఖ అధికారి సంజీవరావు, డి ఆర్ డి ఓ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శబాష్‌పల్లిలో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం

- పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకమే కీలకం: ఏ.టీ. యాదవ్



**ప్రజావాణి వేములవాడ టౌన్ 25 ఆగస్ట్ 2026**శబాష్‌పల్లి గ్రామంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పలు ప్రాంతాల్లో మొక్కలు నాటి, వాటి సంరక్షణతో గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏ.టీ. యాదవ్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# చంద్రగిరిలో ఘనంగా వన మహోత్సవం.. మొక్కలు నాటిన ఎంపీడీఓ బింగి కీర్తన

- మొక్కల సంరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ: సర్పంచ్ ముత్త సంజన మహేష్



**ప్రజావాణి వేములవాడ టౌన్ 25 ఆగస్ట్ 2026**చంద్రగిరి గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ముత్త సంజన మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ బింగి కీర్తన హాజరై మొక్కలు నాటడంతో పాటు గ్రామ ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం ప్రాముఖ్యతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని బాధ్యతగా సంరక్షిస్తూ గ్రామాన్ని మరింత పచ్చగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఎంపీడీఓ బింగి కీర్తన సూచించారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్, వార్డు సభ్యులు సుదర్శన్, పాఠశాల హెచ్ఎం శ్రీలత, అంగన్వాడీ టీచర్ పద్మ, వీఓ అధ్యక్షురాలు చంద్రకళ, ఆశా వర్కర్ శంకరవ్వతో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంకెపల్లి గ్రామంలో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం

- "మన ఊరు--మన చెట్టు--మన భవిష్యత్తు"తో మొక్కలు నాటిన గ్రామ ప్రజలు

**ప్రజావాణి వేములవాడ టౌన్ 25 ఆగస్ట్ 2026**సంకెపల్లి గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం ప్రాముఖ్యతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రెడ్డవేణి పరశురామ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్, ఉప సర్పంచ్ పందుగ శంకరయ్య, వార్డు సభ్యులు నాగరాజు, కృష్ణవేణి, రాధ, అజీజ్, రాజు, మోహన్ రావు, పాఠశాల ఉపాధ్యాయురాలు మాధవి, అంగన్వాడీ టీచర్ సంధ్యతో పాటు గ్రామ ప్రజలు వినయ్, అరవింద్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు."మన ఊరు--మన చెట్టు--మన భవిష్యత్తు" అనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించి గ్రామాన్ని పచ్చదనంతో నింపాలని సర్పంచ్ రెడ్డవేణి పరశురామ్ కోరారు.



# భారీగా పెరిగిన చక్కెర ధరలు

- పది రోజుల్లోనే సుమారు 20 శాతం పెరిగిన ధరలు
- సామాన్యుల వంటింటి బడ్జెట్‌కు పెరుగుతున్న భారం



**ప్రజావాణి శాయంపేట** నిత్యంవంటింట్లో రోజువారీగా అవసరం తీర్చే చక్కెర ఉల్లిగడ్డ ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలతో అల్లాడుతున్న సామాన్యులపై చక్కెర, ఉల్లి ధరల పెరుగుదల మరింత భారంగా మారింది. గత పది రోజుల్లోనే ఈ రెండు సరుకుల ధరలు సుమారు 20 శాతం వరకు పెరిగినట్లు వినియోగదారులు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో చక్కెర రూ.80 వరకు, కిలో ఉల్లిపాయలు రూ.60 వరకు అమ్ముడవుతున్నాయి. ప్రతిరోజూ టీ, కాఫీలకు చక్కెర, వంటకాలకు ఉల్లిపాయలు తప్పనిసరి కావడంతో పెరుగుతున్న ధరలు కుటుంబాల నెలవారీ బడ్జెట్‌ను తారుమారు చేస్తున్నాయి. రానున్నది పండగల సీజన్ కావడంతో చక్కెరకు డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని, ధరలు ఇంకా పెరగకముందే ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.ఇదిలా ఉండగా మార్కెట్‌లో వ్యాపారులపై సంబంధిత అధికారుల తనిఖీలు కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యవసర సరుకుల నాణ్యత, తూకాలు, ధరలపై పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు వ్యాపారులు పరిస్థితిని బట్టి రేట్లు పెంచే అవకాశం వున్నాయి అని ప్రజలు అంటున్నారు

# స్మార్ట్ కార్డుల పేరుతో ప్రజా ధనాన్ని వృథా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- బీఆర్ఎస్ నేత కాశవేణి మహేష్ ఆగ్రహం



**కొనరావుపేట:- ఆగస్టు25 ప్రజావాణి** స్మార్ట్ రేషన్ కార్డుల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును అనవసరంగా ఖర్చు చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు కాశవేణి మహేష్ ఆరోపించారు. కార్డుల రూపకల్పన, ఫొటోలు, ప్రచార హంగుల పేరుతో దాదాపు రూ.20 కోట్ల ప్రజా ధనం వృథా చేస్తున్నారని వారు విమర్శించారు.రేషన్ కార్డుల్లో ప్రజల వివరాలను సక్రమంగా నమోదు చేయకుండా తప్పుల తడకగా తయారు చేయడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా రేషన్ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వం.. అనవసరమైన హంగులు, ఆర్భాటాలపై ప్రజాధనాన్ని ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ప్రభుత్వాలు మారిన ప్రతిసారి, మంత్రులు మారిన ప్రతిసారి రేషన్ కార్డులపై ఫొటోలు, డిజైన్లు మార్చాల్సి వస్తే ప్రజల సొమ్ముతో ఎన్నిసార్లు స్మార్ట్ కార్డులు ముద్రిస్తారని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూర్చే సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి పెట్టకుండా, ఆలోచనలేని నిర్ణయాలతో ప్రజా ధనాన్ని వృథా చేయడం సరికాదన్నారు. ప్రజా ధనం అంటే ప్రభుత్వానికి చెందినది కాదని, అది ప్రజల కష్టార్జిత సొమ్ము అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలని సూచించారు.అనాలోచిత నిర్ణయాలతో ప్రజలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలే గద్దె దించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.స్మార్ట్ రేషన్ కార్డుల తయారీకి సంబంధించిన ఖర్చులు, టెండర్లు, ముద్రణ తదితర వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని, ప్రజా ధనం వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నా సర్పంచ్ ధర్మ తేజ, ఎంపీడీవో శ్రీనిధి



బీర్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవం భాగంగా సర్పంచ్ ధర్మ తేజ ఎంపీడీవో శ్రీనిధి మాట్లాడుతూ.. చెట్ల పెంపకం, అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే ముఖ్యమైన కార్యక్రమం. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పెద్ద చెట్టుగా పెంచడం వనమహోత్సవం ప్రధాన లక్ష్యం. వనమహోత్సవం ప్రాముఖ్యత చెట్లు మనకు ఆక్సిజన్‌ను అందించడంతో పాటు కార్బన్‌డైఆక్సైడ్‌ను గ్రహిస్తాయి. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో, వర్షపాతాన్ని ప్రభావితం చేయడంలో, భూగర్భ జలాలను సంరక్షించడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయి. అందువల్ల ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనిధి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల, వైస్ చైర్మన్ రాములు,ఎంపీ ఓ మెహబూబ్, ఉప సర్పంచ్ పరమేష్, బసవరాజు పటేల్, ఆత్మ కమిటీ మెంబర్ శంకర్,వార్డు సభ్యులు,నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ం

# హై తారాబాదులో వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటిన గ్రామ సర్పంచ్ కర్రోళ్ల శాంతమ్మ యాదయ్యలు.





**రంగారెడ్డి జిల్లా బ్యూరో. ఆగస్టు 25, ప్రజావాణి.** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని హై తాబాద్. గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం హై తాబాద్ సిసి రోడ్ ప్రక్కన గ్రామ సర్పంచ్ కర్రోళ్ల శాంతమ్మ. యాదయ్య లు. మొక్కలు నాటారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుడిమల్కాపూర్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ హాజరై మొక్కలు నాటారు. అనంతరం గుడిమల్కాపూర్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. గ్రామ సర్పంచ్ కర్రోళ్ల శాంతమ్మ యాదయ్యలు మాట్లాడుతూ మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడు పడటంతో పాటు గ్రామాన్ని పచ్చదనంతో నింపవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ ఉపసర్పంచ్ మరియు పాలకవర్గం సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి శాంతప్ప. ఫుల్ గారి కృష్ణ. టి శేఖర్. ఈ ప్రవీణ్. అత్తెల్లి శ్రీనివాసరెడ్డి. టేకుల చంద్రారెడ్డి. ఎండి జాంగిర్. ఎండి పాషా హై తా బాద్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. గ్రామ ప్రజలు పంచాయతీ సెక్రటరీ మహేందర్. గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# విద్యా రంగానికి దిశానిర్దేశం చేస్తున్న అశ్వారావుపేట మండల విద్యాధికారి:

- 2025 లో ఉత్తమ ఎంఈఓ గా అవార్డు అందుకున్న పొన్నగంటి ప్రసాదరావు.
- ఎంఈఓ పొన్నగంటి ప్రసాదరావు దిశానిర్దేశం తో ముందుకు నడుస్తున్న పేట మండలం ఉపాధ్యాయ బృందాలు.
- టాలెంట్ను గుర్తించి ముందుకు నడిపించడంలో పేరుగాంచిన ఎంఈఓ.
- ఈ విద్యా సంవత్సరం 2026లో అడ్మిషన్ లు పెంపుకు కృషి చేశారు.
- మండలంలో విద్యార్థుల అభిరుద్ది కొరకు వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
- మండల స్థాయిలో విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు కూడా వివిధ పోటీలు వేరు వేరు గా నిర్వహించారు.
- క్రమశిక్షణ, సమయపాలన ఆయన దినచర్య.



**అశ్వారావుపేట, ప్రజావాణి న్యూస్ ఆగష్టు 25:**విద్యా విభాగానికి విశేష సేవలందిస్తూ, సమర్థవంతమైన పాలనాధికారితతో అశ్వారావుపేట మండల విద్యావ్యవస్థ రూపురేఖలు మార్చిన మండల విద్యాశాఖ అధికారి (MEO) పొన్నగంటి ప్రసాదరావు సేవలు జిల్లా వ్యాప్తంగా అందరి ప్రశంసలు అందుకుంటున్నాయి .అశ్వారావుపేట మండలం మామిళ్లవారిగూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గెజిటెడ్ హెడ్‌మాస్టర్ (HM)గా విధులు నిర్వహిస్తూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల క్రమశిక్షణకు బలమైన పునాది వేశారు. అశ్వారావుపేట మండల విద్యాధికారిగా బాధ్యతల స్వీకరణ తో పాటు 2024లో అశ్వారావుపేట మండలంలో విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. విద్యారంగంలో ప్రదర్శించిన అంకితభావం, నైపుణ్యానికి గుర్తింపుగా 2025 సంవత్సరంలో "ఉత్తమ ఎంఈఓ" పురస్కారాన్ని అందుకున్నారు.2026 ఎస్ ఎస్ సి ఫలితాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే ప్రథమ స్థానంలో మామిళ్ళవారిగూడెం స్కూల్ నీ నిలిపిన విద్యాధికారి.సరైన ప్రణాళికాబద్ధమైన దార్శనికతతో 2026 పదో తరగతి (SSC) వార్షిక ఫలితాల్లో మండలాన్ని జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిపి చారిత్రాత్మక ఘనత సాధించారు.ఉపాధ్యాయులలో నూతన ఉత్సాహాన్ని నింపుతూ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా నిరంతరం పర్యవేక్షించడం వీరి శైలి. మామిళ్లవారిగూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హెడ్ మాస్టర్ గా పొందిన అనుభవంతో పాఠశాలల సమస్యలను క్షేత్రస్థాయిలో అర్థం చేసుకుంటూ, ఉపాధ్యాయ బృందాన్ని సమన్వయం చేసి ఈ అద్భుతమైన ఫలితాలను సాధించారుప్రతి రోజు వివిధ పాఠశాలలు సందర్శిస్తూనే సమయం చూసుకొని తను పని చేస్తున్న పాఠశాలకు వెళ్లి తన సబ్జెక్ట్ ను బోధిస్తారు.ప్రతి రోజు ఉదయం లేవగానే ఆ రోజు ఉపాధ్యాయులు చేయవలసిన పనులను మెసేజ్ రూపంలో ఉపాధ్యాయులకు చేరవేస్తూ ఉపాధ్యాయులు చేసే పనులను సులభతరం చేస్తుంటారు.ఈ మధ్యన జరిగిన ఉపాధ్యాయుల ఇన్ సర్వీస్ ట్రైనింగ్ లో పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ప్లాస్టిక్ రహిత పర్యావరణాన్ని నిర్మించాలని సంకల్పంతో ప్రతి ఉపాధ్యాయుడు స్టీల్ ప్లేట్, స్టీల్ గ్లాస్ తో ట్రైనింగ్ కి వచ్చి పర్యావరణాన్ని రక్షించేలలా పర్యావరణం పట్ల తనకున్న ప్రేమను చాటుకున్నారు.విద్యా రంగానికి అందిస్తున్న నిరంతర సేవలకు గాను స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలు, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పొన్నగంటి ప్రసాదరావుకి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నారు.

# బిందెశ్వరి ప్రసాద్ మండల్ త్యాగం నిరుపమానం

- బీపీ మండల్ కు...... బీ సీ నేత ధనుంజయ నాయుడు ఘన నివాళి



**ప్రజావాణి, నేరేడుచర్ల ఆగస్టు 25** బీసీలకు 27% రిజర్వేషన్ కావాలని మండల సిఫా కమిషన్ సిఫార్సులను తయారు చేసి ఆ పోరాటంలో తన ముఖ్యమంత్రి పదవిని సైతం త్యాగం చేసిన బింగేశ్వరీ ప్రసాద్ మండల్ చేసిన త్యాగం నిరుపమానమైనదని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో బీపీ మండల్ 107వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... బీసీ రిజర్వేషన్ పితామహుడిగా, బీసీ ఉద్యమాలకు ఆధ్యుడిగా భారత మాజీ ప్రధాని విశ్వనాథ ప్రతాప సింగ్ కు అత్యంత గౌరవనీయుడుగా చరిత్రలో నిలిచిపోయిన మహనీయుడని ఆయన చూపిన బాటలోనే నేడు మనందరం ముందుకు సాగాల్సిన అవసరం ఉన్నదని నేడు కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం బీసీలకు తీరని ద్రోహం చేస్తున్నదని గత 12 సంవత్సరాలుగా జనగణనలో కుల గణన చేపట్టకుండా ఏకాభిప్రాయ సాధన పేరుతో వాయిదాలు వేస్తూ వస్తున్నదని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని రెండు లక్షల కోట్ల నిధుల తో కేంద్రంలో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి బీసీ అభ్యున్నతికి పాటు పడాలని ఉద్యోగస్తులకు ప్రభువు విషయాల్లో రిజర్వేషన్ పాటించాలని బీసీల పాలిట్ల శాపంగా ఉన్న క్రిమిలేయర్ ఎత్తి వేయాలది బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు నిర్వహించవలెను కేంద్రంలో ఉన్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీసీలంతా ఏకమై బిజెపికి దాని మిత్రపక్షాలకి తగు గుణపాఠం నేర్పి గద్దె దించాలి ఆయన విజ్ఞప్తి చేశారు

కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య బి.ఆర్.ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షులు చిలక రాజు శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ , బీసీ హక్కుల సాధన సమితి నాయకులు వాడాల భాస్కర్, బండి శ్రీనివాస్, ఎస్కే పాషా నూతన గంటి నరసమ్మ ఎల్లయ్య ధూళిపాళ నిఖిల్ చక్రవర్తి యరమాద శేఖర్ పాల్గొన్నారు.

# రైతుల పంటలను కాపాడేందుకు సాగర్ నీరు విడుదల చేయాలి

- మహా ధర్నాను జయప్రదం చేయండి
- హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి



**,గరిడేపల్లి ఆగస్టు 25 (ప్రజావాణి)**సాగర్ ఎడమ కాలువ పరిధిలో సాగు చేస్తున్న రైతుల పంటలను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే సాగునీటిని విడుదల చేయాలని హుజూర్‌నగర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పంటలు సాగు చేసి కీలక దశలో ఉన్న సమయంలో సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు అనుకూలంగా లేకపోవడం, బోర్లు, బావుల్లో నీటిమట్టాలు పడిపోవడంతో సాగర్ ఎడమ కాలువ నీటిపైనే వేలాది మంది రైతులు ఆధారపడి ఉన్నారని తెలిపారు. సకాలంలో నీరు అందకపోతే రైతులు పెట్టిన పెట్టుబడులు, పంటలు రెండూ నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలని, వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పంటలు ఎండిపోయి తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

రైతు డిమాండ్ల సాధన కోసం నేడు నేరేడుచర్ల ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గరిడేపల్లి మండలంలోని రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సర్వారం పీఏసీఎస్ మాజీ చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి మన్సూర్ అలీ, పెండెం ధనయ్య గౌడ్, బండ్ల గోపాల్, కానుగ నగేష్, పెండెం వినోద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 25 (ప్రజావాణి న్యూస్) :** నియోజకవర్గం లోని మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు గత కొన్ని రోజులుగా ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. విశ్వవిద్యాలయం కమ్యూనిటీ సైన్స్ కళాశాల దుస్తులు మరియు వస్త్రాలు విభాగానికి చెందిన విద్యార్థులు గ్రామీణ అవగాహన పని అనుభవ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులకు సహజ పద్ధతిలో యాంటీబ్యాక్టీరియల్ వాషింగ్ అనే అంశం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో వేప ఆకులు జామ ఆకులు సీతాఫలం ఆకులు వంటి సహజంగా లభించే ఆకులను ఉపయోగించి యాంటీబ్యాక్టీరియల్ వాషింగ్ కోసం ద్రావణాన్ని ఎలా తయారు చేయాలో విద్యార్థులు ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ముందుగా ఆకులను శుభ్రంగా కడిగి మెత్తగా గ్రైండ్ చేసి నీటిలో కలిపి వడకట్టి సహజ ద్రావణాన్ని తయారు చేసే విధానాన్ని వివరించారు. ఈ ద్రావణాన్ని దుస్తుల శుభ్రతలో ముఖ్యంగా దుస్తులలోమరియు శరీరానికి దగ్గరగా ధరించే వస్త్రాల సంరక్షణలో ఎలా ఉపయోగించాలో వివరించారు సహజంగా లభించే ఆకులను ఉపయోగించడం వల్ల గృహస్థాయిలో సులభంగా అందుబాటులో ఉండే పదార్థాలతో వస్త్రాల పరిశుభ్రతను మెరుగుపరచుకోవచ్చని తెలిపారు. అలాగే దుస్తులను ప్రతిరోజూ లేదా అవసరానికి అనుగుణంగా శుభ్రంగా ఉతకడం ఉతికిన తర్వాత పూర్తిగా ఎండలో ఆ రబెట్టడం తడిగా ఉన్నదుస్తులను ఎక్కువసేపు ఉంచకపోవడం వ్యక్తిగత దుస్తులను ఇతరులతో పంచుకోకపోవడం వంటి పరిశుభ్రతా పద్ధతులను పాటించాలని విద్యార్థులు సూచించారు. సహజ పదార్థాలను ఉపయోగించే ముందు వస్త్రంలోని చిన్న భాగంపై పరీక్షించి వస్త్ర రకానికి అనుగుణంగా పద్ధతిని ఎంచుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆసక్తిగా పాల్గొని సహజ యాంటీబ్యాక్టీరియల్ వాషింగ్ తయారీ మరియు వినియోగానికి సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

బుధవారం, ఆగస్టు 26, 2026
మన సమస్య ప్రజావాణి తెలుగు డైలీ



# కొడుకు వరుసైన వ్యక్తితో భార్య అక్రమ సంబంధం...

- అడ్డుగా ఉన్నాడని భర్తను హతమార్చిన భార్య.
- నిందితుల అరెస్టు రిమాండ్ కు తరలింపు.



**ఆగస్టు 25 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**యాదాద్రి భువనగిరి జిల్లా: వివాహేతర సంబంధానికి అడొస్తున్నాడని వరుసకు కొడుకైన వ్యక్తితో కలిసి భర్తను హత్య చేసింది ఓ భార్య. నిందితులిద్దరిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసు వివరాలను చౌటుప్పల్ డీఎస్పీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి సోమ వారం రోజు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రాపోలు దానయ్య (38) , శారద దంపతులకు ఇద్దరు కుమార్తెలు , ఒక కుమారుడు ఉన్నారు. వీరు పంతంగి గ్రామ శివారులోని శనిగలగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయం సమీపంలో పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు. శారదకు పలువురితో వివాహేతర సంబంధాలు ఉన్నట్లు తెలుసుకున్న భర్త దానయ్య ఆమెను పలు మార్లు మందలించాడు. శారద గతంలో పంతంగి గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో కలిసి వెళ్లిపోయి తిరిగి భర్త వద్దకు వచ్చింది. ఇటీవల దానయ్య సొంత అన్న కుమారుడు రాపోలు శివతో శారద వివాహేతర సంబంధం పెట్టుకుంది. దానయ్యకు ఈ విషయం తెలియడంతో ఇద్దరిని మందలించాడు. తమ వివాహేతర సంబంధానికి అడొస్తున్నాడని భావించిన రాపోలు శివ తన బాబాయి అయిన దానయ్యను చంపుతా నంటూ గతంలో పలు మార్లు బెదిరించాడు.

**దురాజ్పల్లికి వెళ్లాల్సి ఉండగా...!**

దానయ్య ఆదివారం రోజు సూర్యాపేట జిల్లాలోని దురాజ్పల్లికి వెళ్లాల్సి ఉండగా..భార్య శారద అతడిని దురాజ్పల్లికి వెళ్లకుండా ఆపి పొలం వద్దకు తీసుకెళ్లింది. కొంత సేపటి తర్వాత తన ప్రియుడు రాపోలు శివను పొలం వద్దకు పిలిపించు కుంది. శారద , శివ ఏకాంతంగా ఉన్న సమయంలో దానయ్య గమనించి శివతో గొడవ పడ్డాడు. ఇద్దరు ఒకరిపై ఒకరు దాడి చేసు కున్నారు. ఈ క్రమంలో దానయ్య కిందపడిపోగా అతడి కాళ్లను శారద బిగ్గరగా పట్టుకుంది. శివ అక్కడే ఉన్న బండరాళ్లతో దానయ్య పై విచక్షణా రహితంగా దాడి చేసి హత్య చేశారు.

**భార్య ప్రవర్తన పై అనుమానంతో...!**

హత్య చేసిన తర్వాత శారద పక్క పొలంలో పనిచేస్తున్న వ్యక్తి వద్దకు వెళ్లి తన భర్త కని పించడంలేదని చెప్పింది. చుట్టుపక్కల వెతకగా దానయ్య రక్తపు మడుగులో కనిపించాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. శారద ప్రవర్తన పై పోలీసులకు అనుమానం రావడంతో ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా.. నిజం ఒప్పుకుంది. అప్పటికే రాపోలు శివ సెల్ఫోన్లు , తన దుస్తులను తీసుకొని పారిపోయాడు. వాటిని చిట్యాల మండలం గుండ్రాంపల్లి చెరువులో పడేయగా..పోలీసులు వాటిని స్వాధీనం చేసు కున్నారు. పంతంగి టోల్ ప్లాజా వద్ద పోలీసులకు శివ పట్టుబడ్డాడు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి నట్లు డీఎస్పీ తెలిపారు. మృతుడి భార్యకు చాలా మందితో వివాహేతర సంబంధాలు ఉన్నాయని , ఆమెకు సోషల్ మీడియా లో రకరకాల అకౌంట్లు ఉన్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు. చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలు వురు రాజకీయ నాయకులు ఆమెతో సంబంధాలు కలిగి ఉన్నారని డీఎస్పీ వెల్లడించారు.

# సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ అరిగే ధర్మతేజ, ఎంపీడీవో శ్రీనిధి.



బీర్కూరు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు స్వచ్ఛభారత్ మరియు గ్రామపంచాయతీ ఉమ్మడి నిధులతో సామూహిక మరుగుదొడ్లను( బాత్ రూమ్ ) ముగ్గు వేసి భూమి పూజ చేసిన సర్పంచ్ అరిగే ధర్మ తేజ,ఎంపీడీవో శ్రీనిధి. 20ఫిట్ల పొడవు,12 ఫీట్ల అడ్డం కొలతలతో మూడు లక్షల రూపాయలను మరుగుదొడ్ల నిర్మాణానికి స్వచ్ఛభారత్ మరియు గ్రామపంచాయతీ ఉమ్మడి నిధులతో స్వచ్ఛభారత్ రెండు లక్షల పదివేలు,,గ్రామపంచాయతీ 90 వేల నిధులతో ఈ టాయిలెట్స్ నిర్మాణాన్ని నిధులను కేటాయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వైద్యాధికారులు,ఎంపీవో మెహబూబ్,ఉపసర్పంచ్ పరమేష్, సెక్రటరీ గంగారం, జూనియర్ అసిస్టెంట్, హనుమంతరావు, వార్డు సభ్యులు రాహుల్, బసవరాజ్, రఘు,శంకర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం లో పాలు పంచుకుందాం పల్లెల్ని పచ్చదనం తో నింపుధాం

- సూర్యాపేట జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజి గౌడ్





**గరిడేపల్లి ఆగస్టు 25(ప్రజావాణి)**ఈరోజు రాయినిగూడెం గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు పర్యావరణ పరిరక్షణ పచ్చదనం పెంపొందించడం మరియు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణ అందించాలని సంకల్పంతో తాటి చెట్లు ఈత చెట్లు నాటారు తాటి ఈత చెట్లు గ్రామీణ జీవన విధానంతో ముడిపడి ఉన్న విలువైన వృక్షాలు ఇవి పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో పాటు గ్రామీణ ప్రాంతాల జీవవైవిద్యానికి ఎంతో ఉపయోగపడతాయి ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఈ కార్యక్రమం ద్వారా సర్పంచ్ గుండు రామాంజిగౌడ్ పిలుపునిచ్చారు మొక్క నాటుదాం పచ్చని రాయినిగూడెం నిర్మిద్దాం అనే లక్ష్యంతో మన వనమహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎక్స్చేంజ్ ఎస్ఐ వెన్నెల గ్రాజూ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ కార్యదర్శి సునీత ఈసీ సుజాత డాక్టర్ జుట్టుకొండ సుష్మ ఎక్స్చేంజ్ కానిస్టేబుల్స్ బి గురవయ్య బి శ్రీనివాస్ వీరస్వామి ఆశావర్కర్లు తది తరులు పాల్గొన్నారు

# రాళ్లపేటలో అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనం..

- ప్రగతి భవన్‌లోనే చిన్నారుల చదువులు





**తంగళ్ళపల్లి ప్రజావాణి ఆగస్టు 25** రాళ్లపేట గ్రామంలోని అంగన్‌వాడీ చిన్నారులకు సొంత భవనం లేకపోవడంతో గత కొన్ని సంవత్సరాలుగా ప్రగతి భవన్‌లోనే అంగన్‌వాడీ పాఠశాలను నిర్వహిస్తున్నారు. చిన్నారులకు అనుకూలమైన వాతావరణం, సురక్షితమైన భవనం లేకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి పనులు ప్రారంభించి స్లాబ్ వరకు నిర్మించినప్పటికీ, కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లింపులు కాకపోవడంతో నిర్మాణ పనులను మధ్యలోనే నిలిపివేసినట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో భవనం అసంపూర్తిగా ఉండిపోయి, చిన్నారులు ప్రస్తుతానికి ప్రగతి భవన్‌లోనే విద్యాభ్యాసం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ తదితర వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, చిన్నారుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని తల్లిదండ్రులు పేర్కొన్నారు. అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవనం చుట్టూ పారిశుద్ధ్య సమస్యలు ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు నిలిచిపోయి చాలా కాలం గడుస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి నిర్మాణ పనులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి భవనాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. భవనం అందుబాటులోకి వస్తే చిన్నారులకు సురక్షితమైన వాతావరణంలో అంగన్‌వాడీ సేవలు అందే అవకాశం ఉంటుందని తల్లిదండ్రులు తెలిపారు.

# వనమహోత్సవ కార్యక్రమంలో లింగారెడ్డి గూడ గ్రామంలో మొక్కలు నాటిన గ్రామ సర్పంచ్ పొన్న సుధాకర్ రెడ్డి.





**రంగారెడ్డి జిల్లా బ్యూరో. ఆగస్టు 25. ప్రజావాణి.** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని లింగారెడ్డి గూడా గ్రామంలో గ్రామ సర్పంచ్ పొన్న సుధాకర్ రెడ్డి. ఉప సర్పంచ్ దోనూరి శంకరయ్య. మరియు వార్డు సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం లింగారెడ్డిగూడెం గ్రామంలో మొక్కలు నాటారు. అనంతరం పొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చెట్ల పెంపకం అడవుల సంరక్షణ. పర్యావరణ పరిరక్షణకై ప్రజల్లో అవగాహన కల్పించే ముఖ్య కార్యక్రమని అన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి చెట్టును పెద్దగా పెంచడం వనమోత్సవ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. భూగర్భ జలాలను సంరక్షించడంలో చెట్లు కీలకపాత్ర పోషిస్తాయని ఆయన వివరించారు. లింగారెడ్డి గూడ గ్రామంలో ప్రతి మొక్కలు నాటిన వాటిని సంరక్షించాల్సిన బాధ్యత గ్రామ ప్రజలపై ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి గూడ గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# సభలో సభ్యుల గళం.. అధికారులపై ప్రశ్నల వర్షం

- చివరి సమావేశంలోనూ సమస్యలపై పోరాటం





**మన ప్రజావాణి చౌడేపల్లి, ఆగస్టు 25** మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దని ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. రైతులు, మహిళలు, గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు బాధ్యతగా స్పందించాలని డిమాండ్ చేశారు. చౌడేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ గాజుల రామ్మూర్తి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.

విత్తనాల కోసం డబ్బులు కట్టి.. ఎదురుచూపులా?

వేరుశనగ విత్తన కాయల పంపిణీపై సభ్యులు వ్యవసాయశాఖ అధికారులను నిలదీశారు. రైతుల నుంచి ముందుగానే డబ్బులు తీసుకున్నప్పటికీ విత్తనాలు అందకపోవడం ఏమిటని ప్రశ్నించారు. రైతులను ఇలా ఇబ్బందులకు గురిచేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కొరతపైనా సభ్యులు ప్రశ్నించారు. ఇకపై ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

ఐసీడీఎస్ కేంద్రాల్లో బాలామృతం, ఇతర నిత్యావసర సరుకుల సరఫరాపై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. రెండు నెలలుగా బాలామృతం అందలేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. గతంలో 700 లీటర్ల నూనె డ్యామేజ్ కావడంతో సమస్య ఏర్పడిందని, ప్రస్తుతం దాన్ని సరిచేసినట్లు సూపర్‌వైజర్ రాధా వివరించారు.

తాగునీటికి ట్యాంకర్లే దిక్కు

ఎల్‌నినో ప్రభావంతో కొన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య నెలకొన్న నేపథ్యంలో అధికారులు తీసుకుంటున్న చర్యలపై సభ్యులు ఆరా తీశారు. సమస్యాత్మక ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. తాత్కాలిక చర్యలతో పాటు శాశ్వత పరిష్కారం చూపాలని సభ్యులు కోరారు.

చివరి సమావేశం.. భావోద్వేగం

ప్రస్తుత మండల పరిషత్ పాలకవర్గానికి ఇదే చివరి సర్వసభ్య సమావేశం కావడంతో భావోద్వేగ వాతావరణం నెలకొంది. జడ్పీటీసీ నడింపల్లి దామోదర్‌రాజు, ఎంపీపీ గాజుల రామ్మూర్తి, వైస్ ఎంపీపీలు సుధాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి తమ పదవీకాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తుచేసుకున్నారు. గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన అనుభవాలను పంచుకున్నారు.

అనంతరం ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, మార్కెట్ కమిటీ, పీఏసీఎస్ చైర్మన్లను దుశ్శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో లీలామాధవి, తహసీల్దార్ పార్వతి, పుంగనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ శమీపతి యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ పగడాల హరిప్రసాద్ రాయల్, సాధిక్ బాషా, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికి మేక మృతి.. గ్రామస్తుల ఆందోళన

- లక్ష్మీపూర్‌లో ప్రమాదకరంగా మారిన ట్రాన్స్‌ఫార్మర్



**తంగళ్ళపల్లి ప్రజావాణి ఆగస్టు25** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో విద్యుత్ ఘాతానికి గురై అనుముల లక్ష్మికి చెందిన మేక మృతి చెందింది. గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్ షాక్ వస్తోందని గత కొద్ది రోజులుగా గ్రామస్తులు సంబంధిత గ్రామపంచాయతీ పాలకవర్గం, విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్యను పరిష్కరించలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రమాదకరంగా మారిన ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలోనే ప్రభుత్వ పాఠశాల ఉండటంతో విద్యార్థులు ప్రతిరోజూ ఆ ప్రాంతం మీదుగా పాఠశాలకు రాకపోకలు సాగిస్తుంటారని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికే విద్యుత్ షాక్‌తో మేక మృతి చెందిందని, ఇదే పరిస్థితి కొనసాగితే విద్యార్థులు, ప్రజలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జరగరాని సంఘటన చోటుచేసుకున్న తర్వాత స్పందించడం కంటే ముందుగానే అధికారులు చర్యలు తీసుకుని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ లీకేజీ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నీళ్లు ఇవ్వలేని నీటిపారుదల శాఖ మంత్రి రాజీనామా చేయాలి..

- నాగార్జునసాగర్ నీటిని వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలి





**కోదాడ,ఆగస్టు 25/ మన ప్రజావాణి** కోదాడ నియోజకవర్గ రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, నీటిని అందించలేని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. కోదాడ పట్టణంలోని నీటిపారుదల శాఖ కార్యనిర్వాహక కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన ఆయన, రైతులకు వెంటనే నాగార్జునసాగర్ నీటిని విడుదల చేయాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. నాగార్జునసాగర్‌లో నీరు ఉన్నప్పటికీ ఆయకట్టు ప్రాంతానికి విడుదల చేయకుండా నల్లగొండ జిల్లా రైతాంగానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు నీటిని తరలిస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని, గతంలో విడుదల చేసిన సాగర్ నీటిలో అధిక భాగాన్ని ఖమ్మం జిల్లాకు పంపడం వల్ల నల్లగొండ జిల్లా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మల్లయ్య యాదవ్ విమర్శించారు. నాగార్జునసాగర్, శ్రీశైలం జలాశయాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖల్లో జరుగుతున్న అవినీతిపై విచారణ జరపాలని గవర్నర్‌ను కోరారు. వర్షాభావ పరిస్థితులతో రైతుల బోర్లు, బావులు ఎండిపోతుండగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డెడ్ స్టోరేజ్‌లో కూడా రైతులకు నీటిని అందించి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకున్నామని, ఆ ఘనత కేసీఆర్, అప్పటి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీ పనులు, కాళేశ్వరం, మేడిగడ్డ మరమ్మతుల విషయంలోనూ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. నాగార్జునసాగర్ నుంచి నీటిని విడుదల చేసి కోదాడ నియోజకవర్గ రైతుల పంటలను కాపాడాలని, భూగర్భ జలాలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే బీఆర్ఎస్ తరఫున ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# గంజాయి సీజ్.. అంతర్రాష్ట్ర స్మగ్లర్ ఆటకట్టించిన దామెర పోలీసులు



**ప్రజావాణి శాయంపేట** అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ముదిగొండ నాగేశ్వర్ రావు అనే వ్యక్తిని దామెర పోలీసులు అరెస్ట్ చేసినట్లు వరంగల్ సీపీ ఎన్. శ్వేత తెలిపారు. ఆ నిందితుడి నుంచి సుమారు రూ. 1.25 కోట్ల విలువగల 251 కిలోల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం, రూ. 9వేల నగదు, ఒక సెల్‌ఫోన్ ను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోని మీటింగ్ హాల్ లో ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్, పరకాల ఏసీపీ సతీష్, శాయంపేట సీఐ సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు సీఐ సంతోష్, శాయంపేట ఎస్సై పరమేశ్వర్ దామెర ఎస్ఐ వీరభద్రరావు పరకాల ఎస్ఐ రఘుపతి పాల్గొన్నారు

# గట్టు నెమలిపురంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ



**దేవరకొండ, గుడిపల్లి ఆగస్టు 25 ప్రజావాణి:** గుడిపల్లి మండలం గట్టు నెమలిపురం గ్రామంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వెలుగు సైదులు లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెలుగు సైదులు మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి కొత్త రేషన్ కార్డులు అందించడం అభినందనీయమన్నారు. రేషన్ కార్డు ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులతో పాటు వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, గ్రామపంచాయతీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రేషన్ షాప్ డీలర్ దేశ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో మొక్కలు నాటిన గ్రామపంచాయతీ పాలకవర్గం

- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి : గ్రామపంచాయతీ పాలకవర్గం



**తంగళ్ళపల్లి ప్రజావాణి ఆగస్టు 25** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ ఫీల్డ్ ఆఫీసర్‌తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మోర లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ చెట్లను పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు వర్షాలు సమృద్ధిగా కురిసేందుకు దోహదపడుతుందని తెలిపారు. చెట్లు మానవాళికి అవసరమైన స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను అందిస్తూ జీవజాలానికి ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్కనైనా నాటి, దానిని సంరక్షించి పెద్ద చెట్టుగా పెంచాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు పచ్చని పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ వన మహోత్సవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ నగర ఏబీవీపీ నూతన కమిటీ ఎన్నిక



**ఆర్మూర్ టౌన్ ఆగస్టు 25(మన సమగ్ర ప్రజావాణి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఇందూర్ విభాగం ఆర్మూర్ నగర శాఖ ఆధ్వర్యంలో ఆర్మూర్ నగర నూతన కమిటీని ఎన్నిక చేశారు. ఆర్మూర్‌లోని క్షత్రియ కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హర్షవర్ధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ మాట్లాడుతూ.. ఏబీవీపీ 1949 జూలై 9న ప్రారంభమై, విద్యార్థులు, విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు సమాజ సేవకు సంబంధించిన అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. 1999లో కార్గిల్ యుద్ధ సమయంలో వీరజవానులకు రక్తం అవసరమైనప్పుడు ఏబీవీపీ కార్యకర్తలు రక్తదానం చేసి సేవలందించారని గుర్తుచేశారు. అలాగే కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన ఏబీవీపీ కార్యకర్త సామా జగన్మోహన్ జాతీయ జెండా కోసం చేసిన ప్రాణత్యాగాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆర్మూర్ నగర నూతన కమిటీని ప్రకటించారు. నగర అధ్యక్షుడిగా వెంకటరమణ చారి, నగర కార్యదర్శిగా సౌరబ్ ఠాకూర్‌ను ఎన్నుకున్నారు. సుమారు 30 మంది ఏబీవీపీ కార్యకర్తలతో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇందూర్ విభాగ్ ఖేల్ కన్వీనర్ సాయికుమార్, ఆర్మూర్ నగర వైస్ ప్రెసిడెంట్ స్నేహిత, సిద్ధార్థ్, గంగ ప్రసాద్‌తో పాటు పలువురు విద్యార్థి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా యూత్ కాంగ్రెస్ నిరసనలో పాల్గొన్న కాక రమేష్ యూత్,కాంగ్రెస్ శ్రేణులు



**అశ్వారావుపేట, ప్రజావాణి న్యూస్, ఆగష్టు 25:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ ప్రెసిడెంట్ చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు ఢిల్లీ లోని నీట్ పేపర్ లీకేజీ మీద శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థుల మీద అక్రమంగా,క్రూరమైన, నియంతృత్వ ధోరణిలో జరిపిన పెలెట్ గన్ దాడిని నిరసిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రైల్వే స్టేషన్ ఆవరణలో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలనీ పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని మానవహారం చేసి,నిరసన ద్వారా స్లొగన్స్ చేస్తూ,రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు అండగా నిలబడుతుందని తెలిపారు. జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చీకటి కార్తీక్ మాట్లాడుతూ విద్యార్థుల పైన ఇటువంటి చర్య సరైనది కాదని,ఇటువంటి ధోరణి దేశ భవిష్యత్తు కి ప్రమాదమని ఇటువంటి చర్యలకు పాల్పడిన కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలను యూత్ కాంగ్రెస్ ద్వారా తీవ్రంగా ఖండిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి హేయమైన చర్యలపై దేశ వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ పోరాటాలను ఉధృతంగా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి సుమిత్,దమ్మపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాక రమేష్, ములకలపల్లి యూత్ అధ్యక్షులు కొడిమే వంశీ, అశ్వారావుపేట అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ వీర్రాజు, చంద్రుగొండ వైస్ ప్రెసిడెంట్ ఇమ్రాన్, యువజన నాయకులు పొట్ట శివాజీ, కాక సాయి, శివనాగరాజు, గౌతమ్, యుగంధర్,ఆదినారాయణ యూత్ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజారాంపేటలో ఘనంగా వన మహోత్సవం

- పచ్చని చెట్లు-ప్రగతికి మెట్లు
- సర్పంచుల సంఘం అధ్యక్షుడు
- రాయపూడి రామారావు





**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి ఆగస్టు 25 మంగళవారం** తెలంగాణ వ్యాప్తంగా మొదలైన వనమహోత్సవం లో భాగంగా నేలకొండపల్లి మండల పరిధిలో ని రాజారాంపేట గ్రామ పంచాయతీలో మంగళవారం గ్రామపంచాయతీ సర్పంచ్ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రాయపూడి రామారావు ఆధ్వర్యంలో గ్రామంలో మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించి అనంతరం గ్రామపంచాయతీ మరియు పాఠశాలలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రామారావు మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనానికి కృషి చేయాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈ వన మహోత్సవ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరస్వామి పంచాయతీ కార్యదర్శి రమేష్ పి వెంకటలక్ష్మి ఆశా కార్యకర్త బోళ్ళ విజయలక్ష్మి తదితరులతోపాటు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్
- కలెక్టర్ కార్యాలయంలో ఏఓకు వినతిపత్రం





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 25:** తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీపెల్లి రవీందర్, ఎండీ ఖాజా మాట్లాడుతూ రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీల్లో సుమారు 53 వేల మంది ఉద్యోగులు, కార్మికులు గ్రామాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఏళ్ల తరబడి సేవలందిస్తున్నప్పటికీ వారికి ఉద్యోగ భద్రత, పర్మినెంట్ హోదా, కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా వంటి సంక్షేమ సౌకర్యాలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, కనీస వేతనాలు అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులను అక్రమంగా తొలగిస్తున్న సర్పంచులపై చర్యలు తీసుకోవాలని, ఆన్‌లైన్‌లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలని కోరారు. యూనియన్ ప్రధాన డిమాండ్లు ఇవే: ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి. పంచాయతీ సిబ్బందినందరినీ రెండో పీఆర్సీలో గుర్తించి కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలి. జీవో నెం.51ను సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి. కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించాలి.. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల ఖాతాల్లో వేతనాలు జమ చేయాలి. వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన లేదా మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలి. ఆన్‌లైన్‌లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలి. అక్రమంగా సిబ్బందిని తొలగిస్తున్న సర్పంచులపై ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. మరణించిన కార్మికుల దహన సంస్కారాలకు కనీసం రూ.30 వేల ఆర్థిక సహాయం అందించాలి. పంచాయతీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలి. జిల్లా కలెక్టర్ సమస్యలపై జోక్యం చేసుకుని పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని యూనియన్ జిల్లా కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పైడిపల్లి నాగయ్య, కూనమల్ల అశోక్, రెడ్డిమల్ల నాగేశ్వర్, సహాయ కార్యదర్శులు దొడ్ల రాజబాబు, లోకిని శారద, రామస్వామి, దొంత కనుకయ్య, ఎదుల్ల రవి, వైద్య సంపత్, బూడిద రామస్వామి, నాయకులు శంకర్, సదానందం, కలవిన గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# సబ్బితం వాటర్‌ఫాల్స్ అభివృద్ధికి చర్యలు

- వన మహోత్సవంలో మొక్కలు నాటిన
- ప్రభుత్వ విప్ విజయరమణ రావు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 25:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. వన మహోత్సవంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వ విప్ సూచించారు. మొక్కల నాటడం, పంపిణీతో పాటు వాటి సంరక్షణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అటవీ శాఖ అధికారులు, సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. మొక్కల పెంపకం, సంరక్షణకు సంబంధించిన వివరాలను క్రమం తప్పకుండా రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. సబ్బితం వాటర్‌ఫాల్స్‌ను మరింత అభివృద్ధి చేసి వచ్చే ఏడాది నాటికి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపడతామని విజయరమణ రావు తెలిపారు. పర్యాటక ప్రాంతంగా సబ్బితం వాటర్‌ఫాల్స్‌ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, నూనె సరోజన రమేష్ అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

- జిల్లా ఎల్‌ఎఫ్‌ఎల్ సంఘం అధ్యక్షుడు మల్లారెడ్డి
- ఘనంగా మీసాల వినయ్‌కుమార్ పదవీ విరమణ సన్మానం
- విద్యార్థులు, గ్రామస్థుల మన్ననలు పొందిన వినయ్‌కుమార్



**ఆర్మూర్ టౌన్, ఆగస్టు 25 (మన సమగ్ర ప్రజావాణి):** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని జిల్లా ఎల్‌ఎఫ్‌ఎల్ సంఘం అధ్యక్షుడు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ అన్నారు. శుక్రవారం ఆర్మూర్ పట్టణంలోని మైత్రి ఫంక్షన్ హాల్‌లో ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయుడు మీసాల వినయ్‌కుమార్ పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మల్లారెడ్డి, నాగేశ్వర్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. విధి నిర్వహణలో భాగంగా జక్రాంపల్లి మండలం ఆర్గుల్ గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన మీసాల వినయ్‌కుమార్ విద్యార్థులు, గ్రామస్థుల మన్ననలు పొందారని కొనియాడారు. విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని పేర్కొన్నారు. అంకితభావంతో పనిచేసిన వినయ్‌కుమార్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ప్రజాసేవకు అంకితం కావాలి:-

ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనివార్యమని, ఉద్యోగులు అందించిన సేవలే వారికి చిరస్థాయి గుర్తింపుగా నిలుస్తాయని అన్నారు. పదవీ విరమణ అనంతరం వినయ్‌కుమార్ తన శేష జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆల్మాల స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వంగరి ప్రదీప్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఆర్మూర్ డివిజన్ ఇన్‌చార్జి లక్ష్మణ్ పటేల్, జక్రాంపల్లి ఎంఈఓ బెజ్జోరా శ్రీనివాస్, ఆర్గుల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుజాత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లింగన్న, ఆర్గుల్ సర్పంచ్, ఎంపీపీ ఉపాధ్యాయులు ఎం. శైలజ, పి. శ్రీలత, జి. రవికుమార్, విద్యా వాలంటీర్ కిరణ్మయితో పాటు బంధుమిత్రులు, ప్రముఖులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అడవిదేవులపల్లి--సత్రశాల మధ్య వారధి నిర్మించాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి కి
- అడవిదేవులపల్లి గ్రామస్తుల వినతి



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 25** అడవిదేవులపల్లి,: నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి మండల కేంద్రం సమీపంలో గల బొద్దంపాడు--ఆంధ్రప్రదేశ్‌లోని సత్రశాల మధ్య కృష్ణా నదిపై వంతెన నిర్మించాలని కోరుతూ అడవిదేవులపల్లి గ్రామస్తులు మిర్యాలగూడలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వంతెన నిర్మాణ ఆవశ్యకతను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అడవిదేవులపల్లి మండలం ప్రజలకు కృష్ణా నది అవతలి ప్రాంతమైన సత్రశాల, దాచేపల్లి, రెంటచింతల తదితర ప్రాంతాలతో రాకపోకలు, వ్యాపార, విద్యా, వైద్య అవసరాలు ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. ప్రస్తుతం నదిపై నేరుగా వంతెన సౌకర్యం లేకపోవడంతో ఆయా ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రజలు దూరప్రాంతాల మీదుగా ప్రయాణించాల్సి వస్తోందని పేర్కొన్నారు. దీంతో సమయం, ప్రయాణ ఖర్చులు పెరగడంతో పాటు అత్యవసర సమయాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. బొద్దంపాడు--సత్రశాల మధ్య కృష్ణా నదిపై వంతెన నిర్మాణం జరిగితే నల్లగొండ జిల్లా, పల్నాడు జిల్లా ప్రాంతాల మధ్య రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, రెండు ప్రాంతాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని గ్రామస్తులు తెలిపారు. వంతెన నిర్మాణంతో వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, వ్యాపార కార్యకలాపాలు అభివృద్ధి చెందడంతో పాటు విద్యార్థులు, ఉద్యోగులు, రోగులు, రైతులు, వ్యాపారులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని వివరించారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి కూడా వంతెన దోహదపడే అవకాశం ఉందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా స్థానిక ప్రజలు ఎదురుచూస్తున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి వంతెన నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు, సర్వేలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వెల్లుటూరి రామ్మోహన్, అల్లాని కోటయ్య, గుండా శ్రీను, సాంబశివరావు తదితరులు పాల్గొని వినతిపత్రం అందజేశారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించవచ్చు
- గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్



**పెద్దవంగర, ఆగస్టు 25 ప్రజావాణి** పెద్దవంగర గ్రామంలో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించి పెద్ద వృక్షాలుగా పెంచాలని కోరారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా గ్రామంలో ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, ఏవో స్వామి, పంచాయతీ సెక్రటరీ వెంకన్న, టీఏ సురేష్, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం మండల వాయిద్య కళాకారుల సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..

**ప్రజావాణి ఆగస్టు 25, బయ్యారం.** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో తెలంగాణ వాయిద్య కళాకారుల సంఘం మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో బయ్యారం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోవు రాచర్ల శేఖర్, జిల్లా అధ్యక్షుడు పెద్దమాములు రాజు శేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా ఎస్కే. నాణుల మీరా, ఉపాధ్యక్షుడిగా గారె బాబు, మండల కార్యదర్శిగా వేదమిళ్ల సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా ఎస్కే. మైబు, చండ, కోర నవీన్, మనోహర్, మనోజ్, సభ్యులుగా బూరొండ్ల ఉదయం, లక్ష్మీనర్సింహ తదితరులను ఎన్నుకున్నారు

.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సంఘం నాయకులు అభినందనలు తెలిపారు. వాయిద్య కళాకారుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కళాకారులకు ప్రభుత్వ గుర్తింపు కల్పించాలి..

గ్రామీణ ప్రాంతాల్లో వివాహాలు, శుభకార్యాలు, పండుగలు, జాతరలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో వాయిద్య కళాకారులు తమ



కళను ప్రదర్శిస్తూ తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుతున్నారని సంఘం నాయకులు తెలిపారు. అయితే వాయిద్య కళను వృత్తిగా కొనసాగిస్తున్న అనేక మంది కళాకారులకు సరైన ప్రభుత్వ గుర్తింపు, సామాజిక భద్రత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం వాయిద్య కళాకారుల వివరాలను అధికారికంగా నమోదు చేసి ప్రత్యేక కళాకారుల గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. గుర్తింపు కార్డుల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కళాకారుల కోసం అందుబాటులో ఉన్న ప్రయోజనాలు పొందే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

పింఛన్, హెల్త్ కార్డులు ఇవ్వాలి..

వయస్సు పైబడిన, కళను నమ్ముకుని జీవిస్తున్న వాయిద్య కళాకారులకు ప్రభుత్వం నెలవారీ పింఛన్ అందించాలని డిమాండ్ చేశారు. అలాగే కళాకారులు, వారి కుటుంబాలకు వైద్య భద్రత కల్పించేందుకు ప్రత్యేక హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. అనారోగ్యానికి గురైనప్పుడు ఆర్థిక ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.అదేవిధంగా కళాకారుల పిల్లల విద్యకు సహాయం, వాయిద్య పరికరాల కొనుగోలుకు ఆర్థిక సహాయం, కళా ప్రదర్శనలకు ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. కళాకారులకు ప్రభుత్వం నుంచి ప్రత్యేక సంక్షేమ పథకాలు రూపొందించి వారి జీవనోపాధికి భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు.నూతనంగా ఎన్నికైన బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో వాయిద్య కళాకారుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ గుర్తింపు, పింఛన్, హెల్త్ కార్డులు తదితర హక్కులు సాధించే వరకు సంఘటితంగా కృషి చేస్తామని నాయకులు తెలిపారు..

# అడవిదేవులపల్లి మండలంలో - వన మహోత్సవము కార్యక్రమం

● మండల ప్రత్యేక అధికారి L. లోకిలాల్,





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 25-**వన మహోత్సవము కార్యక్రమం-బృహత్ పల్లె ప్రకృతి వనములో 2000 VIP ప్లాంటేషన్ కార్యక్రమం ముఖ్య అతిధులుగా మండల ప్రత్యేక అధికారి L. లోకిలాల్,-సర్పంచ్ చిన రామయ్య, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవము కార్యక్రమంలో భాగంగా ఈరోజు అడవిదేవులపల్లి మండలంలోని బృహత్ పల్లె ప్రకృతి వనములో 2000 VIP ప్లాంటేషన్ చేపట్టడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో భాగంగా మండల ప్రత్యేక అధికారి L. లోకిలాల్,MPDO హందాని ,MPO మోసిన్ బిన్ అహ్మద్, సర్పంచ్ చిన రామయ్య, పం.కార్యదర్శి దుర్గయ్య,EGS సిబ్బంది రాధ,వినోద్ తదితరులు పాల్గొన్నారు.తదుపరి MSO,MPDO లు KGBV పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించి స్టాక్ రూం మరియు సంబందిత రికార్డులు పరిశీలించనైనది బోజన వసతుల విషయమై పిల్లలతో అడిగి తెలుసుకొని తగు సూచనలు జారీచేసినారు అట్లాగే PHC సెంటర్ ను సందర్శించి రికార్డు మరియు స్టాక్ మెడిసిన్ విషయమై అడిగి తగు సూచనలు జారీచేయనైనది.

# అడవిదేవులపల్లి ప్రజలకు కామినేని హాస్పిటల్ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవాలి

● అల్లని కోటయ్య



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 25** 27న ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో వైద్య శిబిరం--అడవిదేవులపల్లి గ్రామ ప్రజల కోసం కామినేని హాస్పిటల్, నార్కట్పల్లి ఆధ్వర్యంలో ఈ నెల 27న గురువారం ఉచిత వైద్య సేవల కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు అడవిదేవులపల్లి బస్టాండ్‌లోని ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో కామనేని హాస్పిటల్ లోని 10 మంది వైద్యులచే ఈ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ శిబిరంలో కంటి సమస్యలు, మోకాళ్ల నొప్పులు, బీపీ, షుగర్, కిడ్నీల్లో రాళ్లు, చెవి సమస్యలు, థైరాయిడ్, వెన్నెముక నొప్పులు, గర్భాశయ సంబంధ సమస్యలు, వరిబీజం, నరాల నొప్పులు, దగ్గు, దమ్ము, ఆయాసం, జ్వరం తదితర అనారోగ్య సమస్యలకు వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించనున్నారు.అవసరమైన వారికి ఉచిత చికిత్సతో పాటు ఉచిత ఆపరేషన్లు కూడా అందించనున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షల అనంతరం ఆపరేషన్ అవసరమైన వారిని కామినేని హాస్పిటల్, నార్కట్పల్లికి తరలించి అవసరమైన వైద్య సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా గ్రామ ప్రజలు ఆసుపత్రికి వెళ్లేందుకు అడవిదేవులపల్లి బస్టాండ్ నుంచి ఉచిత బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాల కోసం అల్లాని కోటయ్య -- 9948687336 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

# పేద విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు కల్పిస్తాం:

**( ప్రజావాణి ) ఆగస్టు 25 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

పేద, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థుల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు.శనివారం మంత్రి ఉట్నూరు బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో మంద మకరందు, ఎస్పీ అఖిల్ మహాజన్ పూల మొక్కలు అందించి మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఐఎఫ్ ప్యానెల్‌ను మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్యానెల్ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను అధికారులు మంత్రికి వివరించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద, గిరిజన విద్యార్థులు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా విద్యను కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఐటీడీఏ పరిధిలోని పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలు, షూస్, పుస్తకాలు, ఇతర అవసరమైన సౌకర్యాలు అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు.ఆశ్రమ, గురుకుల పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఆశ్రమ పాఠశాలల్లో సీఆర్టీ సిబ్బంది సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్య, వైద్యం, మౌలిక వసతులు, సంక్షేమ రంగాలను మరింత బలోపేతం చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, శారీరక దారుఢ్యంపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఆశ్రమ, రెసిడెన్షియల్





పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు, జూంబా, ఏరోబిక్స్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

ఉన్నత స్థానాలకు ఎదగాలి: ఎమ్మెల్సీ దండే విఠల్

ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ, పేద, గిరిజన, వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి కలెక్టర్లు, ఇంజనీర్లు, వైద్యులు, ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు చూడాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్, గిరిజన స్టడీ సర్కిల్ ద్వారా విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ అందిస్తూ అనేక మంది ఉన్నత స్థాయి ఉద్యోగాలకు ఎంపికవుతున్నారని చెప్పారు. విద్యార్థులకు ఉన్నత చదువులు, పోటీ పరీక్షల కోసం ప్రత్యేక కోచింగ్ సదుపాయాలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

పాఠశాలల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి: ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. పాఠశాలల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రభుత్వం కల్పిస్తున్న డిజిటల్ బోర్డులు, సైన్స్ ల్యాబ్‌లు, ఇతర ఆధునిక సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఆశ్రమ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు చర్యలు: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థులు ఇటీవలి కాలంలో మంచి ఫలితాలు సాధిస్తున్నారని చెప్పారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఆశ్రమ పాఠశాలల్లో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (FLN) కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అమలు చేస్తున్నామని తెలిపారు.విద్యార్థుల్లో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులకు క్రమం తప్పకుండా శిక్షణ, నెలవారీ సమీక్షలు నిర్వహిస్తున్నామని వివరించారు.విద్యార్థుల పోషకాహార స్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ఉమ్మడి జిల్లా ఐటీడీఏ పరిధిలోని 400కు పైగా గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలల్లో సుమారు రూ. 20 కోట్లతో మరమ్మతు పనులు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఆశ్రమ పాఠశాలల్లో సీఆర్టీ సిబ్బంది కొరత, అత్యవసర ఆరోగ్య సమస్యలు, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఉట్నూరు ఐటీడీఏ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న 'వికాసం స్కూల్' ను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు, ఆరోగ్యం, పోషకాహారం అందించి వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఇతర అధికారులు విద్యార్థినులకు ఏకరూప దుస్తులు, కిట్లను పంపిణీ చేశారు.

అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి, కమిషనర్, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, తదితరులు సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ సంతోష్, ఎస్ఈటిడబ్ల్యూ ఫణికుమారి, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఏఎస్పీ రుత్విక్ సాయి కోటే, ఆర్డీఓ మోహన్ సింగ్, డి. ప్రేమకళ, డీటీడీఓలు అంబాజీ, నిహారిక, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ అనిత జాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 2బీహెచ్‌కే ఇళ్లను అర్హులకు వెంటనే కేటాయించాలి



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 25, ప్రజావాణి:**పెద్దపల్లి జిల్లాలో ఓదెల, కాల్వశ్రీరాంపూర్, రామగుండం, మంథని, పెద్దపల్లి ప్రాంతాల్లో నిర్మాణం పూర్తయిన 2బీహెచ్‌కే ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు వెంటనే కేటాయించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.ం

మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి గృహ నిర్మాణ శాఖ పథకాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఖాళీగా ఉన్న ఇళ్లకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి కేటాయింపు ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) కింద కేంద్ర నిధులు పొందేందుకు అవసరమైన లబ్ధిదారుల వివరాలను సెప్టెంబర్ 5, 2026లోగా ఎంఐఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతకు అర్హులైన లబ్ధిదారుల ఎంపికను త్వరితగతిన, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు.సమావేశంలో పీడీ హౌసింగ్ పి.పవన్ కుమార్, గృహ నిర్మాణ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యా వరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...

● వన మహోత్సవంలో మొక్కలు నాటిన ప్రభుత్వ విప్.

● ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.

**ఆగస్టు 25 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం తిరుమలాపురం గ్రామంలో మంగళవారం రోజు నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమం లో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొని ఉపాధి హామీ కూలీలతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా గ్రామంలో పచ్చదనం పెంపొందిం చేందుకు పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడం తో పాటు వాటి సంరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు , గ్రామ ప్రజలకు సూచించారు. మొక్కలు నాటడం ఒక్కటే కాకుండా వాటిని క్రమం తప్పకుండా సంరక్షించి , పెరిగే వరకు బాధ్యత తీసుకోవాలని అన్నారు.ప్రస్తుతం పర్యావరణ పరి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత గా మారిందని బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. చెట్ల సంఖ్య పెరిగితే వాతా వరణ కాలుష్యం తగ్గడం తో పాటు స్వచ్ఛమైన గాలి , ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటు లోకి



వస్తుందని తెలిపారు. చెట్లు మానవ జీవనానికి ఎంతో కీలకమని , భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతా వరణాన్ని అందించాలంటే ప్రతి కుటుంబం మొక్కలు నాటి వాటిని సం రక్షించాలని పిలుపు నిచ్చారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల అభివృద్ధి , పచ్చదనం పెంపు వంటి కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని అన్నారు. గ్రామాల్లో రహ దారుల వెంట , ప్రభుత్వ స్థలాల్లో , పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటడం మన బాధ్యత.. వాటిని సంరక్షించడం మన కర్తవ్యం. పచ్చదనం పెంచి పర్యావరణాన్ని కాపాడితేనే ఆరోగ్య కరమైన సమాజాన్ని నిర్మించగలం" అని బీర్ల అయిలయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు , అధికారులు , ఉపాధి హామీ సిబ్బంది,కూలీలు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ







**ప్రజావాణి ఆగస్టు 25** హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ గ్రామపంచాయతీ లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రైతు వేదికలో గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు రేషన్ సంబంధించిన సేవలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రయోజనాలు మరింత సులభంగా అందే అవకాశం ఉంటుందని తెలిపారు ప్రజలు తమకు కేటాయించిన స్మార్ట్ రేషన్ కార్డులను సకాలంలో తీసుకునే ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ గ్రామ ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్ గ్రామ పాలకవర్గ సభ్యులు నాయకులు గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# సీతారామ ప్రాజెక్ట్ అదనపు ఆయకట్టు పనులకు తక్షణం ఆమోదం ఇవ్వాలి..

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరిన ఇల్లందు MLA కోరం కనకయ్య..
- పాల్గొన్న బయ్యారం మండల సర్పంచ్‌లు..



ప్రజావాణి ఆగస్టు 25, బయ్యారం.. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (గ్రాజాగ్రా) కింద ఇల్లందు నియోజకవర్గంలో ప్రతిపాదించిన అదనపు ఆయకట్టు పనులకు తక్షణమే పరిపాలనా ఆమోదం తెలిపి, పనులను వేగవంతం చేయాలని ఇల్లందు మీూా కోరం కనకయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి, బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూలకంటి సీతారాం రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం జలసౌధలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని బయ్యారం మండల సర్పంచ్‌లతో కలిసి కలసి వినతిపత్రం అందజేశారు.
ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ఉన్నారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు ప్రయోజనం చేకూర్చే సీతారామ ప్రాజెక్టుకు కేంద్ర జల సంఘం (జబెజ) అనుమతులు సాధించి, 67.05 టీఎంసీల గోదావరి జలాలను కేటాయించిన ప్రభుత్వానికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. సీతారామ ప్రాజెక్టులో భాగంగా మెయిన్ కెనాల్ 104 కిలోమీటర్ల వరకు, రాజీవ్ లింక్ కెనాల్ పనులు పూర్తికావడంతో వైరా ప్రాజెక్టుతో పాటు ఖమ్మం జిల్లాలోని నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ఆయకట్టు స్థిరీకరణ జరిగిందని తెలిపారు. ప్రస్తుతం మెయిన్ కెనాల్ 104 నుంచి 113.50 కిలోమీటర్ల వరకు, జులూరుపాడు వద్ద టన్నెల్‌తో పాటు పాలేరు లింక్ కెనాల్ పరిధిలో ప్యాకేజీ-13 పనులు కొనసాగుతున్నాయని వివరించారు. పాలేరు లింక్ కెనాల్, డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీలు 3, 4, 5 పూర్తయితే కామేపల్లి, గార్ల, ఇల్లందు మండలాల్లో సుమారు 33 వేల ఎకరాలకు కొత్తగా ఆయకట్టు ఏర్పడుతుందని తెలిపారు. అయితే ఆయా మండలాల్లోని మరికొన్ని ప్రాంతాలకు కూడా సాగునీరు అందించాల్సిన అవసరం ఉందన్నారు. సీతారామ ప్రాజెక్ట్ కింద ప్రతిపాదించిన 1.13 లక్షల ఎకరాల అదనపు ఆయకట్టులో సుమారు 58 వేల ఎకరాలు ఇల్లందు నియోజకవర్గ పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఈ అదనపు ఆయకట్టుకు నీటిని అందించేందుకు ఇల్లందు మండలంలోని లలితాపురం చెరువు వద్ద డెలివరీ సిస్టెర్న్ ఏర్పాటు చేసి, గ్రావిటీ ద్వారా బయ్యారం పెద్ద చెరువుకు నీటిని తరలించి, అక్కడి నుంచి తులారం ప్రాజెక్టుకు లిఫ్ట్ చేయవచ్చని సూచించారు. బయ్యారం పెద్ద చెరువు సామర్థ్యాన్ని పెంచి తులారం ప్రాజెక్టుకు నీటిని తరలిస్తే ఖరీఫ్, రబీ రెండు సీజన్లలో సాగునీరు అందించడంతో పాటు, వేగంగా అభివృద్ధి చెందుతున్న మహబూబాబాద్ పట్టణ తాగునీటి అవసరాలను కూడా తీర్చే అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల పాలేరు లింక్ కెనాల్ పనులతో పాటు ఇల్లందు నియోజకవర్గంలోని అదనపు ఆయకట్టు పనులకు తక్షణమే పరిపాలనా ఆమోదం మంజూరు చేసి, పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని మీూా కోరం కనకయ్య, మూల మధుకర్ రెడ్డి, బయ్యారం మండల సర్పంచ్‌లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు...

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా పరిగి, ఆగస్టు25: పరిగి పట్టణంలోని సంకల్ప విద్యాపీఠ్ పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్(సర్)డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన సూచించారు. పచ్చదనం పెంపొందించడం, పర్యావరణాన్ని కాపాడటంలో వనమహోత్సవ కార్యక్రమాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కు ప్రతీ ఒక్కరూ పాటుపడాలి

- పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి



ఆత్మకూరు, 25 ఆగస్టు ( ప్రజావాణి ) ఆత్మకూర్ మండలం గూడెప్పాడ్ గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కు ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. వాతావరణం సమతుల్యంగా ఉండాలంటే, సరైన సమయంలో వర్షాలు పడాలంటే ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటాలని పిలిపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఎంపీడీవో ఎం శ్రీనివాసరెడ్డి, స్థానిక సర్పంచ్ పరికి రమేష్ బాబు, కక్కర్ల రాజు మాజీ పి ఎస్ సి ఎస్ చైర్మన్ ఎరుకొండ రవీందర్ ఎపిఓ రాజిరెడ్డి పంచాయతీ కార్యదర్శి సునీల్ కుమార్ తదితరులు అందరు పాల్గొన్నారు

# వనమహోత్సవం ఘనంగా నిర్వహణ



ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-ఎస్-ఎస్ తాడ్వాయి మండలంలో మంగళవారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా కటాపూర్ గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 100 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి ఎఫ్ డి ఓ వజ్రరెడ్డి, ఎఫ్ఆర్ఓ శ్రావణి, తాడ్వాయి ఎమ్మార్వో సురేష్, కటాపూర్ సర్పంచ్ దిద్ది మోహనరావు పాల్గొన్నారు. అలాగే పసర సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థులు, ప్రిన్సిపాల్, వేణు మరియు ఉపాధ్యాయులు పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# చిలిపిచెడ్ మండలంలో యూరియా అందుబాటులో ఉంది - వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్ గౌడ్



చిలిపిచెడ్.ఆగస్టు 25 ప్రజావాణి చిలిపిచెడ్ మండలం సోమక్కపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) లో యూరియా అందుబాటులో ఉన్నదని చిలిపిచెడ్ మండల వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్ గౌడ్ తెలియజేశారు. ఏవో రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ యూరియా కొరత ఉందనే భావనతో రైతులు అవసరానికి మించి నిల్వ చేసుకోవద్దని ఆయన సూచించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరానికి అనుగుణంగా దశలవారీగా యూరియాను కొనుగోలు చేసుకోవాలని కోరారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది యూరియా వినియోగం పెరగడం వల్ల సరఫరాపై ఒత్తిడి ఏర్పడిందని తెలిపారు. యూరియా కొరతను నివారించేందుకు సరఫరా, పంపిణీపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని, అవసరమైన మేరకు యూరియాను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

# ఫైజాబాద్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ



చిలిపిచెడ్.ఆగస్టు 25 ప్రజావాణి చిలిపిచెడ్ మండలం ఫైజాబాద్ గ్రామాము ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేసిన తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది జీ పీ ఓ రాధాకృష్ణ ఆర్ ఐ శ్రీహరి. బిపిఎల్ కుటుంబాల ప్రజలకు ప్రభుత్వం అందించే 680 స్మార్ట్ రేషన్ కార్డులను లబ్దిదారులకు అందజేశారు. గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో రేషన్ కార్డు స్థానంలో స్మార్ట్ రేషన్ కార్డు ఉండబోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్ళ రాములు వార్డ్ మెంబర్ శ్రీకాంత్, రాజు, స్వప్న కుమార్, హరిలాల్, సంతోష పోచయ్య, రేషన్ డీలర్ సంపత్ గౌడ్ ప్రజలు ఆఫీసు సిబ్బంది ఉన్నారు.

# మాది రైతు ప్రభుత్వం: మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి

- రైతులకు గౌరవం, సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 25 (జోగిపేట) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వమని జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి (ఎంజేఆర్) అన్నారు. మంగళవారం జోగిపేట మార్కెట్ యార్డు ఆవరణలో రైతుల కోసం సుమారు రూ.88 లక్షల వ్యయంతో నిర్మించనున్న గెస్ట్ రూమ్‌కు మార్కెట్ కమిటీ కార్యదర్శి సునీల్ కుమార్‌తో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి దామోదర రాజనర్సింహ ఆశీస్సులతో రైతులకు గెస్ట్ రూమ్ మంజూరైందన్నారు. సోమవారం మంత్రి దామోదర రాజనర్సింహ మార్కెట్ యార్డును సందర్శించిన సమయంలో చైర్మన్, రైతులు గెస్ట్ రూమ్ నిర్మించాలని విజ్ఞప్తి చేయగా, వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయడం



అభినందనీయమన్నారు. అందోల్ నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటివరకు వందల కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత మంత్రి దామోదర రాజనర్సింహకే దక్కుతుందని ఎంజేఆర్ అన్నారు . రైతుల సంక్షేమం, మార్కెట్



యార్డు అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సిబ్బంది, నేరడిగుంట మాజీ సర్పంచ్ చందులత వీరమల్లప్ప, వైద్యనాథ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్లోళ్ల రాజు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# TGEJAC ఉద్యమానికి మంథనిలో ఉద్యోగుల మద్దతు వెల్లువ

మన ప్రజావాణి. మంథని ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం TGEJAC రాష్ట్ర కమిటీ ప్రకటించిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా నేడు మంథని యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.
కార్యక్రమంలో TGEJAC పెద్దపల్లి జిల్లా చైర్మన్ మరియు జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ మాట్లాడుతూ, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం అన్ని సంఘాలు ఒకే వేదికపై ఐక్యంగా నిలవడం చారిత్రాత్మకమని అన్నారు. ౖా=జ అమలు, పెండింగ్‌లో ఉన్న 6 ణాాలు విడుదల, ఖూా రద్దు చేసి ూూా పునరుద్ధరణ, హెల్త్ కార్డుల సమర్థ అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వంటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు 27న జిల్లా కేంద్రంలో



జరిగే ధర్నాను విజయవంతం చేసి, సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం, సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ మహా ధర్నాలో భారీ సంఖ్యలో పాల్గొనాలని , ఇది ఒక్క సంఘం ఉద్యమం కాదని, ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయుడు, పెన్షనర్, కార్మికుడి ఆత్మగౌరవ ఉద్యమమని పిలుపునిచ్చారు. TGEJAC పెద్దపల్లి జిల్లా కన్వీనర్, టిజీఓ జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ మాట్లాడుతూ, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి న్యాయమైన హక్కులు సాధించుకునే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మంథని డివిజన్ ఉద్యోగులు ఆగస్టు 27 జిల్లా ధర్నాకు భారీ సంఖ్యలో తరలివచ్చి ఐక్యతను చాటాలని కోరారు. ఈ కార్యక్రమం లో పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉద్యమ కార్యాచరణకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ ల జిల్లా సంఘం నుండి కార్యదర్శి ఆయిరెడ్డి సందీప్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షురాలు గోపు అనిత, సౌమ్య, స్వప్న, ప్రవీణ్, శ్రీనివాస్ , టీజీఓ సంఘం కార్యదర్శి సురేష్, శ్రీనివాస్ , రవీంద్రనాథ్, సాజిద్, మంథని యూనిట్ టీఎన్జీఓ అధ్యక్షులు నూకల శంకర్, కార్యదర్శి పవన్, డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ రెడ్డి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు గండు కృష్ణమూర్తి , మంథని యూనిట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు. సమావేశం ముగింపులో ఉద్యోగులందరూ ఐక్యంగా ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# కోటగిరిలో వేడుకగా మరిగమ్మ ఆలయ 3వ వార్షికోత్సవ వేడుకలు

- అన్నదాత సర్పంచ్ బర్ల మధుకర్ ఆధ్వర్యంలో వైభవంగా అన్నదానం.
- సర్పంచ్ ను ఘనంగా సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు.

కోటగిరి/ప్రజావాణి:-నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో శ్రీ మరిగమ్మ దేవాలయ 3వ వార్షికోత్సవ మహోత్సవం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమా లు చేపట్టి, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం స్థానిక సర్పంచ్, కోటగిరి మండల సర్పంచ్ల ఫోరం కన్వీనర్ బర్ల మధుకర్ ఆధ్వర్యంలో దిగ్విజయంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు



నిర్వహించి అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అన్నదానానికి సహకరించిన సర్పంచ్ బర్ల మధుకర్ ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా గ్రామ సర్పంచ్ బర్ల మధుకర్ మాట్లాడుతూ. గ్రామ దేవత అయిన మరిగమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా



ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కన్నం దౌలయ్య, గడ్డం బాలయ్య, బోర్లం పోశెట్టి, కన్నం సాయిలు, అస్గుల రవి, బోర్ర సాయిబు (ఆర్టీసీ), కొందాపూర్ పోశెట్టి, పేగు లాలయ్య, కన్నం శ్రీనివాస్, ఆస్గుల గంగారం, మరిగమ్మ భక్తులు, గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు.

# ప్రమాదకర కర్మాగారాల్లో భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా అమలు చేయాలి...

● అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.



**ఆగస్టు 25 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**యాదాద్రి భువనగిరి జిల్లా: జిల్లాలోని ప్రమాదకర కర్మాగారాల్లో భద్రతా ప్రమాణాలను పకడ్బందీ గా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. మంగళ వారం రోజు కలెక్టరేట్‌లోని వీసీ మీటింగ్ హాల్‌లో ఫ్యాక్టరీస్ , కాలుష్య నియంత్రణ మండలి , కార్మిక శాఖ , ఫైర్ తదితర శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ రసాయన , ఔషధ పరిశ్రమల్లో ఇటీవల చోటుచేసుకున్న ప్రమాదాల కారణంగా విలువైన మానవ ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని ప్రస్తావిస్తూ , ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పరిశ్రమల యాజ మాన్యాలు ముందస్తు భద్రతా చర్యలను కట్టు దిట్టంగా చేపట్టాలని సూచించారు. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని , భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు.జిల్లాలోని అన్ని ప్రమాదకర కర్మాగారాల్లో థర్డ్ పార్టీ సేఫ్టీ కన్సల్టెంట్ ద్వారా భద్రతా ధృవీకరణ పొందేలా చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత కర్మాగారాల యాజ మాన్యాలు తమ పరి శ్రమల్లో గుర్తించిన భద్రతా లోపాలపై చేపట్టిన చర్యలకు సంబంధించిన కంప్లైంట్స్ రిపోర్ట్ ను 10 రోజుల్లోగా సమర్పించేలా చూడాలని ఆదేశించారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలపై తనిఖీలు నిర్వహించగా గుర్తించిన లోపాలను యాజ మాన్యాలు తక్షణమే సరి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఫ్యాక్టరీల్లో డ్రైర్లు , రియాక్టర్లు , పేలుడు ఉపశమన ప్యానెల్స్ , భద్రతా వాల్వులు తదితర భద్రతా పరికరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసి , అవి సక్రమంగా పని చేస్తున్నాయో నిరంతరం తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని రసాయన పరి శ్రమల్లో వారం రోజుల్లోగా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు నమూనాలు సేకరించి , సంబంధిత ప్రమాణాల ప్రకారం పరీక్షలు నిర్వ హించాలని కలెక్టర్ ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణ నిబంధనలు , కాలుష్య నియంత్రణ ప్రమాణాలు కచ్చితంగా అమలయ్యేలా పిసిబి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పరిశ్రమల యాజమాన్యాలు నిబంధ నలను తప్పనిసరిగా పాటిస్తూ కార్మికులు , పరిసర ప్రాంత ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు , కార్మికుల ప్రాణ రక్షణ విషయంలో ప్రభుత్వం ఎట్టి పరి స్థితుల్లోనూ రాజీపడదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి , డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి , జిల్లా పరిశ్రమలు అధికారి రవీందర్ , సంబంధిత శాఖల అధికారులు , పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వమే కంచె చేను మేసినట్లు గా ఉంది

● మాజీ మంత్రి టి హరీష్ రావు ఉప్పల్ ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి






**మేడ్చల్ మల్కాజ్గిరి ఆగస్టు 25 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ ఎం.జే. గార్డెన్స్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆధ్వర్యంలో 22ఏ నిషేధిత భూముల బాధిత కుటుంబాలతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు తో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా బాధితుల ఆవేదనను స్వయంగా అడిగి తెలుసుకొని బీఆర్ఎస్ పార్టీ పక్షాన వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు 98 శాతం భూములను 22ఏ జాబితా నుంచి తొలగించామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పచ్చి అబద్దాలు ఆడుతున్నారు. అదే నిజమైతే వందలాది మంది బాధితులు తమ గోడు వెళ్లబోసుకోవడానికి ఇక్కడికి ఎందుకు వస్తారు22ఏ జాబితాలో పెట్టడం ప్రభుత్వం చేసిన తప్పు ఆ తప్పును సరిదిద్దుకోవడానికి దరఖాస్తుల పేరుతో కార్యాలయాల చుట్టూ సామాన్య ప్రజలు ఎందుకు తిరగాలి లక్షలాది ప్రజల ఆస్తులను రాత్రికి రాత్రే నిషేధిత జాబితాలో పెట్టి వాళ్లకు కంటి మీద కునుకు లేకుండా చేసి ప్రజలను శిక్షిస్తారా 58 ఏళ్ల క్రితం ఏర్పడిన పద్మారావు నగర్ ఫేజ్-1, 1950ల నాటి స్ప్రింగ్ ఫీల్డ్, నిజాంపేట్ లాంటి కాలనీల్లోని దశాబ్దాల క్రితం నాటి పట్టా భూములను కూడా 22ఏలో చేర్చడం తుగ్లక్ చర్య కాక మరేమిటి ప్రభుత్వంలో పని కావాలంటే లంచాలు చెల్లించాల్సిందే అన్నట్లుగా ముఖ్యమంత్రి, పొంగులేటి ఏజెంట్లు వసూళ్లకు దిగారు మహబూబ్ నగర్‌కు చెందిన ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీలో విల్లాకు, ఫ్లాట్‌కు 30 వేల రూపాయలు వసూలు చేస్తున్నారు డబ్బులు ఇస్తేనే పని అవుతుందని బాధితులు బహిరంగంగానే వాపోతున్నారు అమీన్‌పూర్ నుంచి వచ్చిన ఒక బాధితుడిని ఎంఆర్వో, ఆర్డీవో, కలెక్టర్ అంటూ చుట్టూ తిప్పించుకుని చివరకు బయట బ్రోకర్లను కలిస్తేనే పని అవుతుందని పరోక్షంగా బెదిరిస్తున్నారు ఈ 22ఏ కుట్ర వెనుక భారీ కమీషన్ల బాగోతం దాగి ఉంది. దీనికి ఏ-1 రేవంత్ రెడ్డి, ఏ-2 పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. 50-50 కమీషన్ల కోసమే ఈ దోపిడీ అంతా జరుగుతోంది తనకు రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగా తెలుసు అని రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటారు. ఆ వ్యాపారం తెలిస్తే ప్రజల కష్టాలు తీర్చాలి కానీ, వాళ్ల రక్తం పీల్చి పిప్పి చేస్తారా రాష్ట్రంలో ఎక్కడ ప్రభుత్వ భూములున్నా హెచ్ఎండీఏ, టీజీఐఐసీ, హౌసింగ్ బోర్డు భూములతో పాటు చివరికి పిల్లలు ఆడుకునే వెయ్యి గజాల పార్కును కూడా రేవంత్ రెడ్డి అమ్మకానికి పెట్టారుఇలా అమ్ముకుంటూ పోతే రేపు గుడికో, బడికో చివరకు స్మశాన వాటికకు కూడా భూమి మిగలదుప్రజల ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వమే కంచే చేను మేసినట్లుగా తయారై ఆస్తులను లాక్కుని ఆగం చేస్తోంది ఈ కాంగ్రెస్ పాలనలో లా అండ్ ఆర్డర్ లేకుండా పోయింది. ఆడపిల్లల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కరువైందిఈ సమస్య కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాలేదు రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి ఎకరాల వ్యవసాయ భూములను కూడా 22ఏలో పెట్టారు మల్కాజిగిరిలో 22ఏ భూములపై నేను మాట్లాడినప్పుడు, అక్కడికొచ్చిన వారి పేర్లు రాసుకుని వారి భూములను జాబితా నుంచి తొలగించారు అలాగే తెలంగాణ భవన్‌కు వచ్చిన బాధితుల వివరాలు తీసుకుని జాబితా నుంచి తీసేశారు. అంటే బీఆర్ఎస్ పోరాటం వల్లే ప్రభుత్వంలో ఈ మాత్రం కదలిక వస్తోంది ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుంది. ప్రజల కష్టాలుఎక్కడుంటే అక్కడ పార్టీ అండగా నిలబడుతుంది సెప్టెంబర్ 7న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే దద్దరిల్లేలా సభను స్తంభింపజేసి అయినా బాధితుల సమస్యలు పరిష్కారం అయ్యేలా కొట్లాడుతాం భూములను ఎవరు నిషేధిత జాబితాలో పెట్టమన్నారో విచారణ జరగాలి. తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం నిషేధిత జాబితాను సీక్రెట్‌గా ఎందుకు ఉంచుతున్నారు వెబ్‌సైట్‌లో జాబితా ను ఎందుకు బ్లాక్ చేశారు?ప్రభుత్వం వెంటనే ఈ వ్యవహారంపై శ్వేతపత్రం విడుదల చేయాలి ప్రజల భూములతో చెలగాటమాడుతూ వారిని నిద్ర లేకుండా చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ముఖ్యమంత్రి తక్షణమే బర్తరఫ్ చేయాలి.

# అందోల్--జోగిపేటలో ఘనంగా వన మహోత్సవం

● ఆర్చీ వద్ద 100 అడుగుల మేర అందమైన మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు





**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 25 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్--జోగిపేట మున్సిపల్ కమాన్ (ఆర్చీ) వద్ద వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్చీ పరిసరాల్లో 50o50 కలిపి సుమారు 100 అడుగుల మేర అందమైన చెట్లను నాటారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఆర్చీ పరిసరాల్లో నాటిన చెట్లు పెరిగి పెద్దవైతే అందోల్--జోగిపేటకు వచ్చే ప్రజలకు, పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు పట్టణం మరింత అందంగా కనిపిస్తుందని తెలిపారు. నాటిన మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), మున్సిపల్ కమిషనర్ తిరుపతి, టీపీవో, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి, మాజీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంత్రి వ్యక్తిగత పీఏ హనుమాన్లు, ఆర్అండ్‌బీ డీఈ రవీందర్, మున్సిపల్ అధికారులు, నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రాంతాలలో కాలుష్య నివారణకు మొక్కలు నాటాలి

● మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహమ్మద్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 25 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** దుండిగల్ వేస్ట్ టు ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో మొక్కలు నాటిన మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అన్నారు పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనాన్ని పెంపొందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఫైజాన్ అహ్మద్, పేరుకొన్నారుదుండిగల్ వేస్ట్ టు ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాంగణంలో పరిశ్రమల శాఖ ఫ్యాక్టరీల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతాలలో కాలుష్య నివారణకు ప్రణాళికాబద్ధంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని,నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించేలా చర్యలు తీసు కోవాలని సూచించారుపర్యావరణ సమతుల్యత కోసం పరిశ్రమల యాజమాన్యాలు కూడా సామాజిక బాధ్యతగా సీఎస్ఆర్ వనమహోత్సవం లాంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో డి. వినయ్ కుమార్ జాయింట్ డైరెక్టర్/జనరల్ మేనేజర్,పరిశ్రమల శాఖ,మనోహార్ రెడ్డి డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పరిశ్రమల శాఖ, వీరితో పాటు దుండిగల్ వేస్ట్ టు ఎనర్జీ సంస్థ ప్రతినిధులు రమేష్, గోపినాథ్,సిబ్బంది ఇతర ప్రభుత్వ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పచ్చదనం పెంపొందించడమే వన మహోత్సవం ప్రధాన లక్ష్యం






**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 25( పోసానిపేట్ ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్ మండల్ పోసానిపెట్ గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. "మన భూమి--మన బాధ్యత" అనే నినాదంతో గ్రామంలో పచ్చదనం పెంపొందించాలనే లక్ష్యంతో పలు ప్రాంతాల్లో ప్రజాప్రతి నిధులు, గ్రామస్తులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపాల్, ఉపసర్పంచ్ రాములు, వార్డు సభ్యులు వెంకటేశం, అశోక్, మధు, అలవేణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి షాజహాన్, ఫీల్డ్ అసిస్టెంట్‌తో పాటు గ్రామస్తులు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను కాపాడి, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు గ్రామస్తులు సహకరించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు





**ప్రజావాణి ఆగస్టు 25** హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ ప్రణవ్ తోనే సాధ్యం గంద్రపల్లి గూడూరు గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ మరియు బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న సంక్షేమ పదాకాలకు ఆకర్షితులై జమ్మికుంట మండలం గంద్రపల్లి గ్రామం నుండి గ్రామ ఉపసర్పంచ్ జిలేందర్ 50 మంది కార్యకర్తలు కమలాపూర్ మండలం గూడూరు నుండి బిజెపి బిఆర్ఎస్ నాయకులు మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇల్లు నూతన రేషన్ కార్డులు సన్న బియ్యం రైతు భరోసా సన్నవాళ్లకు బోనస్ లాంటి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామని వాటితో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తామని పేర్కొన్నారు

# గాగిల్లాపూర్ లో ఘనంగా వనమహోత్సవం



**మద్దూరు ఆగస్టు 25,ప్రజా వాణి,** సిద్ధిపేట జిల్లా మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో కలెక్టర్ ఆదేశానుసారం గ్రామ సర్పంచ్ ఇట్టబోయిన కనక చంద్రం ఆధ్వర్యంలో మెగా ప్లాంటేషన్, వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.చెట్లను పెంచుదాం భవిష్యత్తును కాపాడుదాంఅనే నినాదంతో మొక్కలను ఇంటింటికి పంపిణీ చేశారు. దానితోపాటు స్మశాన వాటిక దగ్గర మొక్కలు నాటారు. ఈరోజు డ్రై డే కార్యక్రమాన్ని కూడా కొనసాగిస్తూ ఇంటింటికి తిరిగి మురికి నీరు నిలువ లేకుండా ఉంచుకోవాలని పలు సూచనలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విబి జి రాంజీ టెక్నికల్ అసిస్టెంట్ రమేష్ కార్యదర్శి రజియా వార్డు సభ్యులు ఏలూరి శివ అంగన్వాడీ టీచర్స్ దాసరి చంద్రకళ, గుడిసె అరుణ, ఏఎన్ఎం నిర్మల, ఫీల్డ్ అసిస్టెంట్, శ్రీలత సిద్ధులు ఆశా వర్కర్ బాబాయి, చింతల శ్రీనివాస్, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# లింగాపురం గ్రామంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**చెన్నారావుపేట ఆగస్టు 25 ప్రజావాణి** మండల పరిధిలోని లింగాపురం గ్రామంలో నూతనంగా మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పురం అనిత రాంబాబు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ రషీద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఉప సర్పంచ్ గోపతి అవంతి, పంచాయతీ కార్యదర్శి అనిత, జిపిఓ రవీందర్, హాజరై అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ బాబు, తాళపెల్లి స్వామి, ఓరుగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# దొండపాడులో ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం

● ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి: సర్పంచ్ చెన్నకేశ వెంకయ్య యాదవ్

● పాల్గొన్న పంచాయతీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు



**చింతలపాడు, ఆగస్టు 25: ( ప్రజావాణి )** మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారానే ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణం సాధ్యమవుతుందని దొండపాడు గ్రామ సర్పంచ్ చెన్నకేశ వెంకయ్య యాదవ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆయన స్వయంగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ పరిసరాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామస్థులందరూ తమ ఇంటి ఆవరణలో తప్పనిసరిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సైదులు, ఏపీఎం శాశయ్య, వార్డు సభ్యులు జోజప్ప, శేఖర్, పంచాయతీ సిబ్బంది గోపి, వీరరాజులతో పాటు గ్రామ పెద్ద గోపాలరావు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హుజురాబాద్ మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించండి

- మంత్రి పొన్నం ను కలిసి వినతి పత్రం అందజేసిన ఇంచార్జ్ ప్రణవ్ మున్సిపల్ పాలకవర్గం
- సానుకూలంగా స్పందించిన మంత్రి




**ప్రజావాణి ఆగస్టు 25** హుజురాబాద్ మునిసిపల్ అభివృద్ధికి కేటాయించాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వో డితల ప్రణవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ కౌన్సిలర్ మంగళవారం రోజున సైదాపూర్ మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు సానుకూలంగా స్పందించి మంత్రి తప్పకుండా నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ సుహాసిని వైస్ చైర్ పర్సన్ అంజలి కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గుడిమల్కాపురంలో ఘనంగా వనమహోత్సవం

- పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: సర్పంచ్ పోలినేడి నర్సమ్మ



**చింతలపాలెం ఆగస్టు 25 ( ప్రజావాణి )**మండలపరిధిలో గుడిమల్కాపురం గ్రామంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని స్థానిక సర్పంచ్ పోలినేడి నర్సమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ అధ్యక్షతన వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారుఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పోలినేడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ మేడిశెట్టి నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి అనితకుమారి, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బందితో పాటు బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామచంద్రాపురం గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమం

**హుజూర్నగర్ ఆగస్టు 25 (ప్రజావాణి)** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ మఠంపల్లి మండలంలోని రామచంద్రపురం గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లక్ష్మీపార్వతి, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరావు, సీనియర్ మేట్ రూపావత్ రమేష్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, వాచర్లు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.




# పులిచింతల జెన్‌కో వద్ద ఉద్రిక్తత: 13వ రోజుకు చేరిన ఆమరణ దీక్ష.. క్షీణిస్తున్న ఉద్యోగుల ఆరోగ్యం

- ఒకరి షుగర్ లెవెల్ 46 ఎం జి / డిఎల్ కు పడిపోవడంతో తీవ్ర ఆందోళన
- వెంటనే ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల డిమాండ్

**చింతలపాలెం ఆగస్టు 25 ( ప్రజావాణి ):**పులిచింతల జెన్‌కో ప్రాజెక్టు వద్ద కాంట్రాక్ట్ ఉద్యోగులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష మంగళవారం నాటికి 13వ రోజుకు చేరుకుంది. దీక్ష సుదీర్ఘంగా కొనసాగుతుండటంతో ఉద్యోగుల ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా విషమిస్తోంది.?తాజాగా వైద్యులు నిర్వహించిన రక్త పరీక్షల్లో దీక్ష చేస్తున్న ఒక ఉద్యోగి రాండమ్ బ్లడ్ షుగర్ ఆర్ బి ఎస్ స్థాయి ప్రమాదకరంగా 46 ఎంజి/ డి ఎల్ కు పడిపోయినట్లు వైద్య నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. షుగర్ లెవెల్స్ ఇంతలా పడిపోవడంతో ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తోటి కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని, ఉద్యోగుల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఎమ్మార్పీఎస్ ఇనుగుర్తి పట్టణ కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా మల్లెపాక రమేష్



**ప్రజావాణి, ఇనుగుర్తి:**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఇనుగుర్తి మండల ఇన్చార్జి చెడుపాక యాకన్న ఆధ్వర్యంలో ఇనుగుర్తి పట్టణ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యాకన్న తెలిపారు. ఇనుగుర్తి పట్టణ కమిటీ అధ్యక్షులుగా మల్లెపాక రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు.అధికార ప్రతినిధి గా బూర రాజేష్(చిన్ని),ప్రధాన కార్యదర్శి తమ్మడపల్లి సురేష్, పసునూరి జంపయ్య,ఉపాధ్యక్షులు దేవులపల్లి సునీల్, గుజ్జునూరి మణిరత్నం,గుజ్జునూరి శ్రీకాంత్,కోశాధికారి గబ్బెట సురేష్ లను ఎంపిక చేశారు ఎంపిక చేశారు.కార్యదర్శులు దేవులపల్లి మధు,తమ్మడపల్లి భరత్,ఈసంపల్లి సంపత్(ఆటో),గుజ్జునూరి జంపయ్య, సహాయకార్యదర్శులు కూరేళ్ళి నాగరాజు,ఈసంపల్లి సంపత్,తమ్మడపల్లి రాజు,తూళ్ళ యాకయ్య,పులి లక్ష్మణ్,కార్యవర్గ సభ్యులు తమ్మడపల్లి యేసులను లను ఎన్నుకున్నట్లు ఇన్చార్జి యాకన్న తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు బాధ్యత ఇచ్చిన గ్రామస్తులకు కార్యకర్తలకు సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మాదిగ హక్కులకోసం పోరాడుతానని నా కులాన్ని జాతిని కాపాడుకుంటానని, మా హక్కులకోసం పోరాడుతనని తెలిపారు.ఈ కార్యక్రమంలో బూర రజనీకాంత్,పడాల కుమార్ మంకాళి రామ్ సలీం తమ్మడపల్లి అశోక్ సాగర్, గుజ్జునూరి ప్రసాద్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో ఘనంగా కోలిపాక శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

- జన్మదినం సందర్భంగా 100 మంది యువత రక్తదానం




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 25**ఎమ్మెల్యేగా గెలిపిస్తే పెద్దపల్లి అభివృద్ధికి ప్రాధాన్యత: కోలిపాక శ్రీనివాస్ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలిపాక శ్రీనివాస్ 38వ జన్మదిన వేడుకలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని యువత వైశ్య భవన్‌లో యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్‌తో పాటు ప్రత్యేకంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో సుమారు 80 నుంచి 100 మంది యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసి, రక్తం అవసరమైన వారికి ఆపద్బాంధవులుగా నిలిచారు.జన్మదిన వేడుకలను విజయవంతంగా నిర్వహించిన యువతను అనంతరం కోలిపాక శ్రీనివాస్ శాలువాలతో సన్మానించి, షీల్డులు, బహుమతులు అందజేశారు. తన జన్మదినాన్ని సేవా కార్యక్రమంతో నిర్వహించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కోలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.. తన 38వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన జిల్లా ప్రజలకు, యువతకు, అభిమానులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. తనపై చూపిస్తున్న అభిమానానికి రాబోయే రోజుల్లో ప్రజాసేవ ద్వారా రుణం తీర్చుకుంటానని అన్నారు.రాబోయే ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. గతంలో వివిధ రాజకీయ పదవులు నిర్వహిస్తూ, పలు పార్టీలలో పనిచేసి ప్రజలకు తనవంతు సేవలు అందించానని పేర్కొన్నారు.బీసీ నాయకుడిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. ప్రతి గ్రామాన్ని గుడిసెలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని, పేదింటి ఆడపిల్లల వివాహాలకు పెద్దన్నగా అండగా నిలిచి ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా కృషి చేస్తానన్నారు.పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపడమే తన లక్ష్యమని కోలిపాక శ్రీనివాస్ తెలిపారు. తన జన్మదిన వేడుకల్లో పాల్గొని, రక్తదానం చేసి అభిమానాన్ని చాటిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలు తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించి గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మండల ఎమ్మార్పీఎస్,యం.ఎస్.పి నూతన కమిటిల ఎన్నిక

- పాల్గొన్న ఎంఆర్పిఎస్ జిల్లా ఇన్చార్జ్ కందగట్ల విజయ్ మాదిగ, మాజీ అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, తూరుగంటి అంజయ్య మాదిగ
- మందకృష్ణ మాదిగ ఆదేశాల ప్రకారం కమిటీలు ప్రకటన
- ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా నారపోగు జానీ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షులుగా ఎండ్రాతి నాగరాజు మాదిగలు ఎన్నిక




**ముదిగొండ ఆగస్టు 25 ప్రజావాణి ప్రతినిధి**ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ వ్యవస్థాపక నాయకుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం ముదిగొండ మండల కేంద్రంలోని నవతేజ ఫంక్షన్ హాల్‌లో మండల శాఖల ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా ముత్తారం గ్రామానికి చెందిన నారపొంగు జానీ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా ముదిగొండ గ్రామానికి చెందిన యాంద్రాతి నాగరాజు మాదిగ ఎన్నికయ్యారు.ముందుగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల ఇన్‌చార్జ్ లంజపల్లి భద్రం మాదిగ అధ్యక్షతన, కో ఇంచార్జ్ పడిశాల నాగేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు బొడ్డు అనిల్ మాదిగ సహకారంతో జరిగిన సమావేశానికి జిల్లా ఇన్‌చార్జ్ కందగట్ల విజయ్ మాదిగ,మాజీ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు తూరిగంటి అంజయ్య మాదిగ జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మండల పరిధిలోని గ్రామాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పాల్గొని మండల అధ్యక్షుడిని ఎన్నుకున్నారు.అధ్యక్ష పదవికి పోటీ చేసిన నలుగురిలో నారపొంగు జానీ మాదిగ ను ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు ఎన్నుకోవడం జరిగింది ఎంఎస్పీ గ్రామ అధ్యక్షులు యాంద్రాతి నాగరాజు మాదిగ ను ఎన్నుకున్నారు.దీంతో ముత్తారం గ్రామానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్ష పదవి, ముదిగొండ గ్రామానికి ఎంఎస్పీ మండల అధ్యక్ష పదవి దక్కడంతో ఆయా గ్రామాల్లో నూతన ఉత్సాహం నెలకొంది.ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధిగా కట్టకూరి నాగరాజు మాదిగ, ఎంఎస్పీ అధికార ప్రతినిధిగా యాంద్రాతి గోపాలరావు మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ప్రధాన కార్యదర్శులుగా దుబ్బాకుల కృష్ణ, నూకపొంగు వినోద్, ఉపాధ్యక్షులుగా మద్రి గోపాలకృష్ణ, బొడ్డు నాగరాజు, రాము, కోశాధికారిగా సంద్ర నాగరాజు, కార్యదర్శులుగా నారపొంగు వాసు, ఊటుకూరి లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా జిల్లా విజయ్ రాజును ఎన్నుకున్నారు.కార్యక్రమంలో, సీనియర్ నాయకులు గూడూరు వీరస్వామి మాదిగ, కొలికపొంగు వెంకటరావు మాదిగ, పులిపాటి ప్రకాష్ మాదిగ, ఇరుకు రమేష్ మాదిగ, ఊటుకూరి నాగేశ్వరరావు మాదిగ, లంజపల్లి వెంకటేశ్వర్లు మాదిగ, నారపొంగు కిరణ్ మాదిగ, బొడ్డు వెంకటేశ్వర్లు మాదిగ,తో పాటు మండలంలోని వివిధ గ్రామాల అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, మాదిగలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నిక అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నారపోగు జానీ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల ప్రకారం నన్ను ఎన్నుకోబడిన గ్రామ అధ్యక్షులకు జిల్లా ఇన్చార్జి లకు ఎన్నికకు వచ్చిన మాజీ జిల్లా అధ్యక్షులకు ధన్యవాదాలు తెలియజేశారు నాపై పెట్టిన నమ్మకాన్ని జాతి పట్ల మందకృష్ణ మాదిగ గారు తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా కృషి చేస్తానని ఆయన అన్నారు

# ఆర్ఐ పంచనామాపై అనుమానాలు.. పేర్లు ఒకరివి, సంతకాలు మరొకరివి!

- తప్పుడు పంచనామాతో భూ బదలాయింపు జరిగిందని బాధితుల ఆరోపణ
- ఇద్దరు కుమారులు ఉన్నా ఒక్కరి పేరుపైనే విరాసత్.. రెవెన్యూ అధికారుల తీరుపై ఆవేదన



**షాద్ నగర్ ప్రజావాణి ఆగస్టు 25** నియోజకవర్గంలోని ఫరూక్‌నగర్ రెవిన్యూ శాఖలో నిర్వహించిన పంచనామా నివేదికపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తప్పుడు పంచనామా ఆధారంగా తమ కుటుంబానికి చెందిన భూమిని ఒకరి పేరుపై విరాసత్ చేశారని ఫరూక్‌నగర్ మండలం దేవుని బండ తండాకు చెందిన బాధితులు ఆరోపిస్తున్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా పొందిన పత్రాల్లో పంచనామాలో పేర్లు ఒకరివి, సంతకాలు మరొకరివిగా ఉన్నట్లు కనిపిస్తోందని వారు పేర్కొంటున్నారు.బాధితుల వివరాల ప్రకారం.. దేవుని బండ తండాకు చెందిన కాట్రావత్ రామ్‌సింగ్ 19-09-2024న మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు కాట్రావత్ చందర్, కాట్రావత్ సురేష్ ఉన్నారు. తండ్రి మరణం అనంతరం వారసత్వ భూమికి సంబంధించి విరాసత్ ప్రక్రియ చేపట్టిన సమయంలో, పెద్ద కుమారుడు చందర్‌కు సమాచారం ఇవ్వకుండానే చిన్న కుమారుడు సురేష్ పేరుతో పంచనామా నిర్వహించినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.చట్ట ప్రకారం వారసుల వివరాలు పంచనామాలో నమోదు చేయాల్సి ఉండగా, పెద్ద కుమారుడు చందర్ పేరు లేకుండానే నివేదిక రూపొందించినట్లు వారు చెబుతున్నారు. ఈ పంచనామా ఆధారంగా సర్వే నంబర్ 202లోని 20 గుంటల భూమిని చిన్న కుమారుడు సురేష్ పేరుపై విరాసత్ చేసినట్లు పేర్కొన్నారు.అయితే సమాచార హక్కు చట్టం ద్వారా పొందిన పత్రాలను పరిశీలించగా పంచనామాలో ఉన్న పేర్లు, సంతకాలకు సంబంధించి అనుమానాలు తలెత్తుతున్నాయని బాధితులు తెలిపారు. పంచనామా పత్రంలో ఒకరి పేర్లు ఉండగా, సంతకాలు మరొకరికి చెందినవిగా ఉన్నాయని వారు ఆరోపిస్తున్నారు. దీంతో ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని బాధితులు కోరుతున్నారు.మరోవైపు, పంచనామా ఫారంలో నందిగామ మండలానికి సంబంధించిన ఫారాన్ని ఉపయోగించి ఫరూక్‌నగర్ మండలం దేవుని బండ తండాకు సంబంధించిన వివరాలను నమోదు చేసినట్లు బాధితులు చెబుతున్నారు. దేవుని బండ తండా నందిగామ మండల పరిధిలో లేదని, అది ఫరూక్‌నగర్ మండలంలోనే ఉందని వారు పేర్కొంటున్నారు.రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ తమకు న్యాయం జరగడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచనామా ప్రక్రియ, భూ విరాసత్‌పై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనల ప్రకారం తమకు న్యాయం చేయాలని వారు ఉన్నతాధికారులను కోరుతున్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత రెవెన్యూ అధికారుల వివరణ వెలువడాల్సి ఉంది.

# స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి: మండల స్పెషల్ ఆఫీసర్ బాలాజీ నాయక్



**చెన్నారావుపేట ఆగస్టు 25 ప్రజావాణి** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చెన్నారావుపేట మండల కేంద్రంలో తహసీల్దార్ మహమ్మద్ అబిద్ అలీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నూతన స్మార్ట్ కార్డులను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ బాలాజీ నాయక్ పిలుపునిచ్చారు. గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి నేతృత్వంలో రేషన్ కార్డుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో వెంకట సాయి శివానంద్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, సొసైటీ చైర్మన్ భూక్యా గోపాల్ నాయక్ హాజరై లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలందరికీ సన్నబియ్యంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను డిజిటల్ రూపంలో అత్యంత పారదర్శకంగా, సులభంగా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. అర్హత ఉండి కార్డులు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కార్డులు మంజూరు చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్ లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# “తక్కువ నీరు -- తక్కువ పెట్టుబడి -- స్థిరమైన ఆదాయం”

- వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన
- తక్కువ నీరు- తక్కువ పెట్టుబడి’ స్థిరమైన ఆదాయం
- జిల్లా వ్యవసాయ అధికారి స్వర్ణ విజయ్ చంద్ర, వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు లు






**గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 25. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలో “తక్కువ నీరు – – తక్కువ పెట్టుబడి -- స్థిరమైన ఆదాయం” అనే నినాదంతో రైతులకు వ్యవసాయ సాంకేతికత, పంటల వైవిధ్యం అలాగే తక్కువ నీటితో సాగు చేసే పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి స్వర్ణ విజయ్ చంద్ర, వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ..ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటి అవసరం ఉన్న పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అధిక నీరు, అధిక పెట్టుబడి అవసరమయ్యే పంటలపై పూర్తిగా ఆధారపడకుండా కంది, పెసర, మినుము, అలసంద, చిరుధాన్యాలు, నూనెగింజలు వంటి పంటలను పంటల వైవిధ్యంలో భాగంగా సాగు చేయాలని సూచించారు. తక్కువ నీరు – తక్కువ పెట్టుబడి -- స్థిరమైన ఆదాయంలక్ష్యంగా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను పాటించడం, అందుబాటు లో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం, సరైన పంటను సరైన సమయంలో ఎంచుకోవడం ద్వారా రైతులు వాతావరణ ప్రతికూలతలను అధిగమించి స్థిరమైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల సూచనలు తీసుకొని, పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తూ, సుస్థిర వ్యవసాయం వైపు అడుగులు వేయాలని జిల్లా వ్యవసాయ అధికారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం బొద్దుగొండ రైతువేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ కృష్ణ , రమేష్ , వెంకన్న ,ఏఈఓ లు, రైతులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నాయక్



**గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 25. (మన సమగ్ర ప్రజావాణి):–** మహబూబాబాద్ జిల్లా, ఇటీవల నూతనంగా గూడూరు మండల ఎంపీడీఓ గా బాధ్యతలు చేపట్టిన, తుంగతుర్తి వెంకట లక్ష్మీ నరసింహ శాస్త్రి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ బాలాజీ నాయక్. ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు గౌడ్, మండల సీనియర్ నాయకులు పూజారి శంకర్ గౌడ్, వాసం వీరస్వామి, గాజులగట్టు సర్పంచ్ బట్టు మౌనిక సుధీర్, బొల్లెపల్లి సర్పంచ్ మహేష్, అప్పరాజ్ పల్లి సర్పంచ్ భరత్, పొనుగోడు సర్పంచ్ మమత భాస్కర్, అయోధ్యాపురం సర్పంచ్ భూక్య సుహాసిని అభిరామ్ నాయక్, హనుమాన్ తండ సర్పంచ్ అజ్మీర రమేష్, చిన్న ఎల్లాపురం సర్పంచ్ నీల బాలు నాయక్, జంగు తండ సర్పంచ్ బానోత్ రవి, మదనాపురం సర్పంచ్ పద్మ శక్రు, మూడు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సింబయాసిస్ యూనివర్సిటీ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

- ప్రజావాణిలో మొదళ్లగూడ గ్రామస్తుల ఫిర్యాదు



**షాద్ నగర్ ప్రజావాణి ఆగస్టు 25:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలం మొదళ్లగూడ గ్రామ పరిధిలో సింబయాసిస్ యూనివర్సిటీ చేపడుతున్న నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.సోమవారం నందిగామ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. యూనివర్సిటీ నిర్మాణాలకు తప్పుడు అనుమతులు పొందినట్లు ఆరోపించిన వారు, గత కొన్ని నెలలుగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు, పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని, నిబంధనల ఉల్లంఘనలు ఉన్నట్లు తేలితే నిర్మాణ పనులను వెంటనే నిలిపివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సింబయాసిస్ సొసైటీకి సంబంధించిన నిర్మాణాలపై గతంలోనూ పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఫిర్యాదులు అందినప్పటికీ నిర్మాణ పనులు కొనసాగుతుండటంపై అధికారులు స్పందించాలని వారు కోరారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలు నిజమని తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శేఖర్ రెడ్డి, జంగయ్య, నరసింహ, యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండగ పేరుతో ఓ గ్రామంలో మానవత్వం మంట కలిసిన దుస్థితి

- పవిత్రమైన చెన్నకేశవ స్వామి గుడి ఆవరణలో అపచారం
- పవిత్రమైన దేవాలయం ముందు జీవరాసుల రక్తంతో తడిసి ముద్దయిన గుడి ప్రాంతం
- ఇదేంటని ఆరా తీస్తే ఆనవాయితీగా వస్తుంది తరతరాల నుంచి ఇదే జరుగుతుంది అంటూ హేళన
- ఈ ఘోరమైన దుస్థితికి కారకులు ఎవరు దీని బాధ్యులెవరు
- గుడి ఆవరణ అపవిత్రం కా కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారా



**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :** బోనాల పండుగ పేరుతో ఒక గ్రామంలో జరిగిన ఘోర అపరాధం శివాలయం చెన్నకేశవ స్వామి గుడి ఆవరణ ప్రాంతం రక్తంతో తడిసి ముద్దయింది సంప్రదాయం మా హిందూయిజం దేవుళ్లకు పూజలు చేస్తాం కొబ్బరికాయలు కొడతాం పవిత్రంగా ఉంటం అంటూ అమ్మవారికి బోనాలు సమర్పించే సమయంలో మొక్కుబడిగా భక్తులు తమ వంతుగా కొందరు కోళ్లను బలిస్తే కొందరు మేకపోతులను బలిస్తారు ఈ ప్రాంతం పోచమ్మ గుడికి ఆవరణలో ఎదురుగా శ్రీ శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం మరియు శివాలయం ఉందనే ధ్యాస కూడా మరిచి పవిత్రమైన గుడి స్థలాలను అపవిత్రం చేసి పోచమ్మ తల్లికి మొక్కులు తీర్చుకుంటే ఫలితం అందుతుందా ?.. అన్ని వందల జీవరాసుల ప్రాణాలు కొట్టుమిట్టాడుతుంటే గుడిలో ఉన్న ఆ చెన్నకేశవస్వామి శివాలయం లో ఉన్న ఆ పరమశివుడు ప్రజలను ఆశీర్వదిస్తారా కోళ్ల రక్తంతో తడిసిన గుడి ముఖ ద్వారం మొక్కుబడి పేరుతో అమ్మవారిని సమతృప్తిపరిచి మిగతా పవిత్రమైన దేవుని గుడులను అపవిత్రం చేస్తే మీ మొక్కులు తీరుతాయా ?..సమాజం ఎటు పోతుంది కనీసం ఒక్కరు కూడా ఇదేంటని ఆలోచించని దుస్థితి ఇదేనా సమాజానికి హిందూ సాంప్రదాయ పద్ధతులు అంటూ ప్రశ్న?.. అమ్మవారికి మొక్కులు తీర్చే సమయంలో జీవరాశులను బలిస్తారని ముందే తెలుసు మరి ఆ సమయంలో రక్తము అక్కడ ఉన్న పవిత్రమైన గుళ్ళ ఆవరణలో పడుతుందని తెలుసు మరి అపవిత్రం కాకుండా ఆ గుడి ఆవరణలో పడకుండా చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించింది ఎవరు ఆ గ్రామంలోని గ్రామ పెద్దలు గ్రామ అధికారులు పవిత్రమైన చెన్నకేశవ స్వామి గుడి శివాలయం గుడి ఆవరణ ప్రాంతాలు అపవిత్రం కాకుండా ముందు చర్యలు ఎందుకు తీసుకోలేకపోయారు అంటూ ప్రశ్న....

# ప్రజలకు సూచనలు ఇచ్చే మైకులే పనిచేయని వైనం..

- మైకులు ఉన్నా.. ప్రజలకు వినిపించని పోలీసుల హెచ్చరికలు



**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 25 (జోగిపేట్ ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** “ప్రజలకు అత్యవసర సూచనలు, హెచ్చరికలు అందించేందుకు పోలీసులు ఏర్పాటు చేసిన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ మైక్‌లు పనిచేయకపోవడం చర్చనీయాంశంగా మారింది.”ప్రజలకు ట్రాఫిక్, భద్రత, అత్యవసర పరిస్థితుల్లో సూచనలు అందించేందుకు పోలీసులు ఏర్పాటు చేసిన మైకులు పనిచేయకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జోగిపేటలో ఏర్పాటు చేసిన మైకులు, స్పీకర్లు ప్రస్తుతం నిరుపయోగంగా కనిపిస్తున్నాయని వారు పేర్కొంటున్నారు. ప్రజలకు అవగాహన కల్పించాల్సిన పబ్లిక్ అడ్రస్ వ్యవస్థే పనిచేయకపోతే అత్యవసర సమయంలో పోలీసుల సూచనలు ప్రజలకు ఎలా చేరుతాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జోగిపేట పోలీస్ స్టేషన్ అధికారులు స్పందించి పనిచేయని మైకులను వెంటనే పరిశీలించి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. “ప్రజలకు సూచనలు ఇచ్చే మైకులు.. మూగబోయాయా?” అనే ప్రశ్న స్థానికుల్లో వ్యక్తమవుతోంది.

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు...

- బెల్టు షాపులకు పోటీగా కిరాణం షాపులు.
- మద్యానికి బానిస లవుతున్న గ్రామ యువత.
- ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగిస్తున్న మద్యం వ్యాపారులు.
- పట్టించుకోని పోలిసులు ఆప్కారి శాఖ అధికారులు...!







**ఆగస్టు 25 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**పల్లెల్లో మద్యం ఏరులై పారుతోంది. ఏ పల్లెను వెళ్లినా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా దర్శన మిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల మద్యం మాఫియా గల్లీకో బెల్టు షాపు ఏర్పాటు చేస్తూ అందిన కాడికికల్ల దండు కుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా భువనగిరి నియోజకవర్గాలలోని మండల కేంద్రాలతో పాటు గ్రామాలలో విచ్చలవిడిగా బెల్టు షాపులను నిర్వ హిస్తున్నారు. అక్రమ బెల్ట్ షాపులు రాజ్యమేలు తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బెల్ట్ షాపులకు పోటీగా.. కిరాణం దుకాణాలు...

గ్రామాలలో నిత్యావసర వస్తువుల కొనుగోలు కోసం కిరాణా షాపులు పదుల సంఖ్యలో ఉంటాయి. గతంలో అక్రమ బెల్ట్ షాపులు అరకొర ఉండేవి. ప్రస్తుతం పెరుగుతున్న జనాభా కనుగూనంగా వివిధ రకాల దుకాణాలు వెలుస్తుండగా మద్యం సేవించడానికి పెద్దలకు దీటుగా యువత అల వాటు పడడంతో గ్రామా లలో కిరణా కొట్లకు మించి బెల్ట్ షాపులు వెలు స్తున్నాయి. ప్రతిరోజు తెల్ల వారకముందే వాటిని తెరిచి అర్ధరాత్రి వరకు ఎలాంటి నియంత్రణ లేకుండా నిర్వ హిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కొందరు మద్యానికి బానిస అయిన వారు చాయికి బదులు వేకువ జామునే మద్యం సేవిస్తున్నారు. దీంతో పల్లెటూరి వాతావరణం సైతం దెబ్బతింటుందని ప్రజలు వాపోతున్నారు.

యువత మద్యానికి బానిసై...

గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం అందుబాటులో ఉండడంతో మద్యానికి బానిస అయిన వారితో పాటు యువత సైతం మద్యానికి ఆకర్షితు లవుతూ క్రమంగా బానిస అవుతున్నారు. రోజువారి కూలీలు , నిరుపేద కుటుంబాలకు చెందిన పెద్దలు బానిసలుగా మారి అధికంగా మద్యం సేవిస్తూ తమ ఆరోగ్యాలు చెడి పోవడంతో పాటు జేబు లను గుల్ల చేసుకుంటూ అప్పుల పాలవు తున్నారు. మద్యం సేవించిన మందు బాబు లను చూసి రోడ్లపై ఒంటరి మహిళలు , యువతులు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నారులు , విద్యార్థినీ , విద్యార్థులు కూడా ఈ పరిస్థితుల కారణంగా తమ పనుల కోసం వెళ్లేందుకు సైతం జంకు తున్నారు. అక్రమ మద్యం అతిగా మద్యం సేవిస్తూ రాత్రి వేళల్లో గొడవలు గందరగోళ పరిస్థితిలు ఏర్పడుతున్నాయని పలు గ్రామాలలోని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవ హరిస్తున్నారన్న విమర్శలు గట్టిగా విని పిస్తున్నాయి. ఇప్పటికైనా పోలీస్ శాఖ , అబ్కారీ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి గ్రామాలలో కొనసాగుతున్న అక్రమ మద్యం దందాను అరి కట్టాలని..అక్రమంగా వెలిసిన దుకాణాలను తక్షణమే సీజ్ చేసి నిర్వా హకుల పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగిస్తున్న ఈ అక్రమ వ్యాపారం పై అధికారులు వెంటనే స్పందించాలని భువనగిరి నియోజకవర్గ ప్రజలు మహిళలు కోరుతున్నారు.

# హరిత హారానికి తోడైన ప్రజా చైతన్యం

- జోజిపేట నారాయణ తండాలో ఊపందుకున్న వనమహోత్సవం
- మొక్కలు నాటిన అధికారులు, ప్రజాప్రతినిధులు
- భావితరాలకు పచ్చని కానుక ఇవ్వాలని పిలుపు






**చెన్నారావుపేట ఆగస్టు 25 ప్రజావాణి** మొక్కల పెంపకంతోనే కాలుష్య రహిత సమాజం సాధ్యమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలాజీ నాయక్, ఎంపీడీవో వెంకట సాయి శివానంద్ పిలుపు నిచ్చారు.మంగళవారం మండల పరిధిలోని జోజిపేట నారాయణ తండా గ్రామంలో వారి ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామంలోని పలు ప్రభుత్వ ప్రాంగణాలు, రహదారులకు ఇరువైపులా అధికారులు, ప్రజాప్రతినిధులు స్థానికులతో కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... కేవలం మొక్కలు నాటడమే కాకుండా, అవి వృక్షాలుగా మారే వరకు దత్తత తీసుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పచ్చదనాన్ని పెంపొందించి భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కానుకగా అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో, పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వీఓలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

- శివరంజని, తూనికలు కొలతల జిల్లా అధికారి, మండల ప్రత్యేకాధికారి , ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 25:** పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తూనికల కొలతల జిల్లా అధికారి, నంగునూరు మండల ప్రత్యేకాధికారి శివరంజని, ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, పీఏసీఏస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని వెంకటాపూర్, మైసంపల్లి గ్రామాల్లో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచులు సోమిరెడ్డి నరేశ్ రెడ్డి, సంతోష్ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శివరంజని, దేవులపల్లి యాదగిరి, మహిపాల్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత కూడా ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మొక్కలను ప్రతి ఇంటికి కనీసం పది చొప్పున అందించి, వాటిని నాటి సంరక్షించేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటే సమయంలో విద్యుత్ తీగల కింద మొక్కలు నాటకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. భవిష్యత్‌లో చెట్ల పెరుగుదల వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అడవులు అంతరించి పోవడం, పచ్చదనం తగ్గిపోవడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని చెప్పారు. దీనివల్ల వర్షపాతం ప్రభావితం అవుతోందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలను నాటి వాటిని చిన్నారుల మాదిరిగా సంరక్షించాలని పిలుపునిచ్చారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు, ఎంపీఓ కనకరాజు, ఏపీఓ రాజబాబు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బుధవారం, ఆగస్టు 26, 2026
ప్రజావాణి తెలుగు దినపత్రిక
13

# వంగిన విద్యుత్ స్తంభాలతో ప్రమాదం.. అధికారులు స్పందించరా?

● చింతల్లపల్లెకు విద్యుత్ సరఫరా నిలిచిపోయే ప్రమాదం



**తంగళ్ళపల్లి ప్రజావాణి ఆగస్టు 25** కాస్బెకట్కూర్ పరిధిలోని చింతల్లపల్లె గ్రామానికి విద్యుత్ సరఫరా చేసే లైన్ సాయి చెరువు మధ్య నుంచి వెళ్తోంది. చెరువులో మట్టి తీయడంతో అక్కడ ఏర్పాటు చేసిన మూడు విద్యుత్ స్తంభాలు ఒకవైపు వంగిపోయాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా వంగిపోయిన విషయాన్ని గ్రామస్తులు ఇప్పటికే సంబంధిత విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. స్తంభాలు మరింత వంగి విరిగిపోతే చింతల్లపల్లె గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయే అవకాశం ఉందని చెబుతున్నారు. అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను పరిశీలించి, వెంటనే మరమ్మతులు చేపట్టి పటిష్టమైన స్తంభాలను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. విద్యుత్ ప్రమాదం జరిగేలోపు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ములుగు ఏజెన్సీలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు: అడ్డుకోవాలని ప్రజల డిమాండ్!



**వెంకటాపురం-నూగూరు, ఆగస్టు 25 (ప్రజావాణి):** ములుగు జిల్లా ఏజెన్సీ పరిధిలోని వెంకటాపురం, వాజేడు మండలాల సరిహద్దుల్లో ఉన్న వీరభద్రపురం సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ మైనింగ్ సాగిస్తున్నారని స్థానిక ఏజెన్సీ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెసా గ్రామసభ ఆమోదం గానీ, రెవెన్యూ మరియు గనుల శాఖల నుంచి ఎలాంటి అనుమతులు గానీ లేకుండానే భారీ యంత్రాలు, టిప్పర్లతో భారీ స్థాయిలో గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నారని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను బొందపెట్టి సాగిస్తున్న ఈ అక్రమ రవాణా వల్ల ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయల మేర గండి పడుతోందని వాపోతున్నారు. రోజువారీగా కళ్లముందే టన్నుల కొద్దీ మట్టిని తరలిస్తున్నా సంబంధిత రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ములుగు జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని, అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కొమురవెల్లి దేవాలయ మాజీ డైరెక్టర్ రమణ రెడ్డి తల్లి మృతి

● కుటుంబాన్ని పరామర్శించిన మద్దూరు మండల విలేకర్లు



**మద్దూరు ఆగస్టు 25,ప్రజా వాణి** మండలంలోని సాలకాపూర్ గ్రామానికి చెందిన కొమురవెల్లి మాజీ దేవాలయ డైరెక్టర్ కామిడి రమణ రెడ్డి తల్లి కామిడి అమృతమ్మ (85) సోమవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఉమ్మడి మద్దూరు మండలంలోని వివిధ దిన పత్రికలకు చెందిన విలేకర్లు పాకాల జాకబ్,జిడికంటి సుధాకర్,మారెళ్ళ లక్ష్మారెడ్డి, రాచకొండ శ్రీనివాస్,ఏలూరి బాలకృష్ణలు కుటుంబాన్ని పరామర్శించి తమ సంతాపం తెలిపారు.

# పచ్చని గ్రామం.. పసిడి భవిష్యత్తు: మొక్కలు నాటి సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ సందేశం



**చెన్నారావుపేట ఆగస్టు 25 ప్రజావాణి** ప్రతి ఊరిని పచ్చదనంతో నింపడమే లక్ష్యంగా, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వానమహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పాపయ్యపేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని పాపయ్యపేట గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ద్వారా ఇంటింటికీ అందజేసిన ప్రతి మొక్కనూ నాటడమే కాకుండా, అది మహావృక్షంగా మారే వరకు సంరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. చెట్లను కాపాడుకోవడం అంటే మన భవిష్యత్తు తరాలకు సురక్షితమైన వాతావరణాన్ని అందించడమేనని గుర్తుచేశారు.?ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కత్తెరపెల్లి రాజు,మరపల వీరాస్వామి, టేకుల స్వామి, బండి రమేష్, మొర్రి కట్టయ్య, మొగిలి కేశవరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కన్నం తిరుపతి, గ్రామస్తులు మొర్రి మల్లయ్య, లింగాల రామ్మూర్తి, మరాఠి మల్లయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలో కూతురిని చేర్పించి ఆదర్శంగా నిలిచిన వార్డు సభ్యులు



**రాయికల్;ఆగస్టు 25(ప్రజావాణి)** చాలా మంది తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్న ఈ రోజుల్లో రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు నిగ భూమేశ్వర్ తన కుమార్తెను స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు.తన కూతురి భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలనే ఎంచుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హులైన ఉపాధ్యాయులు, మెరుగైన మౌలిక వసతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ఆయన పిలుపునిచ్చారు.తమ పాఠశాలపై నమ్మకం ఉంచి విద్యార్థినిని చేర్పించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదాశివ్, ఉపాధ్యాయులు వార్డు మెంబర్ కుటుంబాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన చిన్న కార్యక్రమంలో విద్యార్థినికి పుస్తకాలు అందజేశారు.ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తే సర్కార్ బడుల బలోపేతానికి ఎంతో దోహదపడుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. వార్డు మెంబర్ భూమేశ్వర్ నిర్ణయం గ్రామంలోని ఇతర తల్లిదండ్రులకు స్ఫూర్తిగా నిలుస్తుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం

- అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు.
- మాదాసు సుమన్ ను ఆదర్శం గా తీసుకోవాలి.
- తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు
- మహమ్మద్ సర్వర్ అహ్మద్.





**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజావాణి):-** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా మాదాసు సుమన్ సేవలు అందిస్తున్నారు. విద్యార్థులకు పాఠాలు చెప్పడం మాత్రమే ఉపాధ్యాయుడి బాధ్యత కాదని, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే నిజమైన ఉపాధ్యాయ ధర్మమని నమ్ముతూ అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు మాదాసు సుమన్ అన్నారు. 2012 డిసెంబర్ 29న ఉపాధ్యాయ వృత్తిలోకి అడుగుపెట్టిన మాదాసు సుమన్ తన ఉద్యోగ ప్రస్థానాన్ని వెంకటాపూర్ మండలంలోని ఎంపీపీఎస్ రామనాయక్‌తండా పాఠశాల నుంచి ప్రారంభించారు. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే తపనతో పనిచేస్తూ, విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, మానవీయ విలువలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. తన ఉపాధ్యాయ ప్రస్థానంలో ఎంపీపీఎస్ ముల్లకట్ట, ఎటూరునాగారం ప్రాంతాల్లో కూడా విధులు నిర్వహించిన భిన్నమైన విద్యా, సామాజిక నేపథ్యాల నుంచి వచ్చిన విద్యార్థులతో పనిచేస్తూ ఎన్నో అనుభవాలను సంపాదించారన్నారు .ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయి భిన్నంగా ఉంటుందని గుర్తించి, వారి సామర్థ్యాలకు అనుగుణంగా బోధనా పద్ధతులను అనుసరించడం ఆయన ప్రత్యేకతగా నిలిచిందన్నారు.

**నర్సింగాపూర్ పాఠశాలే మరో అధ్యాయం**

జూలై 2018లో వెంకటాపూర్ (రామప్ప )మండలంలోని ప్రాథమిక పాఠశాల నర్సింగాపూర్ పాఠశాలలో బదిలీపై చేరిన సుమన్. అప్పటి నుంచి విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారన్నారు.

తరగతి గదిలో ప్రతి విద్యార్థి చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడం, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ చూపించడం, పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించడం వంటి అంశాలకు ఆయన ప్రాధాన్యం ఇస్తున్నన్నారు. విద్యార్థులు కేవలం పుస్తకాల్లోని విషయాలను కంఠస్థం చేయడం కాకుండా, వాటిని అర్థం చేసుకుని జీవితంలో అన్వయించుకునేలా చేయడమే తన బోధనా విధానమని సుమన్ భావిస్తారన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారికి సరైన ప్రోత్సాహం అందించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు.

**విద్యార్థుల విజయమే నిజమైన గుర్తింపు**

ఉపాధ్యాయుడిగా తనకు లభించే గొప్ప గుర్తింపు అవార్డులు, ప్రశంసలు కాదని.. తన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడమేనని సుమన్ భావిస్తారు. ఒకప్పుడు తన తరగతి గదిలో కూర్చున్న విద్యార్థి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదిగి, సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా మారితే అదే తనకు గొప్ప సంతృప్తి అని చెబుతారు. పాఠశాల విద్యార్థులలో చదువుతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, సహకార భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కూడా ఆయన ప్రాధాన్యం ఇస్తున్నారు. తల్లిదండ్రులు, గ్రామస్థులు, పాఠశాల సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ విద్యార్థుల అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నారు.

**ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంచే దిశగా..**

ప్రభుత్వ పాఠశాలలు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే గొప్ప వేదికలని సుమన్ విశ్వసిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని మరింత పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు తన బాధ్యతను సమర్థంగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. "విద్యార్థిలో మార్పు తీసుకురావడం కంటే గొప్ప ఉపాధ్యాయ విజయం మరొకటి లేదు" అనే ఆలోచనతో తన విధులను కొనసాగిస్తున్నారు. విద్యార్థుల సమస్యలను ఓపికగా విని, వారికి అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తూ ఉపాధ్యాయుడిగా మాత్రమే కాకుండా ఒక మార్గదర్శిగా కూడా నిలుస్తున్నారన్నారు.

**సేవే సంతృప్తి.. విద్యార్థులే ప్రేరణ..**

దాదాపు దశాబ్దానికి పైగా సాగుతున్న ఉపాధ్యాయ ప్రస్థానంలో అనేక పాఠశాలల్లో విధులు నిర్వహించిన మాదాసు సుమన్‌కు ప్రతి పాఠశాల ఒక కొత్త అనుభవాన్ని, ప్రతి విద్యార్థి ఒక కొత్త బాధ్యతను అందించిందన్నారు. విద్యార్థుల ముఖాల్లో కనిపించే ఆనందం, వారు సాధించే చిన్నచిన్న విజయాలు తనకు మరింత ఉత్సాహాన్ని ఇస్తాయని ఆయన చెబుతున్నారు. భవిష్యత్తులోనూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచుతూ, పాఠశాల అభివృద్ధికి మరింత కృషి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారన్నారు. ఒక ఉపాధ్యాయుడి చేతిలో పాఠ్యపుస్తకం మాత్రమే కాదు.. ఒక తరం భవిష్యత్తు ఉంటుంది. ఆ బాధ్యతను గుర్తించి, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే ధ్యేయంగా మాదాసు సుమన్ తన ఉపాధ్యాయలో కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి జిల్లా ఉత్తమ అవార్డుకు ఎంపిక చేయాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సర్వర్ అహ్మద్ కోరారు.

# పంట మారిస్తే.. ఆదాయం మారుతుంది!

- మల్బరీతో రైతుకు కొత్త దారి.!
- ఎకరాకు రూ.2 లక్షల వరకు ఆదాయానికి అవకాశం.!
- వరి, మొక్కజొన్న, పత్తి, మిరపతో పాటు ప్రత్యామ్నాయ సాగుపై దృష్టి.!
- ప్రతి గ్రామంలో 50 ఎకరా ల మల్బరీ సాగుకు ప్రోత్సాహం.!
- తక్కువ పెట్టుబడితో పట్టు పరిశ్రమకు బాట.. గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు.!





**కేసముద్రం, ఆగస్టు 25, ప్రజావాణి.** పంట మారితే ఆదాయం మారుతుందా? మార్కెట్ డిమాండ్ ఉన్న పంటను ఎంచుకుంటే రైతు ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందా? ఈ ప్రశ్నలకు మల్బరీ సాగు ఒక ప్రత్యామ్నాయ మార్గంగా నిలుస్తోందని ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారులు, కేంద్ర పట్టు బోర్డు శాస్త్రవేత్తలు సూచించారు. పంట మార్పిడిలో భాగంగా మల్బరీ సాగును చేపట్టి, దానితో పాటు పట్టు పురుగుల పెంపకాన్ని శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహిస్తే అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు.

**'మల్బరీ' వైపు రైతన్న చూపు!**

కేంద్ర సిల్క్ బోర్డు 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మల్బరీ సాగు విస్తీర్ణాన్ని పెంచే లక్ష్యంతో చేపట్టిన 'మేరా రేషమ్--మేరా అభిమాన్ 2.0' కార్యక్రమాన్ని మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని కేసముద్రం, ధనసరి గ్రామాల్లో నిర్వహించారు. జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో జాయింట్ డైరెక్టర్ జి. అనసూయ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మల్బరీ సాగు చేస్తున్న రైతులతో అధికారులు, శాస్త్రవేత్తలు ముఖాముఖి చర్చించారు.

**రైతుల సందేహాలకు.. శాస్త్రవేత్తల సమాధానాలు**

మల్బరీ సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర సిల్క్ బోర్డు, మైసూర్‌కు చెందిన శాస్త్రవేత్త జె. శ్రీకాంత్ నాయక్ తెలుసుకున్నారు. రైతుల సందేహాలను నివృత్తి చేసి, శాస్త్రీయ సాగు పద్ధతులు, పట్టు పురుగుల పెంపకంలో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటే తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని సూచించారు.

**ఎకరాకు రూ. 2 లక్షల ఆదాయమే లక్ష్యం!**

మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. మల్బరీ సాగుతో పాటు పట్టు పురుగుల పెంపకాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తే ఎకరాకు సుమారు రూ. 2 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని వివరించారు.

సంప్రదాయ పంటలపై మాత్రమే ఆధారపడకుండా పంట మార్పిడిని అనుసరించడం ద్వారా ఆదాయ మార్గాలను విస్తరించుకోవచ్చని పేర్కొన్నారు.

**ఒక్క రైతు కాదు.. గ్రామమంతా కలిసి సాగు!**

మల్బరీ సాగును ఒక్కో రైతు విడివిడిగా కాకుండా క్లస్టర్ విధానంలో సామూహికంగా చేపడితే మరింత ప్రయోజనం ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రతి గ్రామంలో సుమారు 50 ఎకరాల్లో మల్బరీ సాగును విస్తరించేలా రైతులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు.

**తక్కువ ఖర్చు.. అదనపు ఆదాయం.**

మల్బరీ సాగుకు సాధారణ పంటలతో పోలిస్తే అధిక స్థాయిలో ఎరువులు అవసరం లేదని, పురుగుమందుల వినియోగం కూడా తక్కువగా ఉంటుందని అధికారులు వివరించారు. పంటకు సంబంధించిన సమస్యలను ముందుగానే గుర్తించి శాస్త్రీయ పద్ధతుల్లో పరిష్కరించుకోవాలని సూచించారు.

**రైతుతో పాటు.. యువతకూ ఉపాధి.**

మల్బరీ సాగు విస్తరించడంతో పట్టు పరిశ్రమకు అనుబంధంగా గ్రామీణ ప్రాంతాల్లో వివిధ కార్యకలాపాలు, పరిశ్రమలు అభివృద్ధి చెందే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీంతో రైతుకు ఆదాయం పెరగడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. వరి, మొక్కజొన్న, పత్తి, మిరప వంటి పంటలతో పాటు మార్కెట్ పరిస్థితులను బట్టి మల్బరీ సాగును కూడా పంట మార్పిడిలో భాగం చేసుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు. మార్కెట్ డిమాండ్ తెలుసుకోండి..పంటను మార్చుకోండి.. ఆదాయాన్ని పెంచుకోండి అనే ఆలోచనతో రైతులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

**పట్టు పరిశ్రమకు పూర్వ వైభవమే లక్ష్యం.**

పట్టు పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు జిల్లాలో మల్బరీ సాగు విస్తీర్ణాన్ని పెంచడం, రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన - పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న, జాయింట్ డైరెక్టర్ జి. అనసూయ, కేంద్ర పట్టు బోర్డు శాస్త్రవేత్త జె. శ్రీకాంత్ నాయక్, మల్బరీ రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మిలాద్-ఉన్-నబి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శాంతి కమిటీ సమావేశాలు..





**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా, ఆగస్టు 25:** మిలాద్-ఉన్-నబీ పండుగ నేపథ్యంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు,సిబ్బందికి తగిన సలహాలు,సూచనలు జారీ చేశారు. పండుగలు, ఊరేగింపులు ప్రశాంతంగా జరిగేలా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని,అన్ని వర్గాల ప్రజలతో సమన్వయం చేసుకుంటూ శాంతి, సామరస్యాన్ని కాపాడాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. సున్నితమైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా శాంతి కమిటీ సమావేశాలు. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ ఆదేశాల మేరకు మిలాద్-ఉన్-నబీ పండుగ,ఊరేగింపుల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా పోలీస్ అధికారులు శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించారు. వికారాబాద్,పరిగి,తాండూర్,మోమిన్‌పేట్, నవాబ్‌పేట్, కొటేపల్లి,కుల్కచర్ల,దోమ,ధారూర్,కొడంగల్,కరణ్‌కోట్,చెంగోముల్, బొంరాస్‌పేట్, పెద్దేముల్,దుద్యాల్,బంట్వారం తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో వివిధ వర్గాల పెద్దలు,శాంతి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,పండుగ నిర్వాహకులు,ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మిలాద్-ఉన్-నబీ వేడుకలను ప్రశాంతమైన,సామరస్యపూర్వక వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ఊరేగింపులు, సమావేశాలు,ఇతర కార్యక్రమాలను పోలీసుల సూచనలు,నిబంధనలు, నియమావళి మరియు నిర్దేశించిన సమయాలకు అనుగుణంగా నిర్వహించాలని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పరం సహకరించుకుంటూ సంయమనం,సోదరభావంతో వ్యవహరించాలని,ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూడాలని సూచించారు .శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యకలాపాలకు ఎవరూ పాల్పడవద్దని, సోషల్ మీడియాలో పుకార్లు, అభ్యంతరకరమైన లేదా రెచ్చగొట్టే సమాచారాన్ని ప్రచారం చేయవద్దని పోలీసులు ప్రజలకు స్పష్టం చేశారు. మిలాద్-ఉన్-నబీ వేడుకలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని శాంతి కమిటీ సభ్యులు, మత పెద్దలు, పండుగ నిర్వాహకులు పోలీసులకు హామీ ఇచ్చారు.

# ఆర్టీసీ కార్మికులు మరో పోరాటానికి సిద్ధం కండి...!

- ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యం అంగీకరించిన అంశాలను వెంటనే అమలు చేయాలి
- ఖమ్మం డిపో వద్ద నిరాహారదీక్షా శిబిరాన్ని ప్రారంభిస్తూ ద సిఐటియు,ఎస్ డబ్ల్యు ఎఫ్ నేతల పిలుపు





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యం అంగీకరించిన అంశాలను అమలుకు వెంటనే సర్కులర్ విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల కమిటీ అంగీకరించిన అంశాల అమలు కోసం ఆర్టీసీ కార్మికులు మరో సమస్యల పోరాటానికి సిద్ధం కావాలని సిఐటియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు కళ్యాణ వెంకటేశ్వర్లు తుమ్మ విష్ణువర్ధన్ ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర ఉత్తర ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తులు పిలుపునిచ్చారు
మంగళవారం ఉదయం ఖమ్మం బస్సు డిపో వద్ద గుగ్గిళ్ల రోశయ్య అధ్యక్షతన ఏర్పాటైన దీక్షా శిబిరాన్ని కళ్యాణం వెంకటేశ్వర్లు,తుమ్మ విష్ణువర్ధన్, గడ్డం లింగమూర్తి లు ప్రారంభించారు.ప్రభుత్వం వెంటనే విలీన కమిటీని నియమించాలని,గుర్తింపు ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలని,ప్రభుత్వం యాజమాన్యం అంగీకరించిన అంశాలను అమలు చేయాలని నినాదించారు. నిరాహార దీక్షలో గడ్డం వెంకటయ్య,పగిళ్లపల్లి నరసింహారావు, ఎన్.శ్రీనివాసు,మద్దెల బాబు,వి.శ్రీనివాసు,లక్ష్మీ భవాని,వి.రమేష్ కూర్చున్నారు. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి కళ్యాణం వెంకటేశ్వర్లు, గడ్డం లింగమూర్తు లు ప్రసంగిస్తూ ఖమ్మం రీజినల్ యాజమాన్యం రీజయన్ లోని కార్మిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని,కార్మిక సమస్యల పరిష్కారం పట్ల అలసత్వం వహిస్తే ఆర్టీసీ కార్మికులకు అండగా పోరాటంలో సిఐటియు పాల్గొంటుందని తెలియజేశారు.వెంటనే న్యాయమైన ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,వేతన బకాయిలు చెల్లించాలని,ఉద్యోగ భద్రత విధి విధానాలు రూపొందించాలని ,కార్మికులు ప్రశాంతంగా విధులు నిర్వహించుకునే అవకాశం కల్పించాలని,పెంచిన పని భారాలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.

దీక్షలకు ఆర్టీసీ టీఎంయూ సంఘీభావం

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరాహార దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఎస్ డబ్ల్యు ఎఫ్ నాయకత్వానికి ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఖమ్మం రీజినల్ అధ్యక్షులు గుర్రం ఉప్పలయ్య ఖమ్మం డిపో కార్యదర్శి మెరుగు రవీంద్రనాథ్ వారి జిల్లా డిపో కమిటీల నాయకత్వం దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావం తెలియజేశారు. ఎస్ డబ్ల్యు ఎఫ్ చేస్తున్న పోరాటాన్ని వారు అభినందించారు.కార్మికుల పక్షాన చేసే న్యాయమైన పోరాటాలకు టీఎంయూ ఎల్లప్పుడూ సంఘీభావాన్ని,మద్దతును తెలియజేస్తుందని వారు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్ ప్రచార కార్యదర్శి తోకల బాబు,రాష్ట్ర నాయకులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ విష్ణువర్ధన్ టీఎంయూ డిపో కార్యదర్శి మెరుగు రవీంద్రనాథ్ రీజనల్ అధ్యక్షులు గుండు మాధవరావు రీజనల్ నాయశకులు జిల్లేపల్లి ఉపేంద్రాచారి రీజినల్ మహిళా కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ డి.సరిత ప్రసంగించిన ఈ దీక్ష శిబిరం సాయంత్రం కీత పద్మ సిహెచ్ విజయలక్ష్మి పద్మక్క ఝాన్సీ కుమారి శాంత కుమారి షేక్ రబ్బాని కృష్ణార్జున రావు తదితరులు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు

# ఫీజుల బకాయిలపై బీజేపీ పోరాటం- విద్యార్థుల భవిష్యత్తు కోసం లడాయి



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి, ఆగస్టు25:**తెలంగాణలో విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తున్న పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు నరపరాజు రామచందర్ రావు చేపట్టిన'ఫీజుల బకాయి--బీజేపీ లడాయి'నిరాహార దీక్ష రెండో రోజుకు కొనసాగుతోంది.ఈ దీక్షకు మద్దతుగా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు యూ.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా నాయకులతో కలిసి బీజేపీ పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి,దీక్షా శిబిరానికి విచ్చేసి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా మారుతి కిరణ్ బూనేటి మాట్లాడుతూ,తెలంగాణలో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తున్న పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి.విద్యార్థుల చదువులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలి.విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి,వారి చదువులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.విద్యార్థుల హక్కుల కోసం,వారి భవిష్యత్తు కోసం బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పూర్తిగా విడుదల చేసే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుంది. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ఈ లడాయి ఆగదు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా నాయకులు,వివిధ మండలాల అధ్యక్షులు,వివిధ మోర్చాల అధ్యక్షులు,బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు.

# ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం

- గూడూరు ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో







**గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 25. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం లోని అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, గూడూరు రేంజ్ తరుపున సమీప జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 25 మొక్కలను, ప్లాంటేషన్ లో 75 మొక్కలను నాటి, అటవీశాఖ అధికారులు ఘనంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తధానంతరం అటవీశాఖ అధికారులు వన మహోత్సవ సమావేశం నిర్వహించారు. తధానంతరం అటవీశాఖ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులకు పచ్చని చెట్ల పెంపకం గురించి, వాటి వల్ల కలిగే లాభాలు, పచ్చని చెట్టు ప్రగతికి మెట్లు అని, నేటి మొక్కలే రేపటి వృక్షాలుగా ఎదిగి వాతావరణ కాలుష్యాన్ని, అదేవిధంగా మానవాళికి కావాల్సిన ఆక్సిజన్ ప్రాణ వాయువును అందిస్తూ.. మానవ మనుగడకు మార్గం సుమగం చేస్తున్నాయని హితవు పలికారు. నేటి బాలలే రేపటి పౌరులని గుర్తు చేస్తూ.. అదేవిధంగా నేటి మొక్కలే రేపటి వృక్షాలుగా మనిషి మనుగడకు అండగా నిలుస్తున్నాయని, ఈ విషయాన్ని రేపటి మీ భవిష్యత్తుకు బాట వేసే విధంగా పచ్చని చెట్లను పెంచే కార్యక్రమంలో ముందుండి నడవాలని అన్నారు. నేడు పచ్చని చెట్ల లేమితో వర్షాభావ పరిస్థితుల వలన నేడు లెనోవా ప్రభావంతో వర్షాలు కురువక భూమిలో నీటి నిల్వలు తగ్గుముఖం పట్టాయని , వాతావరణ కాలుష్యం పెరిగి పోతుందని, దీన్ని గమనించి ఈ పరిస్థితులను అధిగమించాలనే దృఢ సంకల్పంతో, ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థులు, ప్రతి పౌరుడు పచ్చని చెట్లను బాధ్యతాయుతంగా చెట్ల పెంపకాన్ని చేపట్టాలని సూచించారు. పచ్చని చెట్ల వలన కలిగే లాభాల గురించి అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, అటవీశాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ద్వారక గ్రామపంచాయతీలో మొక్కలు నాటే కార్యక్రమం



**దండేపల్లి , ఆగస్టు 25: (సక్రమ ప్రజావాణి )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా ద్వారక గ్రామపంచాయతీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మురిమడుగు సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలో పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సర్పంచ్ సూచించారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల సంరక్షణ ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లాగి శెట్టి సతీష్ క్షేత్ర సహాయకుడు కొల్లూరి సతీష్, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు మన్నె సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వృద్ధురాలు మృతి

**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 25, ప్రజావాణి:**మంథని మండలం ధర్మారం (గద్దలపల్లి) గ్రామానికి చెందిన తోటపల్లి పోచమ్మ (67) పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందింది. సంతానం లేని పోచమ్మ, తోటపల్లి వెంకటస్వామిని మూడేళ్ల వయస్సులో దత్తత తీసుకుని పెంచుకున్నట్లు పోలీసులు తెలిపారు.ఆమె భర్త కొమురయ్య సుమారు మూడేళ్ల క్రితం మృతి చెందడంతో మనస్తాపానికి గురైనట్లు సమాచారం. ఈ క్రమంలో ఆగస్టు 24న మధ్యాహ్నం గుర్తుతెలియని పురుగుల మందు తాగి అస్వస్థతకు గురైంది. తొలుత మంథని ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆగస్టు 25న ఉదయం 6:01 గంటలకు మృతి చెందింది. మృతురాలి మరణంపై ఎవరిపైనా అనుమానం లేదని ఫిర్యాదుదారు తెలిపినట్లు ఎస్సై సందాప్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# పేద బలహీన వర్గాలకు బ్యాంకులు చేయూత నివ్వాలి

- మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహమ్మద్
- మల్కాజ్గిరి ఎం ఎల్ ఏ మర్రి రాజశేఖర్ రెడ్డి






**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 25 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ప్రజల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం, బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన డిసిసి డిఎల్ఆర్సి సమావేశానికి అదనపు కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆర్థిక చేయూతను అందిస్తూ వారి అభ్యున్నతికి బ్యాంకులు సహకరించాలని సూచించారు బ్యాంకులు నిర్దేశిత లక్ష్యాలను సాధించడమే కాకుండా ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూత అందించాలన్నారు.డిసిసి సమావేశానికి హాజరయ్యే బ్యాంకర్లందరూ పూర్తి సమాచారంతో రావాలని ఆదేశించారు
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేద బలహీన వర్గాలకు బ్యాంకులు చేయూతనివ్వాలని కోరారు.
సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు అందించే రుణాలు సకాలంలో మంజూరు చేసి వారి ఆర్థికాభివృద్ధికి దోహదం చేయాలని బ్యాంకర్లకు సూచించారు. ఎలాంటి అదనపు ఛార్జీలు విధించకూడదని స్పష్టం చేశారు. బ్యాంకుల వద్ద ఎదురయ్యే ఇబ్బందులను తొలగించి లబ్ధిదారులకు సౌకర్యవంతమైన విధానం అమలు చేయాలని కోరారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇతర బలహీన వర్గాలకు వివిధ రుణ పథకాలపై విస్తృత అవగాహన కల్పించి వారి ఆర్థికాభివృద్ధిని బలోపేతం చేయాలని సూచించారు. ముఖ్యంగా ముద్ర, పీ.ఎం. విశ్వకర్మ, వంటి పథకాల ద్వారా యువత, మహిళలు, స్వయం ఉపాధి దారులకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మహిళా సంక్షేమం సాధికారత కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని, రుణాలపై ఉన్న సందేహాలను లబ్ధిదారులతో నేరుగా సంప్రదించి నివృత్తి చేయాలని బ్యాంకు అధికారులను కోరారు బ్యాంకింగ్ సేవల విషయంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలపై ఎమ్మెల్యే సంబంధిత అధికారులను నిలదీశారు. సంబంధిత అధికారులు త్వరలో పూర్తి వివరాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు




# నకిలీ నంబర్ ప్లాట్ తో కారు డ్రైవింగ్... పోలీసులకు పట్టుబడ్డ బైరాన్ పల్లి వ్యక్తి




**మద్దూరు ఆగస్టు25, ప్రజా వాణీ** మద్దూరు, 25-08-2026:మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నకిలీ నంబర్ ప్లేట్ టిఎస్-36-ఎం-5844తో మారుతి సుజుకి ఎర్టిగా వాహనం నడుపుతున్న వంగపల్లి సాధు (30), బైరాన్‌పల్లి గ్రామానికి చెందిన వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు.వాహనాన్ని తనిఖీ చేయగా వాహనంపై ఉన్న నంబర్ ప్లేట్ వేరే వ్యక్తికి చెందినదిగా గుర్తించారు. అనంతరం వాహనాన్ని పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిందితుడిపై చట్టప్రకారం పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. బోడుప్పల్ లో తక్కువ ధరకు తీసుకొని దూలిమిట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్ కారు నంబర్ తో తిరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.ద

# రాయికల్ మండలంలో 10 అంగన్వాడీ పోస్టులకు 175 దరఖాస్తులు

- ఈ నెల 27 నుండి జగిత్యాలలో సర్టిఫికెట్ల పరిశీలన: సీడీపీవో జయప్రద



**రాయికల్; ఆగస్టు 25(ప్రజావాణి)** జగిత్యాల జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. మొత్తం 22 ఖాళీలకు గాను రాయికల్ మండలంలో 10 ఖాళీలు (7 రూరల్, 3 రాయికల్ మున్సిపాలిటీ) ఉన్నాయి.ఈ మేరకు రాయికల్ మండలంలోని 10 ఖాళీలకు 175 ఆన్‌లైన్ దరఖాస్తులు వచ్చినట్లు సీడీపీవో జయప్రద తెలిపారు.ఈ నోటిఫికేషన్ వివరాలను సూపర్‌వైజర్లు అనూహ్య, పద్మావతి, రాధలు సంబంధిత మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీలలో ప్రదర్శిస్తారని, సర్పంచుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శులకు నోటిఫికేషన్ కాపీని అందజేసి ముఖ్య తేదీలను స్పష్టంగా తెలియజేస్తారని ఆమె పేర్కొన్నారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 05, 2026 వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఐసీడీఎస్ జగిత్యాల కార్యక్రమం కు వచ్చి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు.వెరిఫికేషన్‌కు వచ్చేటప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన అన్ని సర్టిఫికెట్లకు ఒక ఒరిజినల్ సెట్, ఒక జిరాక్స్ సెట్‌పై గెజిటెడ్ అధికారి సంతకం, స్టాంప్ వేయించుకుని తీసుకురావాలని ఆమె తెలిపారు.

# నంగునూరు జూనియర్ కాలేజీలో మెగా ప్లాంటేషన్

- పచ్చదనం పెంచుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. భవిష్యత్తును కాపాడుదాం
- సనాదుల బాల పోచయ్య, నంగునూరు సర్పంచి, సాదుల పవన్ కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 25:** పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నంగునూరు సర్పంచి సనాదుల బాలపోచయ్య , ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ పిలుపునిచ్చారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నంగునూరు జూనియర్ కాలేజీ ఆవరణలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి సనాదుల బాలపోచయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, జూనియర్ కళాశాల ప్రధానాచార్యుడు కె.శివకోటి తదితరులు మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. పచ్చదనం పెంచుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. భవిష్యత్తును కాపాడుదామన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలు, విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని కోరారు. నంగునూరు ప్రాంతాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు ప్రజలు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి, వాటికి క్రమం తప్పకుండా నీరు అందిస్తూ సంరక్షించాలని సూచించారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలన్నారు. మొక్కల సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి నితీష్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవులపల్లి నర్సింగరావు, బీనబోయిన అశోక్, రాగుల అశోక్, సిర్రం భాను, సీఏలు జహీర్, స్వప్న, సుజాత, లావణ్యతో పాటు గ్రామస్థాయి సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.

# కొండాపూర్ గ్రామపంచాయతీలో మొక్కలు నాటే కార్యక్రమం



**దండేపల్లి, ఆగస్టు 25 (సక్రమ ప్రజావాణి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా కొండాపూర్ గ్రామపంచాయతీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఇప్ప రవళి సురేందర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సర్పంచ్ సూచించారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల సంరక్షణ ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మన్నె రవికుమార్, పంచాయతీ కార్యదర్శి దర్శనాల నాగేష్, క్షేత్ర సహాయకుడు కొల్లూరి సతీష్, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు గంధం భాగ్యమ్మ, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

- అండగా 1987--88 పదో తరగతి విద్యార్థులు

**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 25:** నంగునూరు మండల కేంద్రానికి చెందిన భోజనకారి నాగరాజు ఇటీవల ఆకస్మికంగా గుండె పోటుతో మృతి చెందారు. దీంతో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉంది. ఈ నేపథ్యంలో నాగరాజు మిత్రులు మానవత్వంతో ముందుకు వచ్చి ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. నాగరాజుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబం ఎదుర్కొంటున్న పరిస్థితిని తెలుసుకున్న 1987--88 సంవత్సరంలో నాగరాజుతో కలిసి పదో తరగతి చదువుకున్న ఆయన మిత్రులు స్పందించారు. తమ వంతు సహాయంగా రూ.31,000లను సేకరించారు. ఈ డబ్బులను నంగునూరుకు చెందిన వల్లపురెడ్డి రాంరెడ్డి, జాగీరు ఎల్లాగౌడ్, దేవులపల్లి నర్సింగరావు మంగళవారం నాగరాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపద సమయంలో తోటి మిత్రుడి కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. నాగరాజుతో తమకున్న స్నేహబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన కుటుంబానికి భవిష్యత్తులోనూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న 1987--88 పదో తరగతి బ్యాచ్ మిత్రులను పలువురు అభినందించారు.



# అర్హుల చేతికి స్మార్ట్ రేషన్ కార్డులు



**ఆగస్టు 25, (ప్రజావాణి):** సిర్పూర్(టి): మండలం పారిగాం గ్రామంలోని రేషన్ దుకాణంలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ రాజక్క లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డులతో రేషన్ సరుకులను సులభంగా పొందడంతో పాటు అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందుతాయని తెలిపారు. లబ్ధిదారులు కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీపీఓ రాజేశ్వర్, ఉపసర్పంచ్ శారద, వార్డు సభ్యులు దుర్కి సుధాకర్, దుర్కి విశ్వనాథ్, బోర్కుటే సాకారచంద్, నాగపూరే మంగళ, హుల్కె సుశిలాబాయ్, కోయిపరే దిలీప్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌల్కార్ రాహుల్ మరియు కాంగ్రెస్ నాయకులు కొండగూర్లే కొండయ్య, చౌదరి కుషాబ్ రావు పాల్గొన్నారు. డీలర్ అఖ్లీమ్మొహమ్మద్, కాంగ్రెస్ గ్రామ నాయకులు కొండగుర్లి కొండయ్య, చౌదరి కుషాబ్‌రావు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిల విడుదలకు బీజేపీ లడాయి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి దీక్షకు కిసాన్ మోర్చా నేతల సంఘీభావం




**ప్రజావాణి, నంగునూరు, ఆగస్టు 25:** విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు చేపట్టిన 48 గంటల దీక్షకు సిద్దిపేట జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా నేతలు సంఘీభావం తెలిపారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు వల్లపు రెడ్డి రజనీకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి, నాయకులు కటుకూరి భూపాల్ రెడ్డి, తోట సమ్మయ్య మంగళవారం హైదరాబాద్ వెళ్లి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో అనేక మంది విద్యార్థులు కళాశాలల నుంచి తమ సర్టిఫికెట్లు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల విద్యా భవిష్యత్తుకు ఆటంకం కలగకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని కోరారు. ప్రభుత్వం సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఆయన హెచ్చరించారు.

# మొక్కలు నాటితేనే జీవుల మనుగడ..

- ఎఫ్.ఆర్.వో విజయలక్ష్మి
- లాలు తండాలో అటవీ శాఖ వనమహోత్సవం



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలోని లాలు తండా నర్సరీలో ఎఫ్.ఆర్.వో విజయలక్ష్మి ఆధ్వర్యంలో అటవీశాఖ ఉద్యోగులు సిబ్బంది మంగళవారం ఘనంగా వన మహోత్సవం నిర్వహించారు. స్థానిక సర్పంచి భూక్య లక్ష్మి వెంకన్న, డిఆర్ఓ సంతోష్ కుమార్, కరుణాకర్ నాయక్, హెచ్ఎం బి.రాములు ప్రభృతులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ విజయలక్ష్మి మాట్లాడుతూ..మొక్కలు నాటి సంరక్షించుకుంటేనే అవి చెట్లు గా మారి భవిష్యత్తులో జీవుల మనగడకు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. చెట్లు ఉంటేనే ఎల్ నీనో వంటి వర్షాభావ పరిస్థితులు ఉత్పన్నం కావని చెప్పారు.వాతావరణ కాలుష్యం వంటి సమస్యలు తలెత్తయని పేర్కొన్నారు. అందుకే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అడవులను కాపాడుకుంటేనే వర్షాలు కురిసి మానవాళి ఆరోగ్యంతో కూడిన సుఖ సంతోషాలతో ఉంటారన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచి రజిత రాజు. ఫారెస్ట్ సెక్షనాఫీసర్ రామారావు, బీట్ ఆఫీసర్ భాస్కర్, ఉపాధ్యాయులు వేణు, తండావాసులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 22ఏ బాధితుల భూముల కోసం బీఆర్ఎస్ పోరుబాట

- 29న అమీన్‌పూర్‌లో భారీ ధర్నా.. హరీశ్‌రావు హాజరు
- నిషేధిత జాబితా నుంచి నిజమైన భూములను తొలగించే వరకు పోరాటం: మహిపాల్‌రెడ్డి, ఆదర్శ్‌రెడ్డి

**పటాన్‌చెరు, ఆగస్టు 25 (ప్రజావాణి):** 22ఏ నిషేధిత జాబితాలో భూములు నమోదై ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు అండగా బీఆర్ఎస్ పార్టీ పోరాటానికి సిద్ధమైంది. బాధితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి హక్కుదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న అమీన్‌పూర్‌లో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

ఈ ధర్నా ఏర్పాట్లపై పటాన్‌చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ధర్నాకు బాధితులు, నాయకులు, కార్యకర్తలను పెద్ద సంఖ్యలో సమీకరించడం, కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు 22ఏ సమస్య పరిష్కారం కోసం భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ.. అనేక సంవత్సరాల క్రితం చట్టబద్ధంగా భూములు కొనుగోలు చేసి, అప్పటి హెచ్ఎండీఏ, హుడా తదితర సంస్థల అనుమతులతో ఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్న కుటుంబాలు ప్రస్తుతం 22ఏ నిషేధిత జాబితా కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్లు, క్రయవిక్రయాలు, ఇతర లావాదేవీలు నిలిచిపోవడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.

చట్టబద్ధమైన హక్కులు కలిగిన భూములను సమగ్రంగా పరిశీలించి, నిజమైన హక్కుదారుల భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితుల సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి వారికి భరోసా కల్పించాలని కోరారు.

బాధితుల పక్షాన నిరంతర పోరాటం



22ఏ సమస్య కేవలం భూముల సమస్య మాత్రమే కాకుండా వేలాది కుటుంబాల జీవనోపాధి, ఆస్తి హక్కులకు సంబంధించిన అంశమని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకుని బాధితులకు న్యాయం చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ వారి పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

ఈ నెల 29న అమీన్‌పూర్‌లో నిర్వహించే ధర్నాకు 22ఏ బాధితులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తుమ్మల పాండురంగారెడ్డి, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి,మాద్రి పృథ్వీరాజ్, ఐలాపూర్ మాణిక్ యాదవ్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి దుబ్బ మల్లన్న దేవాలయ ఆవరణంలో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్

- వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్
- దేవాలయ చైర్మన్ ముద్దమల్ల రవి కమిటీ సభ్యులు

**జమ్మికుంట ఆగస్టు 25 (ప్రజావాణి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట పట్టణ పరిధిలోని శ్రీ మల్లికార్జున స్వామి (దుబ్బ మల్లన్న) దేవాలయ ఆవరణంలో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా తమ ఇంటి ఆవరణంలో మొక్కలు నాటాలని తల్లి జన్మనిస్తే చెట్టు పునర్జన్మనిస్తుందని గుర్తు చేశారు ప్రస్తుత కాలుష్య వాతావరణం లో మన ఇంటి చుట్టూ ఎన్ని మొక్కలు ఉంటే అంత గాలివీస్తుందని తద్వారా మనం ఆరోగ్యకరంగా ఉంటామని అందుకోసమే విధిగా ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణంలో పండ్ల మొక్కలు గాని పూల మొక్కలు గాని నాటి మీరు మీ కుటుంబమే కాకుండా చుట్టుపక్కల వారు కూడా ఆరోగ్యకరంగా ఉండేలా చెట్లు దోహదపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్






దేవాలయ చైర్మన్ ముద్దమల్ల రవి కమిటీ సభ్యులు సైదాబాద్ సర్పంచ్ రాజారాం శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఆర్ ఐ భాస్కర్,వార్డు ఆఫీసర్స్,బిల్ కలెక్టర్స్,కార్యాలయ సిబ్బంది ఆర్ పి లు పాఠశాల విద్యార్థి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా ఆకుల సతీష్ ఘనంగా సన్మానం

- ఆకుల సతీష్‌కు అభినందనల వెల్లువ
- డాక్టర్ ఉడుగుల సురేష్
- మిత్రబృందం ఆధ్వర్యంలో భారీ ఘనంగా సన్మానం కార్యక్రమం

**జమ్మికుంట ఆగస్టు 25 (ప్రజావాణి)** కరీంనగర్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా ఆకుల సతీష్ ఎన్నికైన సందర్భంగాఘ ఆయన మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమంనిర్వహించారుఉడుగుల సురేష్ పొనగంటి రవికుమార్ పీజేఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మిత్రులు శ్రేయోభిలాషులు పోలీస్ అధికారులు సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై ఆకుల సతీష్‌కు శుభాకాంక్షలు తెలిపారుఅధ్యక్షుడిగా ఆకుల సతీష్ ఎన్నిక కావడం పట్ల మిత్రబృందం సభ్యులు హర్షం వ్యక్తం చేశారుఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారుపోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఆకుల సతీష్ పోలీస్ అధికారుల సంక్షేమం సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారుపోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ సహచరులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వారిసమస్యలనుఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందుండాలని పలువురు అభిప్రాయపడ్డారు సంఘం అధ్యక్షుడిగా ఆకుల సతీష్ ఎన్నిక కావడం పోలీస్ అధికారుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని



పేర్కొన్నారుమిత్రబృందం ఆధ్వర్యంలో ఆత్మీయ వేడుకఆకుల సతీష్ ఎన్నికైన సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమం

ఆత్మీయ వాతావరణంలోసాగిందిఉడుగుల సురేష్ పొనగంటి రవికుమార్ పీజేఆర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ కార్యక్రమంలో సతీష్‌తో తమకున్న అనుబంధాన్ని మిత్రులు గుర్తు చేసుకున్నారుఆయనకు మరింత ఉన్నత స్థాయిలో సేవలందించే అవకాశం కలగాలని ఆకాంక్షించారుపోలీస్ అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ఆకుల సతీష్ పోలీస్ అధికారుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు కోరారుపోలీస్ సిబ్బంది సంక్షేమంవిధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు సేవా సంబంధిత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలనిసూచించారుశుభాకాంక్షలుతెలిపిన మిత్రులు శ్రేయోభిలాషులుఈ సందర్భంగా పలువురుమిత్రులు శ్రేయోభిలాషులు ఆకుల సతీష్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారుఆయననాయకత్వంలో పోలీస్ అధికారుల సంఘం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారుకార్యక్రమం అనంతరం మిత్రబృందం సభ్యులు ఆకుల సతీష్‌తో కలిసి ఆత్మీయంగాముచ్చటించారుఆకుల సతీష్‌కు ఘన సన్మానం అభినందనలతో మార్మోగిన కార్యక్రమంకరీంనగర్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ఆకుల సతీష్‌కు మిత్ర బృందం ఇచ్చిన ఘన సన్మానం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందిపెద్ద సంఖ్యలోహాజరైనమిత్రులు శ్రేయోభిలాషులు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్‌లో మరింత విజయవంతంగా బాధ్యతలు నిర్వహించాలని ఆకాంక్షించారు

# నిరుపేదలకు గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు 25** నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు పథకం చేపట్టి అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మండల కేంద్రంలోని కేఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన రెండు పడక గదుల ఇండ్ల లబ్ధిదారుల లక్కీ డ్రా కార్యక్రమానికి మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాయలింగు, మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ శర్మ, ఇందిరమ్మ ఇండ్లు పిడి బన్సీలాల్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్ల పథకంలో ఇండ్లు కేటాయించడం జరుగుతుందని, ఈ క్రమంలో పారదర్శకమైన కేటాయింపు కొరకు అర్హులైన లబ్ధిదారులకు లక్కీ డ్రా నిర్వహించి, ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా లక్కీ డ్రా పద్ధతిన పారదర్శకంగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉప్పుసాకలో ఘనంగా వాన మహోత్సవం

- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత :
- సర్పంచ్ వరస మంగమ్మ ..
- ఉప సర్పంచ్ పాదేం సుధాకర్,.



**బూర్గంపాడు మండలం, మన ప్రజావాణి న్యూస్ ఆగస్టు 26:**ఉప్పుసాక గ్రామ పంచాయతీ సర్పంచ్ వరస.మంగమ్మ ఆధ్వర్యంలో వాన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో గ్రామ పంచాయతీ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వరస మంగమ్మ ఎం పీ యు పి ఎస్ పాఠశాలలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నునవత్ చందు తో కలిసి స్వయంగా మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ పరిసరాలు, రహదారుల వెంట, ప్రభుత్వ స్థలాలు తదితర ప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. కేవలం మొక్కలు నాటడంతో కార్యక్రమం ముగియకుండా, వాటికి క్రమం తప్పకుండా నీరు అందించి సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గ్రామంలో పచ్చదనం పెరిగితే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు భూగర్భ జలాల పరిరక్షణకు కూడా దోహదపడుతుందని అన్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాల్లో కనీసం ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.వానాకాలాన్ని సద్వినియోగం చేసుకుని పెద్ద సంఖ్యలో మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్క బతికేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోదాం సుధాకర్, వార్డు సభ్యులు కొరస వెంకటేశ్వర్లు, అజ్మీర్ బాబురావు, బొల్లి రామకృష్ణ, మడకం.అరుణ, సోడే జయంతి, ధరావత్ జానకి, బూర్గంపాడు మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరస లక్ష్మయ్య, నాయకులు కందుల రాంబాబు, కొరస వెంకటేశ్వర్లు,సోడే చంటి,యడమా రామారావు, పంచాయతీ సెక్రటరీ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

# మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి ప్రోత్సాహం

- టి జి ఎం ఎఫ్ సి చైర్మెన్
- మహ్మద్ ఓ బైదుల్లా కొత్వాల్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 25**రూ.72 లక్షల విలువైన 600 కుట్టు మిషన్ల పంపిణీ 60 మంది కాశ ముస్లిం లబ్ధిదారులకు రూ.36 లక్షల సబ్సిడీతో రాతి కటింగ్ యంత్రాలు టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ మహమ్మద్ ఒబైదుల్లా కొత్వాల్ : ముస్లిం మైనారిటీ వర్గాల సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీజీఎంఎఫ్‌సీ) చైర్మన్ మహమ్మద్ ఒబైదుల్లా కొత్వాల్ అన్నారు. మైనారిటీ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా స్వయం ఉపాధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.మంగళవారం పెద్దపల్లిలోని ఎంబీ గార్డెన్స్‌లో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుతో కలిసి మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు, కాశ ముస్లిం లబ్ధిదారులకు రాతి కటింగ్ యంత్రాలను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొత్వాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యావంతులైన యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మైనారిటీ మహిళలు ఇంటి వద్దే స్వయం ఉపాధి పొందుతూ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతో కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. రూ.50 వేల వరకు సబ్సిడీ అందించే పథకాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. కాశ ముస్లిం కుటుంబాలకు రూ.70 వేల విలువైన రాతి కటింగ్ యంత్రాలను రూ.60 వేల సబ్సిడీతో అందిస్తున్నామని తెలిపారు. ఈ యంత్రాల ద్వారా పనిభారం తగ్గడంతో పాటు ఉపాధి, ఆదాయ అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు.ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పెద్దపల్లి జిల్లాలో కేవలం 200 కుట్టు మిషన్లు మాత్రమే పంపిణీ చేయగా, పెద్దపల్లి పట్టణంలో 70 మిషన్లు మాత్రమే ఇచ్చారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఒక్కరోజులోనే 600 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తోందన్నారు.పెద్దపల్లి జిల్లాలో కాశ ముస్లిం వర్గానికి చెందిన 60 మంది లబ్ధిదారులను గుర్తించి, ఒక్కొక్కరికి రూ.60 వేల సబ్సిడీతో 60 రాతి కటింగ్ యంత్రాలను అందిస్తున్నామని తెలిపారు. వీటి మొత్తం సబ్సిడీ విలువ రూ.36 లక్షలు అని వివరించారు. అదేవిధంగా 600 మంది మైనారిటీ కుటుంబాలకు ఒక్కొక్కటి రూ.12 వేల విలువైన కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్నామని, వీటి మొత్తం విలువ రూ.72 లక్షలు అని చెప్పారు. పెద్దపల్లి నియోజకవర్గంలో మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని విజయరమణారావు తెలిపారు. రాఘవాపూర్‌లో మైనారిటీల శ్మశానవాటిక కోసం రెండు ఎకరాల భూమిని కేటాయించడంతో పాటు ప్రహరీ నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. పెద్దపల్లి పట్టణంలో మైనారిటీల శ్మశానవాటిక కోసం 8 గుంటల స్థలాన్ని కేటాయించామని తెలిపారు.పెద్దపల్లిలో షాదీఖానా నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు కూడా కృషి చేస్తామని పేర్కొన్నారు.మైనారిటీ కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిపి. నరేష్ కుమార్ నాయుడు, మైనారిటీ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, మైనారిటీ మహిళలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసి 'బ్రాండ్ తెలంగాణ'ను బలోపేతం చేయాలి

- సి ఎస్ సంజయ్ సాజ్జు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 25**27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి చేయాలి
ఆగస్టు 30న నీట్--పీజీ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి
జిల్లా కలెక్టర్లతో సీఎస్ సంజయ్ జాజు వీడియో కాన్ఫరెన్స్
పెద్దపల్లి నుంచి పాల్గొన్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ఆగస్టు 25: తెలంగాణను దేశ, విదేశీ పర్యాటకులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా తీర్చిదిద్దడంతో పాటు 'బ్రాండ్ తెలంగాణ'ను ప్రపంచస్థాయిలో బలోపేతం చేసేలా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.మంగళవారం వర్షాభావ పరిస్థితులు, నీట్--పీజీ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక అభివృద్ధి తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. యాదాద్రి, భద్రాచలం, బాసర, వరంగల్, ఆలంపూర్, కీసరగుట్ట, కల్వకుర్తి, మెదక్, నల్గొండ, పోచంపల్లి, కరీంనగర్, చార్మినార్, గోల్కొండ, మేడిగడ్డ, పాఖల్, మణుగూరు, కవాల్, ఏటూరునాగారం, వేదురుకొండ, నాగార్జునసాగర్ తదితర ప్రాంతాలతో పాటు బుద్ధ వాటర్ ట్రెయిల్, బౌద్ధ సర్క్యూట్‌లను సమగ్ర పర్యాటక గమ్యస్థానాలుగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు.పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, పారిశుద్ధ్యం, సూచిక బోర్డులు తదితర సందర్శకుల సౌకర్యాలను మెరుగుపరచాలని సూచించారు. ప్రతి పర్యాటక ప్రాంతానికి స్పష్టమైన అభివృద్ధి కార్యాచరణ, బాధ్యతలు, కాలపరిమితిని నిర్దేశించి పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని తెలిపారు.స్థానిక కళలు, హస్తకళలు, ఆహారం, సంస్కృతికి ప్రాధాన్యతనిస్తూ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, హోమ్‌స్టేలు, స్థానిక గైడ్ సేవలను ప్రోత్సహించాలని సీఎస్ సూచించారు. తెలంగాణ సంస్కృతి, చారిత్రక వారసత్వం, కళలు, హస్తకళలు, పండుగలు, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా 'బ్రాండ్ తెలంగాణ'కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని అన్నారు.

నీట్--పీజీ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు

ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్--పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో 17,627 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 గంటలకు ముగుస్తుందని, అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్, జనరేటర్ బ్యాకప్, వెలుతురు, వెంటిలేషన్ వంటి మౌలిక సదుపాయాలను ముందుగానే పరిశీలించాలని తెలిపారు. అభ్యర్థుల గుర్తింపు,తనిఖీలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని, మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ పరికరాలు, ఏఐ గ్లాసెస్, స్పై కెమెరాలు తదితర నిషేధిత వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని ఆదేశించారు. ప్రశ్నాపత్రాల భద్రత, గోప్యతకు పూర్తి రక్షణ కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో అన్ని శాఖలు సమన్వయంతో స్పందించాలని సూచించారు.

వర్షాభావ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్రంలో ప్రస్తుతం 22 శాతం లోటు వర్షపాతం నమోదైందని సీఎస్ తెలిపారు. సెప్టెంబర్ చివరి వరకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ నిపుణులు సూచించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.20 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యాయని, గత వానాకాలంలో సుమారు 1.38 కోట్ల ఎకరాల్లో సాగు జరిగినట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటల పరిస్థితి, సాగునీరు, తాగునీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీసీపీ బి. రామ్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, డీవైఎస్ఓ సురేష్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించవచ్చు
- గజ్వేల్.ఏడిఏ.బాబు నాయక్
- ఎంపీడీవో శ్రీనివాస్
- గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు





**రాయపోల్ఆగస్టు 25 ప్రజావాణి**సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఏ డి ఏ బాబు నాయక్ . ఎంపీడీవో శ్రీనివాస్.గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు.ఆధ్వర్యంలో మంగళవారంఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏడీఏ బాబు నాయక్.గ్రామ సర్పంచి మాసంపల్లి రాజుమాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించి పెద్ద వృక్షాలుగా పెంచాలని కోరారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా గ్రామంలో ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమ్మరి రాజు.గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్., పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బందిగ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనాన్ని కాపాడటం వల్ల సమతుల్య వాతావరణం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మన ప్రజావాణి మందమర్రి రూరల్:- ఆగస్టు 25** మొక్కలు నాటి, వాటిని సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించడం వల్ల సమతుల్య వాతావరణాన్ని నిర్మించవచ్చునని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం మండలంలోని బొక్కలగుట్ట ప్రాంతంలోని గాంధారి వనంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపిడిఓ) ఎన్ రాజేశ్వర్ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటి సంరక్షించడం వల్ల భావితరాలకు సహజమైన సమతుల్య వాతావరణాన్ని అందించవచ్చునని తెలిపారు. చెట్లతో మనకు కావలసిన సహజవాయువు, ఆరోగ్యకరమైన ఆహారం, ఆశ్రయం లభిస్తాయని, వర్షాలు సమృద్ధిగా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మంగళవారం రోజున 4 లక్షల మొక్కలను నాటడం జరిగిందని, జిల్లాకు నిర్దేశించిన 41 లక్షల మొక్కల లక్ష్యాన్ని దాదాపు 80 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటడమే కాకుండా సంరక్షించాలని, సమతుల్య వాతావరణ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐటిఐ,ఏటిసి లో మిగిలిన సీట్ల భర్తీకి వాక్ ఇన్ అడ్మిషన్స్






**మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు 25**పట్టణ ప్రభుత్వ ఐటిఐ ఏటీసీ కళాశాలలో మొదటి దఫాలో మిగిలిన సీట్ల భర్తీకి వాక్ ఇన్ అడ్మిషన్స్ నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ జి దేవానంద్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 2026 సెషన్ కొరకు ఎన్సివిటి ప్యాట్రన్ కింద వివిధ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ఐటిఐ, ఏటీసీ ట్రేడ్లలో శిక్షణ పొందడానికి ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 5 వరకు దరఖాస్తులు కోరడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు https://iti.telangana.in వెబ్ సైట్ లో తమ ధృవీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం 1గంట లోపు హాజరైన అభ్యర్థులకు మాత్రమే మెరిట్ ప్రాతిపదిక సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఆగస్టు 29 నుండి సెప్టెంబర్ 5 వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు వాక్ ఇన్ అడ్మిషన్స్ నిర్వహించబడుతుందని, పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ,ఏటిసి లో సీట్లు పొందాలనుకునే దరఖాస్తుదారులు నిర్ణీత సమయంలో ఐటిఐ రిజిస్ట్రేషన్ ఫారం తోపాటు ఎస్ఎస్సి లాంగ్ మెమో, 1 నుండి 10 వరకు బోనోఫైడ్ సర్టిఫికెట్, టిసి, కుల ధృవీకరణ పత్రం, ఇతర ధృవపత్రాల ఒరిజినల్ కాపీల తో కళాశాలకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. వాక్ ఇన్ అడ్మిషన్స్ 2026 కొరకు ఆసక్తిగల అభ్యర్థులు ఇంతకు ముందు అప్లై చేసుకోని అభ్యర్థులు కొత్తగా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని, ఇప్పటికీ నమోదు చేసుకున్న అభ్యర్థులు మళ్ళీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు వినియోగించుకోవాలని కోరారు.

## అమీనాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థులకు క్షేత్రస్థాయి శిక్షణ:నిత్య జీవితంలో ఉపయోగపడే నైపుణ్యాలపై ప్రత్యక్ష అవగాహన








**చెన్నారావుపేట ఆగస్టు 25 ప్రజావాణి** పాఠ్యపుస్తకాలలోని సిద్ధాంత పరిజ్ఞానానికే పరిమితం కాకుండా, నిత్య జీవితంలో ఎదురయ్యే ప్రాక్టికల్ అవసరాలను అర్థం చేసుకున్నప్పుడే విద్యార్థుల సమగ్ర వికాసం సాధ్యమవుతుంది. ఈ ఆలోచనతోనే చెన్నారావుపేట మండల కేంద్రంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిట్టజ్యోతి మార్గదర్శకత్వంలో 6, 7, 8వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక స్కిల్ డెవలప్‌మెంట్ (నైపుణ్యాభివృద్ధి) ప్రోగ్రామ్ మంగళవారం నిర్వహించారు. ఈ పర్యటనలో విద్యార్థులు పలు సాంకేతిక, ఉపాధి రంగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను సేకరించారు.విద్యార్థులు ముందుగా చెన్నారావుపేటలోని జన్నుతుల రాంరెడ్డి టింబర్ డిపో ను సందర్శించారు. అక్కడ భారీ కలప దిమ్మెలను యంత్రాల (మిషన్లు) సహాయంతో ఎలా కోస్తారు, వివిధ రకాల చెక్కల నాణ్యతను ఎలా గుర్తిస్తారు అనే విషయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇళ్ల నిర్మాణంలో వాడే దర్వాజాలు, కిటికీలు, వెంటిలేటర్లు మరియు ఫర్నిచర్ కోసం ఏ ఏ సైజుల కలపను ఉపయోగించాలో నిర్వాహకులు ప్రాక్టికల్‌గా కొలతలతో సహా చూపించారు. నిత్య జీవితంలో గృహ నిర్మాణ అవసరాలకు కలప ఎలా ఉపయోగపడుతుందో విద్యార్థులు ఆసక్తిగా తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థుల బృందం నర్సంపేట లోని స్థానిక ఒకేషనల్ భద్రకాళి కాలేజ్‌ను సందర్శించింది. సాధారణ విద్యతో పాటు సాంకేతిక విద్య మరియు వృత్తి విద్యా కోర్సులు నేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను కళాశాల అధ్యాపకులు వివరించారు. భవిష్యత్తులో విద్యార్థులు స్వయం ఉపాధి సాధించడానికి, సొంతంగా కాళ్లపై నిలబడటానికి ఏ ఏ విభాగాలు అందుబాటులో ఉన్నాయో వివరించి వారిలో సరికొత్త ఆలోచనలను రేకెత్తించారు.మన సంస్కృతిలో భాగమైన సాంప్రదాయ వృత్తులకు గౌరవం ఇస్తూ, కుమ్మరి వృత్తిపై ప్రత్యేక అవగాహన కల్పించారు. కుండల తయారీకి సాధారణ మట్టి సరిపోదని, ప్రత్యేకమైన బంకమట్టిని ఏ విధంగా సేకరించి పాకం పడతాడో వివరించారు. తిరిగే సారెపై (చక్రంపై) మట్టి ముద్దను ఉంచి అందమైన పాత్రలుగా మార్చే విధానాన్ని నిపుణులు ప్రత్యక్షంగా చూపించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిట్టజ్యోతితో పాటు విద్యార్థులు స్వయంగా సారె ముందుకు వచ్చి మట్టిని చేతుల్లోకి తీసుకుని కుండలను తయారు చేసి సరికొత్త అనుభూతిని పొందారు.?చేతివృత్తుల ప్రాముఖ్యతను గుర్తించడం, విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడం మరియు వారికి వృత్తుల పట్ల గౌరవ భావాన్ని పెంపొందించడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని ప్రిన్సిపాల్ చిట్టజ్యోతి తెలిపారు. సాంకేతిక విజ్ఞానంతో పాటు ప్రాక్టికల్ అవగాహన విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 10 లోగా తప్పనిసరిగా డిజిటల్ క్రాప్ సర్వే నమోదు చేసుకోవాలి



**మన ప్రజావాణి మందమర్రి రూరల్:- ఆగస్టు 25:** రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్న సన్న రకం వరి వంగడాలను సాగు చేస్తున్న రైతులు తమ విత్తన కొనుగోలు వివరాలను సంబంధిత విత్తన డీలర్ల ద్వారా ఆన్ లైన్ లో సెప్టెంబర్ 10లోగా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి మంగళవారం ప్రకటనలో సూచించారు. డిజిటల్ క్రాప్ సర్వేలో భాగంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక వాలంటీర్‌ను ఎంపిక చేసి, వారికి అవసరమైన శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇటీవల సంబంధిత వాలంటీర్లకు వారికి కేటాయించిన రెవెన్యూ గ్రామంలోని ప్రతి సర్వే నెంబర్ వారీగా పంట వివరాలను డిజిటల్ క్రాప్ సర్వేలో నమోదు చేస్తారని తెలిపారు. రైతులు డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహించే వాలంటీర్లకు పూర్తిగా సహకరించి, తమ పొలాల్లో సాగు చేస్తున్న పంటల వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని కోరారు. విత్తన కొనుగోలు వివరాలతో పాటు డిజిటల్ క్రాప్ సర్వేలో నమోదైన పంట వివరాలను సంబంధిత మార్కెటింగ్ అధికారులకు అందించడం జరుగుతుందని, తద్వారా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన సన్న రకం వరి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ ప్రయోజనం పొందే అవకాశం ఉంటుందని వివరించారు. సన్న రకం వరి సాగు చేస్తున్న రైతులందరూ సెప్టెంబర్ 10 లోగా విత్తన కొనుగోలు వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయించుకోవడంతో పాటు, డిజిటల్ క్రాప్ సర్వేలో తమ పంట వివరాలను సర్వే నెంబర్ల వారీగా తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని కోరారు.

# వడ్డెర కాలనీలో వన మహోత్సవ సందడి



**రాయికల్; ఆగస్టు 25(ప్రజావాణి)** రాయికల్ మండలం వడ్డెర కాలనీ గ్రామ పంచాయతీలో సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా గ్రామంలో వివిధ రకాల మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని, పచ్చదనం, పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమని సర్పంచ్ చంద్రశేఖర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు పంచాయతీ కృషి చేస్తోందని, ప్రభుత్వం అందిస్తున్న మొక్కలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోదాసు రాజేష్, పంచాయతీ కార్యదర్శి మహ్మద్ అమీర్, కారోబార్ జలంధర్, వార్డు మెంబర్లు బోదాసు లక్ష్మి, వెంకట్, సూర మాధురి, మురళి, పల్లపు అశోక్, బోదాసు రాజేశ్వరి, రాజారెడ్డి, పల్లపు వెంకటి, బోదాసు వెంకవ్వ, రాజయ్య, బోదాసు లక్ష్మి నారాయణ, మేటి సుజాత, లక్ష్మి, ఆశా వర్కర్ సుమలత, మనేగండ్ల పోచయ్య, దేవల్ల బుడ్డయ్యతో పాటు గ్రామ ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి








**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 25(ప్రజా వాణి )** బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నెలకొల్పి ఈ ప్రాంత గిరిజన యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి జలగం ప్రవీణ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ గార్ల మండల మహాసభ మద్దివంచ గ్రామంలో ధూపాటి ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని అన్నారు. విభజన హామీ చట్టంలో బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చెప్పి ఇంతవరకు నాణ్యత లేదంటూ వాయిదా వేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే మహబూబాబాద్ జిల్లా ప్రజలకు సుమారు 20వేల మందికి ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు. దున్నపోతు మీద వర్షం పడ్డట్టే బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి రాష్ట్ర హక్కులను ఢిల్లీలో అడగడంలో పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. రానున్న కాలంలో అఖిలభారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యోగాల కోసం ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. అనంతరం గార్ల మండల ఏఐవైఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బాదం రాజేష్, ఇరుగు వెంకటేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్, తోకల ఉదయ్, రాంబాబు, వేణు, శ్రీకాంత్, అనిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీరంగూడ ఆలయ అభివృద్ధికి కార్యాచరణ





**అమీన్పూర్, ఆగస్టు 25 (ప్రజావాణి):** దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు బీరంగూడలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ఈవో దేవనాదం, చైర్మన్ సుధాకర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, అర్చకులు, సిబ్బందితో సమావేశమయ్యారు. ఆలయ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

# విద్య, వైద్యానికి ప్రభుత్వ ప్రాధాన్యత...!

- రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ఖమ్మం లో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ ను ప్రారంభించిన మంత్రి






**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం మంత్రి, స్థానిక జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రూ. 2375 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజాహితం కోసం విద్య, వైద్యం పై పెట్టే ఖర్చు, భవిష్యత్తు పెట్టుబడి అన్నారు.

జిల్లాలో వైద్య కళాశాల పూర్తయ్యే నాటికి మనకు ఇంకొక 200 పడకల ఆసుపత్రి కావాలని, అది ఎక్కడ కట్టాలని స్థల నిర్ధారణ చేస్తే, ముఖ్యమంత్రిని అడిగి దాన్ని కూడా మంజూరు చేయిస్తానని తెలిపారు. ఓల్డ్ బిల్డింగ్ శిథిలావస్థలో వుందని, పరిశీలించి, దాన్ని తొలగించడానికి ప్రతిపాదనలు ఇస్తే, మొత్తం స్థలాన్ని ప్రణాళికాబద్ధంగా వినియోగంలోకి తెస్తామన్నారు. ఎక్కువ స్థలం ఇంకా మిగిలిపోయింది దాన్ని ఏ రకంగా వాడుకుంటాం ఈ యొక్క హాస్పిటల్ కి సంబంధించినటువంటి వచ్చే బాధితులు, సహాయకులు సౌకర్యవంతంగా వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. పార్కింగ్ ఎక్కడ ఉంటే బాగుంటది, బిల్డింగ్స్ మీద సోలార్ కి వెళ్తే మీ పవర్ ఖర్చులు కూడా లేకుండా చూసుకోవచ్చన్నారు.

రోగులకి సకల సౌకర్యాలు ఉండాలని, హైదరాబాదులా ఖమ్మం హాస్పిటల్లో అన్ని సౌకర్యాలు దొరుకుతాయి అనే విశ్వాసాన్ని నమ్మకాన్ని ఖమ్మం జిల్లా ప్రజలకే కాకుండా చుట్టుపక్కల జిల్లా ప్రజలకి కల్గించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా అని రంగాలలో అగ్ర భాగాన ఉండాలని మంత్రి అన్నారు. రహదారులు, మునిసిపాలిటీ కార్పొరేషన్, హాస్పిటల్స్, విద్యాలయాలు, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, ప్రభుత్వం ఆస్తులు అన్ని తీర్చిదిద్దాలని, అవి వేరే జిల్లా వాళ్ళకి ఆదర్శంగా వుండాలని తెలిపారు. మనం కష్టపడితే ఫలితాలు వస్తాయని, ఆ ఫలితాలు రాష్ట్రం మొత్తానికి వ్యాపిస్తాయని అన్నారు.

పట్టణ రహదారులు కూడా అందరిని సమన్వయం చేసుకొని చక్కగా అవుతున్నాయన్నారు. ప్రజల యొక్క అభీష్టం మేరకు వాళ్ళ అవసరాలకు తగ్గట్టుగా కార్పొరేషన్ అభివృద్ధి జరగాలన్నారు.

జిల్లా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ కాకుండానే, ఇంకా అవసరమైనటువంటి అన్ని కార్యక్రమాల్ని కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్నటువంటి వైద్య సౌకర్యాలు మెరుగుపరచడానికి చర్యలు చేపట్టాలన్నారు.

రాష్ట్రాన్ని, దేశాన్ని ముందుకు తీసుకెళ్లగలుగుతానే విశ్వాసంతోటి విద్య, వైద్యం పై చేసే ఖర్చు భవిష్యత్తుకు పెట్టుబడని, ఈ పిల్లలు రేపు ఈ రాష్ట్రానికే కాదు ఈ దేశానికి మనకి ఒక ఆస్తి అని తెలిపారు . డాక్టర్స్ కావచ్చు, ఇంజనీర్స్ కావచ్చు, చదువుకున్నటువంటి ప్రతి బిడ్డ కూడా ఈ దేశం ఆస్తి అందుకనే మనం ఆస్తి మీద పెట్టుబడి పెట్టి ఆస్తిని మనం జాగ్రత్త చేసుకుంటే ఆస్తి ద్వారా ఈ రాష్ట్రం ఈ దేశం సుఖంగా సౌభాగ్యంగా ఉండే అవకాశం ఉంటదని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల పటిష్టానికి చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రి లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ దుర్గా ప్రసాద్, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. శంకర్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రేశంలో అక్రమ కట్టడాల బాగోతం..

- హెచ్ఎండీఏ అనుమతుల పేరుతో బిల్డర్ల ఘరానా మోసం!
- సెట్‌బ్యాక్ లేకుండానే ఐదు అంతస్తులు..
- కొనుగోలుదారులకు మాయమాటలు
- అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?








**పటాన్‌చెరు, ఆగస్టు 25 (ప్రజావాణి):** పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొందరు బిల్డర్లు “హెచ్ఎండీఏ అనుమతులు ఉన్నాయి” అంటూ ప్రచారం చేస్తూ, భవన నిర్మాణ నిబంధనలను పక్కనపెట్టి సెట్‌బ్యాక్‌లు లేకుండానే ఐదు అంతస్తుల వరకు నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతుల పేరుతో కొనుగోలుదారులను ఆకర్షించి ఫ్లాట్లు విక్రయిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

హెచ్ఎండీఏ అనుమతి ఉందంటూ నిబంధనలకు తూట్లు?

హెచ్ఎండీఏ అనుమతి ఉందని చెప్పడం మాత్రమే కాకుండా.. క్షేత్రస్థాయిలో జరుగుతున్న నిర్మాణం ఆమోదిత ప్లాన్‌కు అనుగుణంగా ఉందా? సెట్‌బ్యాక్‌లు నిబంధనల ప్రకారం ఉన్నాయా? అనుమతించిన అంతస్తులకే నిర్మాణం పరిమితమైందా? అనే అంశాలను అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. సెట్‌బ్యాక్‌లు లేకుండా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడితే భవిష్యత్‌లో పార్కింగ్, డ్రైనేజీ, అత్యవసర సమయాల్లో అగ్నిమాపక వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కొనుగోలుదారులు బలికావద్దు.

బిల్డర్ల మాటలను నమ్మి ఫ్లాట్లు కొనుగోలు చేసిన తర్వాత అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకుంటే తీవ్రంగా నష్టపోయేది అమాయక కొనుగోలుదారులేనని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఫ్లాట్ కొనుగోలు చేసే ముందు హెచ్ఎండీఏ అనుమతి, ఆమోదిత బిల్డింగ్ ప్లాన్, సెట్‌బ్యాక్‌లు, అనుమతించిన అంతస్తుల సంఖ్య తదితర వివరాలను పూర్తిగా పరిశీలించాలని సూచిస్తున్నారు.

అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని బహుళ అంతస్తుల నిర్మాణాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టి.. అనుమతుల్లో పేర్కొన్న వివరాలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న నిర్మాణాలకు మధ్య తేడా ఉందా లేదా అన్నది పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు తేలితే సంబంధిత బిల్డర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు పూర్తయ్యే వరకు వేచి చూడకుండా నిర్మాణ దశలోనే అధికారులు కొరడా ఝుళిపించాలని స్థానికులు కోరుతున్నారు. హెచ్ఎండీఏ అనుమతుల పేరుతో నిబంధనలను ఉల్లంఘిస్తున్న నిర్మాణాలపై అధికారులు తక్షణమే దృష్టి సారించి, కొనుగోలుదారుల ప్రయోజనాలను కాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- వన మహోత్సవంలో గ్రామ సర్పంచ్ తోడేటి శ్రీనివాస్
- మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఐలయ్య







**జమ్మికుంట ఆగస్టు 25 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో టేకుర్తి మోడల్ స్కూల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగిందిఈ కార్యక్రమానికి టేకుర్తి మోడల్ స్కూల్ లోగ్రామ సర్పంచ్ శ్రీనివాస్ పాఠశాల ప్రాంగణంలోమొక్కలునాటారుఈ సందర్భంగా సర్పంచ్ తోడేటి శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేం దుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారుమొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విద్యార్థులకు సూచించారువిద్యార్థులు చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని పాఠశాలలు గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేందుకు ప్రతిఒక్కరూకృషిచేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఐలయ్య సెక్రెటరీ సురేష్ వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ సువర్ణ మోడల్ స్కూల్ టీచర్స్ గ్రామ పంచాయతీ గ్రామ వార్డు సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# గిరిజన అభ్యర్థులకు ఏజెన్సీ ధ్రువపత్రాలు జారీ చేయాలి..

- “ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు
- “జాటోత్.హుస్సేన్ నాయక్ “



**బూర్గంపాడు, (ప్రజావాణి) ప్రతినిధి ఆగస్టు 26:** పోలీసు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే గిరిజన అభ్యర్థులకు ఏజెన్సీ ధ్రువపత్రాలు జారీ చేయాలని జిల్లా రెవెన్యూ అధికారులను జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కోరారు. గిరిజన అభ్యర్థుల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. జిల్లాలో గిరిజనుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు 100 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గిరిజన చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు వారి హక్కులను పరిరక్షించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ గారికి లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని గిరిజన చట్టాలు పటిష్టంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనులతోనే భర్తీ చేసేలా చూడాలని కోరారు. అదేవిధంగా గిరిజనులకు సంబంధించిన భూములపై హక్కులను పరిరక్షించాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. గిరిజనులపై దాడులను అరికట్టడంతో పాటు వారికి న్యాయం జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది హక్కుల లంబాడి పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ బానోత్, జిల్లా అధ్యక్షులు మంగీలాల్ నాయక్ భూక్యా, గుగులోత్ మోహన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్, మాలోత్ బాలు నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షులు జబ్బార్ లాల్, జంపన్న నాయక్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవం ఒక సామాజిక బాధ్యత

● జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 25(ప్రజా వాణి )** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అటవీశాఖ అధికారి బి.లావణ్య తో కలిసి ఈదులపూసపల్లి లేక్ వ్యూ నేచర్ పార్క్,చెరువు ప్రాంతంలో కలిసి మొక్క నాటి,నీరు పోశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడానికి విస్తృతంగా మొక్కలు నాటడమే ఏకైక మార్గమని పేర్కొన్నారు.కేవలం మొక్కలు నాటడంతో సరిపెట్టకుండా, వాటికి ట్రీ-గార్డులు ఏర్పాటు చేసి, క్రమం తప్పకుండా నీరు పోసి కాపాడే బాధ్యతను సంబంధిత అధికారులు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, రహదారుల ఇరువైపులా నాటిన మొక్కల ఎదుగుదలను ఎప్పటికప్పుడు జియో-ట్యాగింగ్ ద్వారా పర్యవేక్షించాలని అన్నారు.అడవుల విస్తీర్ణాన్ని పెంచడం, పచ్చదనాన్ని కాపాడుకోవడం మనందరి ప్రాథమిక కర్తవ్యమని గ్రహించి ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్నారు.నాటిన ప్రతి మొక్కను కాపాడినప్పుడే వన మహోత్సవ లక్ష్యం నెరవేరుతుందని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని తెలిపారు.వన మహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, ప్రకృతిని పరిరక్షించే సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పిడి పురుషోత్తం,డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ఫారెస్ట్ డివిజనల్ అధికారి ఏ. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ వినోద్, ఎఫ్ ఆర్ ఓ సురేష్, మహబూబాబాద్ మునిసిపల్ చైర్మన్ జ్యోతి, మహబూబాబాద్ తాహసిల్దార్ రాజేశ్వర్, స్థానిక కౌన్సిలర్,మీడియా ప్రతినిధులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పంటకుంటలు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలి.
- వన మహోత్సవ లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి.
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-**పంట కుంటలు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని, వన మహోత్సవ లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.
మంగళవారం హైదరాబాద్
లోని సచివాలయం నుంచి గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య, ప్రత్యేక కమిషనర్ శ్రీలక్ష్మితో కలిసి మంత్రి దనసరి అనసూయ సీతక్క , ఉపాధి హామీ పనులు, పంటకుంటల నిర్మాణం, మహిళా సంఘాల భవనాల నిర్మాణం, నూతన చేయూత పింఛన్ల మంజూరు, వన మహోత్సవం తదితర అంశాలపై అన్ని జిల్లాల జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ములుగు జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్‌రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6.18 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 5.32 కోట్ల మొక్కలు నాటి 86 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతోపాటు ప్రతి మొక్కకు క్రమం తప్పకుండా నీరు అందించాలని సూచించారు. మొక్కలకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా రహదారుల వెంట చేపట్టిన మొక్కల పెంపకంలో రక్షణ ఏర్పాట్లు పటిష్టంగా ఉండేలా చూడాలని తెలిపారు.వన మహోత్సవంలో ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేయాలని మంత్రి సూచించారు. మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర్తయినట్లు భావించకుండా వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి, నూరు శాతం మనుగడ సాధించాలని స్పష్టం చేశారు.
ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని ఆదేశించారు. పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే పని అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కూలీలకు నిరంతరం ఉపాధి కల్పించేందుకు ప్రతి గ్రామ పంచాయతీలో తగినన్ని పనుల జాబితాను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. కూలీల సమీకరణ బాధ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టంగా అప్పగించడంతోపాటు ఎన్ఎంఎంఎస్ విధానంలో కూలీల హాజరు నమోదును ప్రతిరోజూ పర్యవేక్షించాలని తెలిపారు.మంజూరైన పంటకుంటల పనులను వెంటనే ప్రారంభించి, ఉపాధి కల్పనతోపాటు నీటి సంరక్షణకు ఉపయోగపడే శాశ్వత ఆస్తులుగా అభివృద్ధి చేయాలని మంత్రి ఆదేశించారు. తక్కువ పనితీరు కనబరుస్తున్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి, స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశిస్తూ పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఆదివాసీ, గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్‌డ్యామ్‌లు, పంటకుంటలు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన, నీటి సంరక్షణ, జీవనోపాధికి ఉపయోగపడే ఆస్తుల సృష్టి ఏకకాలంలో జరిగేలా ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయాలని మంత్రి సీతక్క సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఓ రవీందర్, డీపీఓ వెంకయ్య, డిప్యూటీ సీఈఓ, ఏపీడీ, డీపీఎం, ప్లాంటేషన్ మేనేజర్, డీఆర్‌పీ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని ర్యాలీ

- స్కాలర్షిప్స్ విద్యార్థులకు ఇస్తున్న దానం కాదు
- కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తుంది
- పి డి ఎస్ యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ అధ్యక్షతన
- అనిల్ సాయిబోలా పిడి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి






**జమ్మికుంట ఆగస్టు 25 (ప్రజావాణి)**జమ్మికుంట బస్టాండ్ నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని ర్యాలీ నిర్వహించడం జరిగిందికాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలైనా నేటికీ ప్రజా పాలన అంటూ ఉదరగొట్టడమే తప్ప విద్యార్థులకు ఇచ్చే రియంబర్స్మెంట్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు మెదపడం లేదని పి డి యస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలాఅన్నారు విద్యార్థులుమాస్కాలర్షిప్,రియంబర్స్మెంట్ మాకు ఇవ్వాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారుస్కాలర్షిప్స్ అంటే పాలక ప్రభుత్వాలు కేవలం ఒక సంక్షేమ పథకంలా చూస్తూ నిర్లక్ష్యం చేస్తున్నరు తప్ప అదొక సామాజిక సమస్యగా సామాజిక బాధ్యతగా చూడడం లేదని అన్నారుపాలక ప్రభుత్వాలు రేయంబర్స్మెంట్ విషయంలో ఆలస్యం చేయడం కారణంగా విద్యార్థులు పరీక్ష ఫీజులుపుస్తకాలఫీజులుప్రయాణ కర్చులు,హాస్టల్ ఫీజులుల్యాబ్ ఇతర సౌకర్యాల ఖర్చులు కట్టలేని పరిస్థితి ఏర్పడే ఒత్తిడి గురై ఇంజనీరింగ్,మెడికల్ ఫార్మసీ,డిగ్రీ,ఇంటర్ విద్యార్థులు డ్రాపౌట్స్ అవుతూ పై చదువులకు వెళ్లలేక పోతున్నారని అన్నారు విద్యార్థుల ఖాతాల్లోకి స్కాలర్షిప్స్ వేయడంలో ఆలస్యం కారణంగా పేద విద్యార్థుల భవిష్యత్తుకు గొడ్డలిపెట్టుగా ప్రభుత్వ విధానం ఉందని వారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే కమిటీల పేరుతోనే కాలయాపన చేయడం మూలంగా విద్యాసంస్థలు రోడ్డెక్కి బందులు పాటించినా విద్యార్థులు మంత్రుల ఇండ్లు ముట్టడించిన ప్రభుత్వాలు తీరు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆఖరికి కోర్టులు సైతం చొరవ చేసుకొని విద్యార్థులకు రియంబర్స్మెంట్ ఇవ్వాల్సిందే అని ఆదేశాలు జారీ చేసిన ఏమాత్రం సోయి లేకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బేఖాతరు చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా పేద విద్యార్థులకు ఆర్థిక సహకారంగా ఉన్న రియంబర్స్మెంట్ ను కొనసాగిస్తూ పెండింగ్ లో ఉన్న 10వేల కోట్లను తక్షణమే విద్యార్థులకు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం పిడిఎస్యు నిర్మాణం విద్యారంగ సమస్యల పైనక్లాస్.బోధించారుకార్యక్రమంలో పి డి యస్ యూ జిల్లా కార్యదర్శి లోకిని మల్లేష్, జిల్లా నాయకులు తాళ్లపల్లి విష్ణు, యశ్వంత్, వంశీ,శ్రీవిద్య, సంజన,అనన్య,తదితరులు పాల్గొన్నారు.

# భిక్కనూర్ సిద్ధార్థ విద్యాలయంలో ఘనంగా వన మహోత్సవం




**భిక్కనూర్, ఆగస్ట్ 25 ( ప్రజావాణి):**సిద్ధార్థ విద్యాలయంలో వన మహోత్సవం సందర్భంగా “ఏక్ పేడ్ మాకే నామ్” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం ప్రాధాన్యతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకున్నారు. పచ్చని చెట్లు మానవ జీవనానికి, ప్రకృతి సమతుల్యతకు ఎంతో అవసరమని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా పాఠశాలలో గ్రీన్ డే కార్యక్రమాన్ని కూడా నిర్వహించి, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు గ్రీన్ డే వేడుకల్లో ఉత్సాహం గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ సుధాకర్ మాట్లాడుతూ.. ప్రకృతి విలువను ప్రతి ఒక్కరూ గుర్తించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు. గ్రామంలో సిద్ధార్థ విద్యాలయం విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడమే తమ పాఠశాల లక్ష్యమని పేర్కొన్నారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సుధాకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల తహసిల్దార్ ఆఫీస్ లో పైసలు ఇస్తేనే ఫైలు ముందుకు




**ప్రజావాణి ఆగస్టు 25** జయశంకర్ జిల్లా చిట్యాల తాసిల్దార్ ఆఫీసులో ఒక్కో సర్టిఫికెట్ ఒక్కో రేటు అటెండర్ లతో బీరసారాలు ఒక చేతిలో పైసాలు పెట్టు మరో చేతి లో ఫైల్ పెట్టు వేల రూపాయలు దండుకుంటున్న అధికారులు నెలలకు నెలలు అధికారుల చుట్టూ ఆఫీసుల చుట్టూ తిరిగిన కానీ కులం ఆదాయ ధ్రువీకరణ పత్రలు చెయ్యకపోవడం రేషన్ కార్డులో పేరు తొలగించాలంటే 500 నుంచి 1000 రూపాయల వరకు ఇయాల్సిందే అదే పైసలు ఇస్తే ఒకేరోజు సర్టిఫికెట్ లు వస్తాయి లేకపోతే ఆఫీసుల చుట్టూ నెలల తరబడి తిరగాల్సిందే తక్షణమే తగిన అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు...

- నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్,ప్రణవ్ తోనే సాధ్యం..
- గంధ్రపల్లి,గూడూరు గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్,బీజేపీ నాయకులు..




కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జమ్మికుంట మండలం గంద్రపల్లి గ్రామం నుండి గ్రామ ఉపసర్పంచ్ బీరెందర్,50 మంది కార్యకర్తలు,కమలాపూర్ మండలం గూడూరు నుండి బీజేపీ,బిఆర్ఎస్ నాయకులు మండల అధ్యక్షుడు పరశురాం ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్లు,నూతన రేషన్ కార్డులు,సన్నబియ్యం,రైతు భరోసా,సన్న వడ్లకు బోనస్ లాంటి అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామని వాటితో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పరశురాం,కార్తీక్, సీనియర్ నాయకులు సాయిని రవి,పొనగంటి మల్లయ్య,గూడూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హుజురాబాద్ మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించండి...

- మంత్రి పొన్నంను కలిసి వినతి పత్రం అందజేసిన ఇంచార్జి ప్రణవ్,మున్సిపల్ పాలకవర్గం..
- సానుకూలంగా స్పందించిన మంత్రి..




హుజురాబాద్ మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్,కౌన్సిలర్లు.మంగళవారం రోజున సైదాపూర్ మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,వైస్ చైర్ పర్సన్ అంజలి,కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హసన్‌పర్తిలో విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తన.. వార్డెన్‌పై పోక్సో కేసు



**మన ప్రజావాణి న్యూస్ , హసన్‌పర్తి** హనుమకొండ జిల్లా హసన్‌పర్తి రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వార్డెన్‌పై పోలీసులు పోక్సో కేసు నమోదు చేసినట్లు సమాచారం.వార్డెన్ ప్రవర్తనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ విద్యార్థిని విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేసింది. దీంతో తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బాధిత విద్యార్థిని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.ఈ ఘటనపై పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది. విద్యార్థినుల భద్రత విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని



**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :** అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ కీమ్యా నాయక్ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో అదనపు కలెక్టర్ మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం నర్సరీ పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవాటుగా పెట్టుకోవాలని, అదేవిధంగా వాటిని సంరక్షించే బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ఆయా డిపార్ట్మెంట్లకు ఇచ్చిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని ప్రస్తుతము వర్షాలు కురుస్తున్నందున ఈ వాతావరణ పరిస్థితులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ విభూది మహేశ్వరి వార్డ్ ఇన్చార్జి చీర్ల ఆంజనేయులు మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ చీర్ల రాములు వార్డ్ మున్సిపాలిటీ ఆఫీసర్ బాలకృష్ణ చీర్ల నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు

# రేషన్ కార్డుల ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే..

- సర్పంచి చైతన్య నాగరాజు
- మునిగల వీడు లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**ప్రజావాణి,నెల్లికుదురు:** అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసి, ప్రస్తుతం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని సర్పంచి బొల్లికొండ చైతన్య నాగరాజు అన్నారు. మండలం లోని మునిగలవీడులో సర్పంచ్ చైతన్య నాగరాజు మంగళవారం అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేసి పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు రాష్ట్రంలో రేషన్ కార్డులు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని గుర్తు చేశారు. సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యాన్ని ఇస్తూ అర్హులందరికి స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడంతో పేదలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. స్మార్ట్ కార్డులతో బహుళ ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు కిరణ్,జిపిఓ అఫ్జల్,రేషన్ డీలర్ తూము వెంకన్న, నాయకులు శ్రీరంగం శీను తుప్పతూరి రాజు,బొల్లెపల్లి విక్రమ్,కాడబోయిన శ్రీను,కొలిపాక ఉప్పలయ్య కారోబార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలి

- ఎంపీడీవో నరసింహారావు, సర్పంచ్ పుల్లమ్మ,



**చిలుకూరు, ఆగస్టు 25 (ప్రజావాణి):** నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకునే బాధ్యత గ్రామ ప్రజలపై ఉందని ఎంపీడీవో, ముక్క పాటి నరసింహారావు, సర్పంచ్ కొల్లు పుల్లమ్మ, అన్నారు. చిలుకూరు మండల వ్యాప్తంగా మెగా ప్లాంటేషన్ లో భాగంగా మంగళవారం 12 వేల, మొక్కలను నాటడం జరిగింది. చిలుకూరు గ్రామంలో 12 వందల, మొక్కలు నాటడం జరిగిందని ఏపీవో,నిర్మల తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, సర్పంచ్, మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటికి క్రమం తప్పకుండా నీరు అందించి సంరక్షించినప్పుడే లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ, ప్రసాద్, టి ఏ,మాధవి, ఉప సర్పంచ్, బెల్లంకొండ నాగయ్య, పంచాయతీ కార్యదర్శి షరీఫుద్దీన్, కాంగ్రెస్ నాయకులు కొల్లు నాగయ్య, మాజీ ఎంపీటీసీ బెల్లంకొండ రమణ,వార్డు మెంబర్స్, బెల్లంకొండ సైదులు, నూకపంగు సతీష్, మేట్, రామకృష్ణ, జిపి సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

# చిట్యాల తహసిల్దార్ ఆఫీస్ లో పైసలిస్తేనే ఫైలు ముందుకు



**ప్రజావాణి ఆగస్టు 25** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల తాసిల్దార్ ఆఫీస్ లో సర్టిఫికెట్ కు ఒక్కో రేటు ముందుగానే అటెండర్లు బీరసారాలు ఒక చేతిలో పైసలు పెట్టు మరో చేతిలో ఫైల్ పెట్టు వేల రూపాయలు దండుకుంటున్న అధికారులు నెలలకు నెలలు తాసిల్దార్ ఆఫీస్ చుట్టూ ఎన్ని రోజులు తిరిగినా కులం ధ్రువీకరణ సర్టిఫికెట్ చేయకపోవడం ఒక రేషన్ కార్డులో పేరు తొలగించాలంటే 500 నుండి 1000 రూపాయల వరకు పైసలు ఇవ్వాల్సిందే అదే పైసలిస్తే ఒకేరోజులో సర్టిఫికెట్లను ఇస్తారు తక్షణమే అధికారులు స్పందించి దరఖాస్తుదారుల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు

# నెల్లికుదురు మోడల్ స్కూల్లో"తీజ్"

- ఆడి పాడిన స్టూడెంట్స్ టీచర్స్..




**ప్రజావాణి,నెల్లికుదురు:** గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే తీజ్ వేడుకను మోడల్ స్కూల్లో మంగళవారం సాంస్కృతిక కార్యక్రమంగా ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గిరిజన సంప్రదాయ దుస్తులను ధరించి నృత్యాలను చేస్తూ సంబురంగా ఆడి పాడారు. దీంతో పాఠశాల కళాశాల ఆవరణమంతా పండుగ వాతావరణం నెలకొంది. అంతకుముందు పాఠశాలలో గిరిజనులు తీజ్ పండుగ పురస్కరించుకొని తమ తండాలలో పందిళ్ళు,వేసి గోధుమలను బుట్టలలో పెంచిన తరహాలోనే పాఠశాలలో సైతం ఆ సాంప్రదాయాన్ని ఆచరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జి.ఉపేందర్ రావు మాట్లాడుతూ, తీజ్ పండుగ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వేడుక,సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడంతో పాటు పరస్పర గౌరవం, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బీపీ మండల్ 109వ జయంతి ఉత్సవాలు



**చిలుకూరు ఆగస్టు 25 (ప్రజావాణి):** భారత స్వాతంత్రోద్యమం మహోదృతంగా సాగుతున్న కాలంలో ఆగస్టు 25 న 1918లో బీపీ మండల్ ఉత్తరప్రదేశ్లోని కాశీలో జన్మించారు బీపీ మండల్ పూర్తి పేరు బిందెశ్వర్ ప్రసాద్ మండల్ స్వాతంత్రోద్యమంలో ఆయన చురుకుగా పాల్గొన్నారు ఆయన నిరంతరం పోరాడినాడు చాలాకాలం కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పాల్గొని బీసీ హక్కుల కోసం కృషి చేసినాడు స్వాతంత్ర్య అనంతరం బీహార్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పదవిని అధిష్టించి బీసీ హక్కుల గురించి ముఖ్యమంత్రి పదవి నీ కూడా లెక్కచేయకుండా రాజీనామా చేసి వెనుకబడిన తరగతుల ను ఉద్ధరించడానికి కృషి చేశాడు 1979లో మొరార్జీ దేశాయ్ నియమించిన రెండవ బీసీ కమిషన్ అధ్యక్షుడిగా ఉండి 27% రిజర్వేషన్లతో బీసీలకు హక్కులు సాధించి రిపోర్టు సబ్మిట్ చేసినాడు ఆ మహానుభావుని 109 వ జన్మదినాన్ని ఈరోజు చిలుకూరు బాపూజీ గ్రంథాలయంలో ఘనంగా జరుపుకున్నాము ఈ కార్యక్రమంలో పుట్టపాక అంజయ్య డాక్టర్ గంగాధర్ రావు ఉపాధ్యాయులు కైలాసం వెంకటేశ్వర్లు కొండా వెంకయ్య మండవ వీరస్వామి సురగాని లింగయ్య పాఠశాల విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మహిళా సంఘాల... భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్...

**ఉమ్మడి రేగొండ మండలం రిపోర్టర్ ఆగస్టు 25( మన ప్రజావాణి):-** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరి కొత్తపల్లి మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో మహిళా సంఘాలకు సంబంధించిన వివో (ఐూ) భవనశీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతకు స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వివో భవనాల నిర్మాణం పూర్తయిన తర్వాత మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, ఆర్థిక కార్యకలాపాల నిర్వహణకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.ముఖ్యమంత్రి..రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి, రైతుల సంక్షేమం, పేదల జీవన ప్రమాణాల మెరుగుదలకు కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమశీలో గోరుకొత్తపల్లి





తహసీల్దార్. హేమ.. ఎంపీడీవో సురేష్..మార్కెట్ చైర్మన్ గుంటోజ్.. క్రిష్టయ్య...మాజీ జెడ్పిటిసి.. సాయిని విజయ ముత్యం... పిఎసి స్..చైర్మన్ నడిపెల్లి విజ్జ న్ రావు. కోటంచ ఆలయ చైర్మన్... నాయినేని సంపత్ రావు. జిల్లా కాంగ్రెస్ నాయకులు. మోడెం.. ఉమేష్ గౌడ్..కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓం ప్రకాష్. చెన్నాపూర్ సర్పంచ్ పల్లెబోయిన బిక్షపతి ఉప సర్పంచ్ తోట సారంగపాణి. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు అల్లే దేవేందర్. జిల్లా మార్కెట్ డైరెక్టర్ తిరుపతి. తౌటి అశోక్.. అంగన్వాడి సూపర్వైజర్.. అల్లే..విజయ మహిళా సంఘం మండల అధ్యక్షులు లడే శోభ.సీఏ.ఓ న్నాల స్వప్న. ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత

**భిక్కనూర్, ఆగస్ట్ 25 ( ప్రజావాణి ):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయుల కొరత సమస్యగా మారుతోంది. భిక్కనూర్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో కీలక సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేకపోవడం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తోంది.భిక్కనూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుల పోస్టు ఖాళీగా ఉండటంతో విద్యార్థుల చదువుపై ప్రభావం పడుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా తిప్పాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు లేకపోవడం కూడా విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిందని వారు పేర్కొంటున్నారు.ఉపాధ్యాయుల నియామకం కోసం సంబంధిత అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందించినప్పటికీ స్పందన అంతంతమాత్రంగానే ఉందని పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో క్రమంగా




నమ్మకం పెరుగుతూ, తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్న సమయంలో ఇలాంటి కీలక సబ్జెక్టుల ఉపాధ్యాయుల కొరత ఏర్పడటం ఆందోళన కలిగించే అంశమని వారు అంటున్నారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించాలంటే అన్ని సబ్జెక్టులకు అవసరమైన స్థాయిలో ఉపాధ్యాయులు అందుబాటులో ఉండటం అత్యంత అవసరమని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఒక సబ్జెక్టుకు ఉపాధ్యాయుడు లేకపోవడం వల్ల ఆ సబ్జెక్టులో విద్యార్థుల అభ్యసన సామర్థ్యంపై దీర్ఘకాలిక ప్రభావం పడే అవకాశం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి భిక్కనూర్, తిప్పాపూర్తో పాటు మండలంలోని ఉపాధ్యాయుల కొరత ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలను గుర్తించి, ఖాళీగా ఉన్న పోస్టులను పూర్తిస్థాయిలో భర్తీ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే మౌలిక వసతులతో పాటు అవసరమైన సంఖ్యలో ఉపాధ్యాయులను అందుబాటులోకి తీసుకురావాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పన్నూర్ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ వినతి

- ఆర్జీ-3 జీఎం సుంకరి మధుసూదన్‌కు వినతిపత్రం అందజేసిన సర్పంచ్ చిందం మహేష్

**రామగిరి/పెద్దపల్లి ఆగస్టు 25 ప్రజావాణి:** రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్ మంగళవారం ఆర్జీ--3 జీఎం కార్యాలయంలో జీఎం సుంకరి మధుసూదన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న పలు ఇబ్బందులను ఆయన జీఎం దృష్టికి తీసుకెళ్లారు. పన్నూర్ సెంటర్, శ్రీలంక క్వార్టర్స్ వద్ద ఉన్న సింగరేణి బస్‌షెల్టర్లలో చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా మారాయని సర్పంచ్



తెలిపారు. వర్షాకాలంలో నీరు నిలిచి దోమల బెడద పెరుగుతోందని పేర్కొంటూ, వెంటనే వీటిని శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే వకీల్‌పల్లె, విద్యానగర్ ప్రాంతాల్లోని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థలో సరైన చాంబర్లు లేక మురుగునీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని వివరించారు. అవసరమైన చోట కొత్త చాంబర్లు ఏర్పాటు చేసి, డ్రైనేజీని పూర్తిస్థాయిలో శుభ్రపరచి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా, పన్నూర్ సెంటర్ నుంచి ఏఎల్‌పీ మైన్ వరకు, గ్రామంలోని ప్రధాన రహదారులు మరియు కూడళ్లలో రాత్రివేళల్లో సరైన వెలుతురు లేక సింగరేణి కార్మికులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా ముఖ్యమైన ప్రాంతాల్లో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామ ప్రజలు, కార్మికుల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకుని, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి వీలైనంత త్వరగా ఈ సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ చిందం మహేష్ జీఎంను విజ్ఞప్తి చేశారు.

# సమయపాలన తప్పనిసరి.. భూ సమస్యల పరిష్కారంపై దృష్టి

- డీటీ, సీనియర్ అసిస్టెంట్ పనితీరుపై ఆర్డీవో ఆగ్రహం
- తహసీల్దార్ కార్యాలయా న్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎస్ వెంకన్న

**ప్రజావాణి శాయంపేట,** ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పరకాల ఆర్డీవో డీఎస్ వెంకన్న అన్నారు. మంగళవారం శాయంపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించిన




ఆర్డీవో, సిబ్బంది పనితీరును సమీక్షించారు. డిప్యూటీ తహసీల్దార్ ప్రభావతి, సీనియర్ అసిస్టెంట్ అచ్చారావులను పలు అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అయితే, వారు సరైన సమాధానాలు ఇవ్వకపోవడంతో ఆర్డీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే మెమోలు జారీ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజలకు సంబంధించిన భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.సర్వే ప్రక్రియ పురోగతిని కూడా ఆర్డీవో అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నియమించిన పంచాయతీ ప్రత్యేక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, జీపీవోలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# రాయదుర్గం నియోజకవర్గంలో సుజ్లాన్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు శంకుస్థాపన

- రూ.10వేల కోట్ల పెట్టుబడి, 1,325 మెగావాట్ల సామర్థ్యం
- 4వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్న సుజ్లాన్ సంస్థ

**అనంత పురం బ్యూరో ఆగస్టు 25 ప్రజా వాణి** రాయదుర్గం నియోజకవర్గం, కణేకల్ మండలం కణేకల్ క్రాస్ వద్ద సుజ్లాన్ విండ్ టర్బైన్ తయారీ విస్తరణ యూనిట్ శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ ఒ కమ్యూనికేషన్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో అనంతపురం ఎంపీ శ్రీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, అనంతపురం జిల్లా గాలి మరలు, సోలార్ ప్రాజెక్టులకు కేంద్రంగా నిలిచిందని, ఈ జిల్లాను రాష్ట్రానికే కాకుండా దేశానికే పునరుత్పాదక ఇంధన రంగంలో తలమానికంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొదటి నుంచే ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. అనంతపురం అభివృద్ధి కోసం ఆయన చిత్తశుద్ధితో అనేక నిధులు కేటాయించి, పెట్టుబడులను ఆకర్షిస్తున్నారని అన్నారు.2019 నుంచి 2024 వరకు వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కేవలం 6 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి మాత్రమే జరిగిందని, అదే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కరోజే 1,350 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి శంకుస్థాపన చేయడం అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం, తమ ప్రభుత్వ కృషి ఫలితమని చెప్పారు.గత నాలుగు నెలల క్రితం గుత్తి వద్ద దాదాపు రూ.2,000 కోట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామని, పుట్టపర్తిలో రక్షణ రంగానికి చెందిన జెట్ విమానాల తయారీ కోసం దాదాపు రూ.15,000 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని వెల్లడించారు.యువగళం పాదయాత్రలో యువతకు ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ సమస్య పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించి, 25 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకెళ్తోందన్నారు. దేశంలో అభివృద్ధి సూచీలో ఆంధ్రప్రదేశ్‌ను 9వ స్థానం నుంచి 2వ స్థానానికి తీసుకువచ్చామని, త్వరలోనే మొదటి స్థానంలో నిలిపే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు రూ.1 లక్ష కోట్ల ప్రాజెక్టులను తీసుకువస్తున్నామని, రాష్ట్ర విద్యుత్ సరఫరాలో 20 శాతానికి పైగా అనంతపురం జిల్లా నుంచే అందుతోందని తెలిపారు.అదేవిధంగా సుజ్లాన్, టాటా, యాక్సిస్ సంస్థల ప్రతినిధులను ఉద్దేశించి, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "పీఎం సేతు" కార్యక్రమంలో భాగంగా ఉరవకొండ, అనంతపురం బాలుర, బాలికల ఐటీఐలు, తాడిపత్రి, హిందూపురం ప్రభుత్వ ఐటీఐలను దత్తత తీసుకుని స్థానిక యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందించి పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి నారా లోకేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, సుజ్లాన్ గ్రూప్ కో ఫౌండర్, వైస్ ఛైర్మన్ గిరీష్ తంతి, సీఈవో అజయ్ కపూర్, అడ్వైజర్ వీబీ రావు, టాటా పవర్ ఎండీ, సీఈవో సంజయ్ బంగా, సుజ్లాన్ గ్రూప్ డైరెక్టర్ రంజిత్ సిన్హ అభయ్ సిన్హ పర్మార్, ఎన్ఆర్ఈడీసీఏపీ లిమిటెడ్ వీసీ, మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్.కమలాకర బాబు, టోరెంట్ పవర్ డైరెక్టర్ జిగీష్ మెహతా, వారీ ఎనర్జీస్ సీఎండీ హితేష్ దోషి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు.



# సుజ్లాన్ రాకతో ఏపీ రెన్యువబుల్ ఎనర్జీ పెరిగింది

- పవన విద్యుత్ రంగంలో సుజ్లాన్‌కు ప్రపంచ ఖ్యాతి
- 175 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యమే లక్ష్యం
- ఏపీ వ్యాప్తంగా గ్రీన్ ఎన ర్జీలో 22 క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నాం
- ఏపీ-సుజ్లాన్ భాగస్వామ్యంతో 12వేల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ
- అనంతపురం అంటే కియా కార్లు, ఫైటర్ జెట్లు, సుజ్లాన్ రెన్యువబుల్ ఎనర్జీలి
- రాయదుర్గం నియోజకవర్గంలో సుజ్లాన్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్









**అనంత పురం బ్యూరో ఆగస్టు 25 మన ప్రజా వాణి** పునరుత్పాదక ఇంధన రంగంలో ఏపీని నంబర్ వన్‌గా నిలబెట్టడమే మన లక్ష్యమని, సుజ్లాన్ పవన విద్యుత్ ప్రాజెక్ట్ ఏపీ నూతన అధ్యాయానికి నాంది అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు మండలం హులికెర వద్ద సుజ్లాన్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు శంకుస్థాపన అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. ఈ రోజు అనంతపురం జిల్లాలో మీ అందరి మధ్య ఉండటం ఎంతో ఆనందంగా ఉంది. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ నూతన అధ్యాయానికి నాంది. ఈ రోజు సుజ్లాన్, ఏపీ మధ్య రెండు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న బంధాన్ని పునరుద్ధరించుకునే సందర్భం కూడా. సుజ్లాన్ తొలినాళ్లలోనే ఏపీకి వచ్చి, తయారీ సామర్థ్యాన్ని అభివృద్ధి చేసి, బలమైన విండ్ ఎనర్జీ ఎకో సిస్టమ్ నిర్మించింది. సుజ్లాన్ గురించి మాట్లాడేటప్పుడు దివంగత తులసి తంతి ని మనం స్మరించుకోవాలి. స్వచ్ఛ ఇంధనం ప్రపంచ ప్రాధాన్యతగా మారకముందే ఆయన పునరుత్పాదక ఇంధనంపై నమ్మకం ఉంచారు. ఆయన ఆలోచన చాలా సింపుల్. భారతదేశ ఆర్థిక స్వావలంబనకు ఇంధన స్వావలంబన అత్యంత అవసరం. ఆ దార్శనికతకు అనంతపురంలోనే బలమైన పునాది పడింది.

**అనంతలో 1,260 మెగావాట్ల సామర్థ్యం సుజ్లాన్ సొంతం**

2019-24 మధ్య రాష్ట్రంలో పవన విద్యుత్ అభివృద్ధి దాదాపుగా నిలిచిపోయింది. కేవలం 6 మెగావాట్ల పవన విద్యుత్ సామర్థ్యం మాత్రమే అదనంగా చేరింది. నేడు అనంతపురంలోని సుజ్లాన్ యూనిట్‌కు ఏడాదికి సుమారు 1,260 మెగావాట్ల తయారీ సామర్థ్యం ఉంది. ప్రత్యక్షంగా సుమారు 1,200 మందికి ఉపాధి కల్పిస్తోంది. వారిలో 70 శాతానికి పైగా స్థానికులే. ఏపీ వ్యాప్తంగా సుజ్లాన్ ఇప్పటికే 2 వేలకు పైగా గ్రీన్ ఉద్యోగాలను సృష్టించింది. పారిశ్రామికీకరణ అంటే ఇలాగే ఉండాలి. ఒక జిల్లాకు పెట్టుబడులు రావాలి. ఆ జిల్లాలో తయారీ రంగం అభివృద్ధి చెందాలి. ఆ జిల్లాలో నైపుణ్యాలు పెరగాలి. యువతకు వారి సొంత జిల్లాలోనే ఉద్యోగాలు లభించాలి.

**విండ్ ఎనర్జీ రంగంలో మన దేశం సత్తా చాటింది సుజ్లాన్**

భారతదేశ పవన విద్యుత్ రంగాన్ని ప్రపంచ పటంలో నిలిపిన సంస్థల్లో సుజ్లాన్ ఒకటి. పట్టుదల, పునరుద్ధరణ సామర్థ్యంతో సుజ్లాన్ సంస్థ అత్యున్నత విజయాలను చూసింది. అత్యంత క్లిష్టమైన పరిస్థితులను కూడా ఎదుర్కొంది. అయినప్పటికీ సుజ్లాన్ ఎప్పుడూ కనుమరుగుకాలేదు. ఎందుకంటే నిబద్ధతతో కూడిన ఈ సంస్కృతిని తులసి తంతి ఏర్పరచగా, ప్రస్తుత నాయకత్వం దానిని ముందుకు తీసుకెళ్లింది.

**రూ.10వేల కోట్ల పెట్టుబడి, 4వేలకు పైగా ఉద్యోగాల కల్పన.**

ఈ రోజు మనం ముందుకు తీసుకెళ్తున్న ప్రాజెక్టులు మొత్తం 1,325 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం. సుమారు రూ.10వేల కోట్ల పెట్టుబడి, 4 వేలకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను తీసుకురానున్నాయి. మనం నిర్మించే ప్రతి మెగావాట్ చివరికి మన యువతకు అవకాశంగా మారాలి. ఏపీలో సుజ్లాన్‌కు ఇప్పటికే సుమారు 1,600 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం ఉంది. మరో 2,700 మెగావాట్లు అభివృద్ధి, నిర్మాణ దశలో ఉన్నాయి. అనంతపురం ప్రాంతంలో సుమారు 1,300 మెగావాట్ల కొత్త పవన విద్యుత్ ప్రాజెక్టులు అభివృద్ధి దశలో ఉన్నాయి.

**సౌర, పవన విద్యుత్, నిల్వ సాంకేతికతలు కలిసి పనిచేయాలి**

ఆంధ్రప్రదేశ్‌కు పవన విద్యుత్ భవిష్యత్ ఇంధన మిశ్రమంలో కీలక భాగం. భారతదేశంలో సూర్యరశ్మి సమృద్ధిగా ఉంది. పగటి సమయంలో సౌర విద్యుత్ కీలక పాత్ర పోషిస్తుంది. కానీ ప్రతి సాయంత్రం సూర్యుడు అస్తమిస్తాడు. మన ఆర్థిక వ్యవస్థ మాత్రం ఆగదు. సాయంత్రం 6 గంటలకైనా మన ఇళ్లకు విద్యుత్ అవసరం ఉంటుంది. మన పరిశ్రమలు పనిచేస్తూనే ఉంటాయి. మన ఆసుపత్రులు పనిచేస్తూనే ఉంటాయి. మన డేటా సెంటర్లు ప్రతి క్షణం సమాచారాన్ని ప్రాసెస్ చేస్తూనే ఉంటాయి. అందుకే సౌర, పవన విద్యుత్, నిల్వ సాంకేతికతలు కలిసి పనిచేయాలి. ఆంధ్రప్రదేశ్ దేశంలోని అతిపెద్ద డేటా సెంటర్ పర్యావరణ వ్యవస్థల్లో ఒకదాన్ని నిర్మిస్తున్నందున ఇది మరింత కీలకంగా మారుతోంది. మేం 6.5 గిగావాట్ల డేటా సెంటర్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ఈ డిజిటల్ మౌలిక వసతులకు అవసరమైన విద్యుత్‌ను అందించేందుకు సుమారు 25 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన అవకాశాన్ని సృష్టించవచ్చు.

**175 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం లక్ష్యంలి**

మా విజన్ కేవలం విద్యుత్‌తో ఆగిపోదు. క్లీన్ ఎనర్జీని గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాగా మార్చాలని మేం కోరుకుంటున్నాం. గ్రీన్ డేటా సెంటర్ల ద్వారా నా× ఆర్థిక వ్యవస్థకు విద్యుత్ అందించాలని కోరుకుంటున్నాం. చివరికి క్లీన్ ఎనర్జీకి సౌది అరేబియాగా ఏపీని తీర్చిదిద్దాలన్నదే మా అంతిమ లక్ష్యం. వివిధ రూపాల్లో స్వచ్ఛ ఇంధనాన్ని ప్రపంచానికి ఎగుమతి చేయగల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలి. మనకు పునరుత్పాదక ఇంధన సామర్థ్యం ఉంది. సుదీర్ఘ సముద్ర తీరం ఉంది. ఓడరేవులు ఉన్నాయి. ఇండస్ట్రియల్ ల్యాండ్ ఉంది. మెరుగైన కనెక్టివిటీ ఉంది. నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉన్నాయి. ఈ ప్రయోజనాలన్నింటినీ ఒకచోటకు తీసుకురావడానికి అవసరమైన పాలసీ ఎన్విరాన్ మెంట్ ను మేం సృష్టిస్తున్నాం. రాష్ట్ర స్థాయిలో 175 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ లక్ష్యాన్ని సాధించడంలో సుజ్లాన్ వంటి సంస్థలు కీలక పాత్ర పోషించనున్నాయి.

**రాష్ట్రవ్యాప్తంగా 22 క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నాం.**

పూర్తిస్థాయి ఇండస్ట్రియల్ ఎకోసిస్టమ్ నిర్మాణంలో భాగంగా ఎనర్జీ, డేటా సెంటర్లు, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, ఆటోమొబైల్, కెమికల్స్, ఫిషరీస్, ఆక్వాకల్చర్, మ్యానుఫ్యాక్చరింగ్ వంటి అధిక వృద్ధి రంగాల్లో 22 పారిశ్రామిక క్లస్టర్ల ఏర్పాటు దిశగా ముందుకు వెళు తున్నాం. క్లస్టర్లు ఎందుకంటే.. కంపెనీలు ఒంటరిగా పెట్టుబడులు పెట్టవు. అవి ఎకోసిస్టమ్ లో పెట్టుబడులు పెడతాయి. అందుకే మా విధానం చాలా సులభం. కేవలం ఒక కంపెనీని తీసుకురావడం కాదు.. ఆ కంపెనీ చుట్టూ పూర్తి ఎకోసిస్టమ్ ను నిర్మించాలి. ఒక కంపెనీ సప్లయర్స్ ను తీసుకొస్తుంది. సప్లయర్స్ మరిన్ని కంపెనీలను తీసుకొస్తారు. కంపెనీలు ఉద్యోగాలను సృష్టిస్తాయి. ఉద్యోగాలు స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. దీంతో పెద్దఎత్తున పెట్టుబడులు తరలివస్తాయి.

# కల్లేపల్లిలో ఘనంగా మెగా ప్లాంటేషన్ కార్యక్రమం



**బెజ్జంకి, ఆగస్టు 25 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని కల్లెపల్లి గ్రామంలో సర్పంచ్ బిగుల్లా మోహన్ ఆధ్వర్యంలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బిగుల్లా మోహన్ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. మొక్కలు పెరిగేలా నిరంతరం నీరు పోసి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

- నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్,ప్రణవ్ తోనే సాధ్యం
- గంద్రపల్లి,గూడూరు గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ బీజేపీ నాయకులు





**జమ్మికుంట ఆగస్టు 25 (ప్రజావాణి):** కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జమ్మికుంట మండలం గంద్రపల్లి గ్రామం నుండి గ్రామ ఉపసర్పంచ్ బీరెందర్,50 మంది కార్యకర్తలు,కమలాపూర్ మండలం గూడూరు నుండి బీజేపీ,బిఆర్ఎస్ నాయకులు మండల అధ్యక్షుడు పరశురాం ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్లు,నూతన రేషన్ కార్డులు,సన్నబియ్యం,రైతు భరోసా,సన్న వడ్లకు బోనస్ లాంటి అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామని వాటితో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పరశురాం,కార్తీక్, సీనియర్ నాయకులు సాయిని రవి,పొనగంటి మల్లయ్య,గూడూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 13 వార్డులో నీటి సమస్యకు పరిష్కారం --పలు కాలనీలలో గడ్డి మందు పిచికారీతో ప్రజలకు ఊరట

- కౌన్సిలర్ సమీనా మీర్ తాపెదార్ అలీ చొరవతో బోరు మోటారు మరమ్మతు, దోమల నివారణ చర్యలు



**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా పరిగి,ఆగస్టు 25:** పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ఖాన్ కాలనీ వాసులకు నీటి సరఫరా చేసే బోరు మోటారు గత రెండు రోజులుగా చెడిపోవడంతో నీటి సమస్య తలెత్తింది. ఈ విషయాన్ని స్థానికులు మున్సిపల్ కౌన్సిలర్ సమీనా మీర్ తాహెర్ అలీ దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి బోరును పరిశీలించగా మోటారు బోరు లోపల ఇరుక్కుపోయినట్లు గుర్తించారు. దీంతో మంగళవారం ట్రాక్టర్ సహాయంతో ఇరుక్కుపోయిన మోటారును పైకి తీసి, కొత్త మోటారును అమర్చారు. అనంతరం నీటి సరఫరాను యథావిధిగా పునరుద్ధరించడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా 13వ వార్డులో పిచ్చి మొక్కలు, గడ్డి అధికంగా పెరగడంతో దోమల బెడదతో పాటు విష పురుగుల భయం నెలకొన్నట్లు స్థానికులు తెలియజేయగా,కౌన్సిలర్ సమీనా మీర్ తాహెర్ అలీ మున్సిపల్ చైర్ పర్సన్ ను కోరగా వారి ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది గడ్డి మందు పిచికారీ నిర్వహించారు. దీంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ చాంద్,సమీర్, యూసుఫుద్దీన్,రఫీ, అస్లాం,అంజాద్,ఇల్యాస్, చోటు భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా చెన్న కుమారస్వామి నియామకం



**జగిత్యాల స్టాప్ రిపోర్టర్, ఎండపల్లి ఆగస్టు 25 (ప్రజావాణి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) నూతన అధ్యక్షుడిగా కొండాపూర్ గ్రామానికి చెందిన చెన్న కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం రోజున కిషన్రావుపేట నాగవల్లి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జి రేణుకుంట సాగర్ ఆధ్వర్యంలో మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి కుమారస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చెన్న కుమారస్వామి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో మండల అధ్యక్ష బాధ్యతలను అప్పగించిన ఎమ్మార్పీఎస్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘ బలోపేతానికి, దిగువ శ్రేణి ప్రజల హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుమల గంగారాం, పోడేటి సునీల్, వెల్గటూర్ ఇంచార్జి మోకేనపెల్లి సతీష్, సీనియర్ నాయకులు మంతెన లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షులు చిలుముల మొండయ్య, ఓరుగంటి నాగేష్, చొప్పదండి భూమయ్య, అరికిల్ల ప్రశాంత్, గజ్జెల మల్లయ్య, సూరమళ్ళ ప్రభంజన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 25(ప్రజా వాణి )** మహబూబాబాద్ జిల్లా,గార్ల మండల కేంద్రంలోని స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బానోత్ పార్వతి హతిరామ్ నాయక్ మంగళవారం రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,ప్రజలకు ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం పేద,మధ్యతరగతి ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి కార్డులు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దానాన్ని విధ్వంసం చేసే కార్గో ఎయిర్పోర్ట్ ప్రతిపాదనను రద్దు చేయాలి ..

- తమిళ నాడు ముఖ్యమంత్రి విజయ్ అక్కడ
- కార్గో ఎయిర్పోర్ట్ ను రద్దు చేశారు..
- జీడికి గిట్టుబాటు ధర ఇస్తామన్న హామీ అమలు చేయలేదు.
- విప్లవ వామపక్ష పక్ష నేతలు నిరసన





**పలాస ప్రజావాణి ప్రతినిధి** ఉద్దానములో విధ్వంసకర అభివృద్ధి వద్దనీ చేయాలని కోరుతూ సెప్టెంబర్ ఎనిమిదవ తేదీన అన్ని గ్రామాలలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేయాలని కార్గో ఎయిర్పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ వెల్లడి చేసింది. కార్గో ఎయిర్పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ,న్యూ డెమోక్రసీ జిల్లా ఉపాధ్యక్షులు వంకల మాధవరావు, లిబరేషన్ జిల్లా నాయకులు, సిపిఎం నాయకులు కొనారి మోహన్ రావు లు మాట్లాడుతూ తమిళనాడు పెరంబూర్ లో ఎయిర్పోర్ట్ రద్దు చేయాలని కోరుతూ రెండు సంవత్సరాలుగా పోరాడుతున్నారని, నిన్న తమిళనాడు ముఖ్యమంత్రి గారు పర్యావరణానికి ఏర్పోర్ట్ వలన ముప్పుందని పర్యావరణానికి తీవ్ర నష్టమని తమిళనాడు ముఖ్యమంత్రి విజయం పెరంబూర్ ఎయిర్పోర్ట్ రద్దు చేశారని, ఇది మన ప్రభుత్వానికి గుణపాఠం కావాలని అన్నారు.కార్గో ఎయిర్పోర్ట్ పేరుతో ఉద్దాన ప్రజల భూములను ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెట్టే హక్కు మీకు ఎవరు ఇచ్చారు? అని కేంద్ర పౌర విమానాయా శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని ప్రశ్నించారు. ఎన్నికల్లో జీడీకి గిట్టుబాటు ధర ఇస్తామని జీడిబోర్డు ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేసి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్దానాన్ని విధ్వంసానికి పూనుకోవడం ప్రజలకు వెన్నుపోటు పొడవడం కాదా? అని ప్రశ్నించారు.ఏకకాలంలో నాలుగు పంటలు పండే పచ్చని ఉద్దానం పర్యావరణం పరంగా ప్రకృతి వైపరీత్యాల నుండి, సునామీల నుండి శ్రీకాకుళం జిల్లాను కాపాడుతున్న ఉద్దానాన్ని మీరు స్మశానం చేయదలుచుకున్నారా అని కేంద్ర మంత్రిని ప్రశ్నించారు. కార్గో ఎయిర్పోర్ట్ పేరుతో అనేక గ్రామాలు, వేలాది ఎకరాల భూమి బలవంతంగా గుంజుకుంటే వేలాదిమంది రైతులు, కార్మికులు,వ్యవసాయ కార్మికులు ఉపాధి కోల్పోయి నిరాశ్రయులవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడుసార్లు ఎంపీగా ఒకసారి కేంద్రమంత్రిగా ఉన్న మీరు ఈ జిల్లా అభివృద్ధికి చేసింది ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రిగారి పక్క గ్రామం కాకరపల్లిలో థర్మల్ పవర్ ప్లాంట్ పేరుతో 2020 ఎకరాల భూమిని బలవంతంగా గుంజుకొని ముగ్గురు చంపి పొట్టన పెట్టుకొని ఎంతమందికి మీరు ఉద్యోగాలు ఇచ్చారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. అబద్ధపు ప్రసారాలతో ప్రజలను ఎన్నాళ్లు మోసం చేయలేరని ,ప్రజలు చైతన్యంతో తిప్పికొడతారని అన్నారు,కార్గో ఎయిర్పోర్ట్ పేరుతో భూములు జోలికొస్తే ప్రజాప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం నాయకులు పి దానేసు, జనశక్తి నాయకులు కోనేరు రమేష్, లు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలోని వడ్డెర ప్రైవేట్ అన్నదాన సత్రంలో ఓకే కుటుంబం ఐదు మంది ఊరివేసుకొని ఆత్మహత్య



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఆగస్టు 25 ( ప్రజావాణి న్యూస్ )** శ్రీశైలం దేవస్థానంలోని వడ్డెర సత్రమునందు సత్యసాయి జిల్లా బత్తలపల్లి గ్రామానికి చెందిన వారుగా పోలీసులు గుర్తింపు గత నెల 28న ఆటోలో వచ్చి వడ్డెర సత్రంలో రూమ్ 11ను తీసుకున్నట్లుగా సమాచారం 3 రోజులుగా బయటకు రాకపోవడం దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చిన సత్రం నిర్వాహకులు తలుపులు తెరచి చూడగా బాత్రూమ్ లో ముగ్గురు మహిళలు,ఫ్యాన్ కు ఇద్దరు పురుషులు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు మృతి చెందిన వారు సత్యసాయి జిల్లా బత్తుపల్లి వారు మృతుల వివరాలు సుధాకర్(36)సం,గోగుల ఆదిలక్ష్మి(50)సం ,మల్లేశ్వరి(45) సం,శ్రీదేవి(33)సం,మణికంఠ(15)సం ఆత్మహత్యకు అప్పులు మరియు ఆర్థిక ఇబ్బందులే కారణంగా భావిస్తున్న పోలీసులు ఈ ఘటన స్థలానికి దేవస్థానం ఈవో ఎం శ్రీనివాసరావు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు ఘటన స్థలానికి చేరుకొని మృతుల పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు

# బళ్లారి జిందాల్ ఎయిర్‌పోర్టులో నారా లోకేష్‌కు ఘన స్వాగతం





**అనంతపురం ఆగస్టు 25 ప్రజా వాణి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు మంగళవారం బళ్లారి పర్యటన సందర్భంగా జిందాల్ విజయనగర ఎయిర్‌పోర్టులో ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన టీడీపీ శ్రేణులు భారీగా తరలివచ్చాయి. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ పార్థసారథి, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఇతర ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు జిందాల్ విజయనగర ఎయిర్‌పోర్టుకు చేరుకొని పుష్ప గుచ్ఛం అందించి ఘనస్వాగతం పలికారు. నారా లోకేష్‌కు బళ్లారిలో ఘన స్వాగతం పలికేందుకు పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎయిర్‌పోర్టు వద్దకు భారీగా చేరుకోవడంతో అక్కడ సందడి నెలకొంది.

Printed, Published and Owned by **RAYINIPATLA KUMARASWAMY**, Printed at **RAMANI WEB OFFSET PRINTERS**, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : **RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS**, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. **RNI NO:TGTEL/25/A5443** Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com